ఈనాడు ఆదిలాబాద్

మంగళవారం 2 జనవరి 2018 | 16 పేజీలు

- అంతర్జాల సమస్యతో వ్యాధి నిర్ధరణ పరీక్షలకు ఆటంకం
- ఆసుపత్రులపై ప్రభావం
- ఫలితాలు సకాలంలో అందక.. ముందుకు సాగని చికిత్స




వేగం తగ్గింది.. వైద్యం ఆగింది!



ఆదిలాబాద్ పట్టణంలోని వ్యాధి నిర్ధరణ పరీక్షలు చేసే కేంద్రం

ఎదులాపురం, న్యూస్‌టుడే

ఆదిలాబాద్‌లో వ్యాధి నిర్ధరణ పరీక్ష ఫలితాలు సకాలంలో అందక బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. వీరికి వైద్యసేవలు అందించేందుకు వైద్యులు కూడా ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో అంతర్జాల సేవలపై ఆంక్షలే దీనంతటికి కారణంగా మారింది. స్థానికంగా కొన్ని రకాల వ్యాధుల నిర్ధరణ



పరీక్షలు అందుబాటులో ఉన్నా మరి కొన్నింటిని హైదరాబాద్, ముంబయి నగరాల్లో మాత్రమే చేయాల్సి ఉంటుంది. ఇలాంటి వాటికి ఇబ్బందులు తప్పటం లేదు. మూడు రోజులుగా కొంత మేర అంతర్జాలం సేవలు అందుబాటులో ఉన్నా కూడా దీని వేగం(స్పీడ్) గణనీయంగా తగ్గించి వేయటం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధరణ పరీక్షల ఫలితాలు పొందలేకపోతున్నట్లు పలువురు ల్యాబ్ టెక్నీషియన్లు వాపోతున్నారు. జిల్లాలో వ్యాధి నిర్ధరణ పరీక్షల తీరు, ఇబ్బందులపై 'న్యూస్‌టుడే' కథనం.

ఏ రోగికైనా పూర్తి స్థాయి వైద్యం అందించాలంటే ఆ వ్యాధి సోకటానికి మూల కారణాలను తెలుసుకోవాల్సి ఉంటుంది. దీనికి వ్యాధి నిర్ధరణ పరీక్షలు తప్పకుండా చేయాలి. స్థానికంగా కొన్ని రకాల వ్యాధి నిర్ధరణ పరీక్షలు చేసే వెసులుబాటు ఉంది. మరికొన్ని నిర్ధరణ పరీక్షలు హైదరాబాద్, ముంబయి, తదితర పెద్ద పట్టణాల్లో మాత్రమే చేయాల్సి ఉంటుంది. స్థానికంగా పరీక్షలు చేయడానికి అవసరమైన యంత్ర సామగ్రి, ల్యాబ్‌లు అందుబాటులో లేవు. ప్రధానంగా థైరాయిడ్, హార్మోన్స్, బయాప్సి, స్మియర్స్, డీఎన్ఏ, ఆర్ఎన్ఏ తదితర పరీక్షలన్నీ ఇతర ప్రాంతాల్లో చేయించాల్సి ఉంటుంది. ఇలా దాదాపు 1,800 రకాల పరీక్షలు స్థానికంగా అందుబాటులో లేవు. ఇవన్నీ కూడా పెద్ద పట్టణాలు, పెద్ద ల్యాబ్‌ల్లో మాత్రమే చేయాల్సి ఉంటుంది.

జిల్లాలో ఉన్న వ్యాధి నిర్ధరణ కేంద్రాలు, ఇక్కడి నుంచి పరీక్షల కోసం హైదరాబాద్‌కు పంపే నమూనాల వివరాలు ఇలా ఉన్నాయి.

- జిల్లా కేంద్రంలో ఉన్న వ్యాధి నిర్ధరణ పరీక్ష కేంద్రాలు: **50**
- జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో ఉన్నవి: **15**
- రోజూ ఒక్కో కేంద్రం వారు కనీసం 2 నుంచి 4 నమూనాలను హైదరాబాద్‌కు పరీక్షల నిమిత్తం పంపిస్తుంటారు. రోజూ దాదాపు రెండు వందలకు పైగా వివిధ నమూనాలు వ్యాధి నిర్ధరణ కోసం పంపిస్తుంటారు.

ఇలా నమూనాలను పంపిస్తారు

వైద్యుల సూచనల మేరకు ఇక్కడి నుంచి హైదరాబాద్ తదితర ప్రాంతాలకు (మిగతా 7లో)

చౌకధరల దుకాణాల్లో
ఈ-పాస్ విధానం

- త్వరలో జిల్లాకు బయోమెట్రిక్ యంత్రాలు
- వేలిముద్రతోనే సరకుల పంపిణీ
- 17, 18 తేదీల్లో డీలర్లకు శిక్షణ



పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే

పౌరసరఫరాలశాఖలో సమూల మార్పులు రంగం సిద్ధమవుతోంది. చౌకధరల దుకాణాల్లో జరిగే అక్రమాలను అరికట్టే దిశగా ఆ శాఖ సమాయత్తమవుతోంది. కార్డుదారు సరకులు తీసుకోకున్నా.. తీసుకున్నట్లు... సరకును పూర్తిగా పంపిణీ చేయకపోయినా చేసినట్లు పక్కదారి పట్టించే అక్రమాలకు ఇక అడ్డుకట్ట పడనుంది. సర్కారు కొత్తగా ప్రవేశపెట్టిన ఈ-పాస్ విధాన అమలుకు జిల్లాయంత్రాంగం అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా పరిస్థితిపై 'న్యూస్‌టుడే' కథనం

జిల్లాలోని 18 మండలాల పరిధిలో 1,81,166 కుటుంబాలు ఆహారభద్రతకార్డులను కలిగి ఉండగా... ఇందులో 6,25,974మంది సభ్యులు ఉన్నారు. ప్రతి నెల సంబంధిత కుటుంబాలకు 39,706 క్వింటాళ్ల బియ్యం అవసరమవుతుంది. బియ్యంతోపాటు చక్కెర, కిరోసిన్ వంటివి పంపిణీ చేస్తున్నారు. ఈ (మిగతా 7లో)

మార్మోగిన శాకాంబరి దేవి నామస్మరణ




ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శాకాంబరి దేవి అవతరణోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. దేవి నామ స్మరణతో పురవీధులు మార్మోగాయి. (వివరాలు 16లో)



పెట్రోల్ బంకు కోసం గతంలో ఉట్నూరులో గుర్తించిన స్థలం

అటకెక్కిన ఆశయం!



- ఐటీడీఏ పెట్రోల్ బంకులుకు స్థలాలు కరవు
- గిరిజన యువతకు దక్కని ఉపాధి
- అందని ఎన్ఓసీ పత్రాలు

ఉట్నూరు, న్యూస్‌టుడే

'అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్న చందంగా మారింది అధికారుల తీరు. ఉమ్మడి జిల్లాలో పెట్రోల్ బంకులను ఏర్పాటుచేసి గిరిజన యువతకు ఉపాధి కల్పించాలన్న జీసీసీ ఆశయం అలసత్వంతో అటకెక్కింది. పెట్రోల్ బంకుల నిర్మాణానికి కావల్సిన పెట్టుబడులు, అవసరమైన మానవ వనరులు అందుబాటులో ఉన్నా ఆయా ప్రభుత్వ శాఖల నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు (నో-ఆబ్జెక్షన్ సర్టిఫికేట్స్) అందకపోవడంతోపాటు గుర్తించిన స్థలాల కేటాయించక పెట్రోల్ బంకులు ఏర్పాటు కావడం లేదు. వెరసి గిరిజన యువత ఉపాధికి దూరమవుతున్నారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.

ఉట్నూరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధీనంలో పనిచేస్తున్న గిరిజన సహకార సంస్థ (జీసీసీ) రెండేళ్ల క్రితం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), హిందూస్థాన్ పెట్రోలియమ్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) సహకారంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పదకొండు పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ బంకులను జీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించేలా ప్రణాళికలను రూపొందించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలంటే పోలీసు, అగ్నిమాపక, విద్యుత్తు, రోడ్లు, భవనాలు, రెవెన్యూ శాఖల నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు పొందాల్సి ఉంటుంది. దీనికోసం ముందస్తుగా జీసీసీ నుంచి దానికి సంబంధించిన పూర్తిస్థాయి పత్రాలను ఆయా శాఖలకు సమర్పించాలి.

సామర్థ్యం..

జీసీసీ ద్వారా ఆయా కంపెనీలు ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంకులలో ఒక్కొక్కటి 1200 కిలోలీటర్ల డీజిల్, 4000లీటర్ల పెట్రోల్ సామర్థ్యం కలిగిఉండడంతోపాటు ఒక్కో బంకులో పనిచేయడానికి మేనేజర్, ఇంధనం పోసే సిబ్బంది కలిసి మొత్తం 10 మంది అవసరం. ఈ లెక్కన మొత్తం 11 పెట్రోల్ బంకులను కలిపి 110 మంది నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి లభించే అవకాశం ఉంది.

ప్రతిపాదిత స్థలాలు ఇవే..

జీసీసీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించిన 11 పెట్రోల్ బంకుల స్థలాలు వాటి వివరాలు ఇలా ఉన్నాయి..

జిల్లా...	మండలం..	గ్రామం
ఆదిలాబాద్	ఉట్నూరు	ఉట్నూరు
	ఇంద్రవెల్లి	ఇంద్రవెల్లి
	నార్నూరు	నార్నూరు
	ఇచ్చోడ	ఇచ్చోడ
కుమురం భీం	జైనూరు	జైనూరు
	తిర్యాణి	తిర్యాణి
	కెరమెరి	కెరమెరి
	రెబ్బెన	రెబ్బెన
	బెజ్జూర్	సల్గుపల్లి
మంచిర్యాల	దండెపల్లి	తాళ్లపేట్
నిర్మల్	నిర్మల్	నిర్మల్

జాప్యంతో గ్రహణం..

పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం ప్రముఖ ప్రైవేటు కంపెనీలు ముందుకొచ్చి అవసరమైన పెట్టుబడి పెట్టడానికి సిద్ధమైనప్పటికీ వాటి ఏర్పాటుకు అవసరమైన నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వ స్థలాల కేటాయింపులో అధికారులు ఆది నుంచి అలసత్వం ప్రదర్శిస్తున్నారు. జీసీసీ అన్ని రకాల (మిగతా 7లో)

మాజీ మావోయిస్టులు గంగారం, పద్మల తల్లి మృతి


లక్ష్మవ్వ శవం దగ్గర నివాళులు అర్పిస్తున్న ప్రతినిధులు

బెల్లంపల్లి: విప్లవ ఉద్యమంలో పాల్గొని ఆసువులు బాసిన మావోయిస్టులు గజ్జెల గంగారాం, గజ్జెల పద్మల మాతృమూర్తి గజ్జెల లక్ష్మవ్వ(95) అనారోగ్యంతో ఆదివారం రాత్రి బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తీలో తుదిశ్వాస విడిచారు. లక్ష్మవ్వ కుమారుడు గజ్జెల గంగారాం అప్పటి నక్సలైట్ ఉద్యమంలో పాల్గొని బాంబు పేలుడు సంఘటనలో మరణించారు. ఈమె కుమార్తె గజ్జెల పద్మకూడా సుదీర్ఘకాలం మావోయిస్టుల ఉద్యమంలో ఉంటూ అనారోగ్యంతో మరణించారు. వృద్ధాప్యంలో ఉన్న లక్ష్మవ్వ మరణించిన వార్త తెలియగానే పలువురు నాయకులు బెల్లంపల్లికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతదేహంపై ఎర్రజెండాను కప్పి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె అంత్యక్రియలను ఆమె కుమారులు గజ్జెల రాంచందర్, లక్ష్మణ్‌లు ఇతర కుటుంబసభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అమరుల బంధుమిత్రుల కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శాంతక్క, సామాజికవేత్త మహ్మద్‌హుస్సేన్, తెలంగాణ ప్రజాస్వామ్యవేదిక రాష్ట్ర కన్వీనర్ బి.దుర్గాప్రసాద్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్.నారాయణరావు మనవహక్కుల వేదికసహాయకార్యదర్శి ఎం.కుమారస్వామి, విరసం సభ్యుడు రవిందర్, ఇఫ్టూ ఉపాధ్యక్షుడు ఎం.డి.చాంద్ పాషా, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, కాంగ్రెస్, భాకపా తెరాస నాయకులు సి. హెచ్.శంకర్, ఎం.చిన్నరాజం, కె.సతీష్, ఎం.మల్లేష్, బి.నారాయణ, ఎస్.కె.యూసుఫ్, ఇ.వెంకటేష్ వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి

యువకుడి మృతి.. మరొకరికి గాయాలు


ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన స్వామి


స్వామి(దాచిన చిత్రం)

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి దొర్లింది. వేడుకల్లో భాగంగా స్నేహితులను కలిసివస్తూ ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదానికి గురికాగా అందులో ఒకరు దుర్మరణం చెందారు. స్థానిక పోలీసుల కథనం ప్రకారం... పట్టణంలోని అల్లూరి సీతారామరాజునగర్‌కు చెందిన డిగ్రీ చదువుతున్న మేకల స్వామి(20), తారకరామాకాలనీకి చెందిన పెంట సాగర్‌లు కలిసి ఆదివారం రాత్రి 12 గంటలకు జ్యోతినగర్‌లోని స్నేహితుల వద్దకు ద్విచక్రవాహనంపై వెళ్లారు. నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని తిరిగి 1.30 గంటల సమయంలో తిరిగివస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు రామాలయం చౌరస్తాకు వెళ్లే రహదారి పక్కనే గల డ్రైయినేజీలోకి ద్విచక్రవాహనం దూసుకెళ్లింది. ఈ సంఘటనలో స్వామి తలకు తీవ్రగాయాలు కాగా సాగర్ కాలువిరిగింది. క్షతగాత్రులను మంచిర్యాల ఆసుపత్రికి తరలిస్తుండగా స్వామి మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసికొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై ప్రేమ్‌కుమార్ తెలిపారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

ఎదులాపురం, న్యూస్‌టుడే: బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయం పది గంటలకు పట్టణంలోని మసూద్‌కూడలిలో మెగా రక్తదానం శిబిరం నిర్వహించనున్నట్లు ఎస్సీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పతిహార ప్రభాకర్ తెలిపారు. సోమవారం స్థానిక పాత్రికేయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ పేదలకు దుప్పట్లు, దుస్తుల పంపిణీ కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఆ సంఘం అధ్యక్షుడు బిక్కి గంగాధర్, నాయకులు బండారి అశోక్, ఎం.రవి, సూరజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు శశకళ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో రైలు కింద పడి వృద్ధుడి బలవన్మరణం

ఆదిలాబాద్ గ్రామీణం: మావల మండలం పిట్టలవాడ కాలనీకి చెందిన అడెమకర్ మంజప్ప(61) అనే వృద్ధుడు మంగళవారం మనస్తాపంతో బట్టిసావర్‌గాం గ్రామ శివారులో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముంజప్ప స్థానికంగా కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. కొంత కాలంగా కిడ్నీ, మధుమేహం వ్యాధులతో బాధపడుతున్నారు. స్థానికంగా చికిత్స చేయించుకున్నప్పటికీ వ్యాధి తీవ్రత తగ్గలేదు. దీంతో మనస్తాపానికి గురైన వృద్ధుడు మంగళవారం పర్లి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతునిపై నుంచి రైలు వెళ్లడంతో ఆయన శరీర భాగాలు నుజ్జునుజ్జు కాగా రైలు పట్టాలపై ఎగిరి పడ్డాయి. రైల్వే స్టేషన్‌మాస్టర్ ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో పత్తి దగ్ధం


ఉట్నూరు గ్రామీణం: ఉట్నూరు మండలం పులిమడుగు పంచాయతీ పరిధిలోని మధురా సాకెరలో సోమవారం ఉదయం విద్యుదాఘాతంతో అగ్ని ప్రమాదం జరిగింది. పులిమడుగు సర్పంచి జాదవ్ సరితశ్రీనివాస్ గ్రామస్థులు తెలిపిన వివరాలిలా.. సోమవారం ఉదయం పూట ఇంటి వద్ద పనులు ముగించుకుని రోజూ మాదిరిగానే క్రెస్రోత్ లాల్‌సింగ్ కుటుంబ సభ్యులు పొలం పనులకు వెళ్లారు. కొద్ది సేపటి తర్వాత లాల్‌సింగ్ ఇంట్లో నుంచి పొగలు వచ్చాయి. ఈ విషయాన్ని గమనించిన ఇంటి చుట్టు పక్కల వారు ఇంటి తలుపులు తీసి చూసేసరికి విద్యుదాఘాతంతో ఇంట్లో ఉన్న పత్తి కాలుతున్న విషయాన్ని గమనించారు. గ్రామస్థులు వెంటనే వారి ఇంట్లోని విద్యుత్తు సరఫరాను నిలిపివేసి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. దాంతో పెనుప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంట్లో 100 క్వింటాళ్ల పత్తి ఉండగా దాదాపు 10 క్వింటాళ్ల పత్తి దగ్ధమైందని తెలిపారు.

చెట్టును ఢీకొన్న కారు.. ఐదుగురు స్వాములకు గాయాలు

కాలి బూడిదైన వాహనం


చెట్టుకు ఢీకొని దగ్ధమవుతున్న కారు

ఖానాపూర్: అంతా కొత్త సంవత్సరపు వేడుకల్లో నిమగ్నమైన సంతోషకరమైన సమయంలో.. సోమవారం అయ్యప్ప స్వాములు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. నిర్మల్ నుంచి శబరిమల బయలుదేరేందుకు మూడు వాహనాల్లో 18 మంది అయ్యప్ప స్వాములు ఖానాపూర్ మీదుగా వరంగల్ వెళ్లి అక్కడి నుంచి చెంగనూరు వరకు రైల్లో వెళ్లనున్నట్లు తెలిపారు. రెండు వాహనాలు ముందు వెళ్లగా, వెనుక ఉన్న వాహనం(ఏపీ10హెచ్ 5830) అదుపుతప్పి ఎదురుగా ఉన్న చెట్టును ఢీకొంది. ఇంజిన్‌లో వెంటనే మంటలు రేగడంతో ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వాహనంలో ఉన్న నిర్మల్‌కు చెందిన గజేందర్, రవికుమార్, వారి మిత్రులు రవీందర్, సంజీవ్, మద్దిపడగకు చెందిన శ్రీకాంత్‌లను రక్షించి 108 అంబులెన్స్‌లో ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు నిర్మల్ ఆసుపత్రికి తరలించారు. వాహనం మంటల్లో పూర్తిగా కాలిబూడిదైంది. సంఘటన స్థలాన్ని సీఐ ఆకుల అశోక్, ఎస్సై కె.వినయ్ సందర్శించారు. బాధితులను ఎంపీపీ ఆకుల శోభారాణి, మాజీ సర్పంచి ఆకుల శ్రీనివాస్‌లు పరామర్శించారు.


గాయపడిన అయ్యప్ప భక్తుడు

ప్రాణాలు తీసిన అతివేగం

రహదారి ప్రమాదంలో విద్యార్థి మృతి


చరణ్ మృతదేహం

సారంగాపూర్: క్షణ ఆనందాన్ని కలిగించే అతివేగం జీవిత ప్రయాణానికి శాశ్వత ముగింపు పలుకుతుంది. అజాగ్రత్త, అతివేగం, అవగాహనలేమితో ఓ విద్యార్థి నిండు జీవితాన్ని ఆదిలోనే కోల్పోయాడు. మండలంలోని వంజర్ గ్రామానికి చెందిన మగ్రి చరణ్(15) ఆదివారం రాత్రి 10.30 గంటలకు జరిగిన రహదారి ప్రమాంలో మృతి చెందాడు. మరో ముగ్గురు గాయాల పాలయ్యారు. చరణ్ తన స్నేహితులు లక్ష్మణ్, చందులతో కలిసి ముగ్గురు ద్విచక్ర వాహనంపై పక్కనే ఉన్న బీరవెల్లి గ్రామానికి వెళ్లారు. అక్కడ పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామం వంజర్‌కు ప్రయాణమయ్యారు. ఉత్సాహంగా ఉన్న విద్యార్థులు అతివేగంతో దూసుకుపోతున్నారు. బీరవెల్లి గ్రామానికి చెందిన మస్కరి భోజన్న(23) ఎదురుగా రెండు ఎడ్లను తీసుకొని గ్రామానికి వస్తున్నారు. వాటిని గమనించని అజాగ్రత్తగా వాహనం నడుపుతున్న చరణ్ గమనించక ఎడ్లతో పాటు భోజన్నను బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో చరణ్ తలకు కుడి వైపున బలమైన గాయాలయ్యాయి. మరో ముగ్గురు గాయాల పాలయ్యారు. చరణ్‌ను 108లో నిర్మల్ తరించి ప్రాథమిక చికిత్స చేశారు. పరిస్థితి విషయమించడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో చరణ్ మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం చరణ్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామానికి తీసుకొచ్చారు. మృతుడు చరణ్ తండ్రి నర్సన్న ఉపాధి కోసం దుబాయి వెళ్లారు. నర్సన్న దంపతులకు చరణ్ ఒక్కడే కుమారుడు. మంగళవారం దుబాయి నుంచి నర్సన్న అంత్యక్రియలకు రానున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సారంగాపూర్ ఎస్సై ఎం.రవీందర్ తెలిపారు. కాగా గాయపడిన మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ముమ్మరంగా చోరీ కేసు దర్యాప్తు

- విస్తృత తనిఖీలు
- మహారాష్ట్రకు తరలిన పోలీస్ బృందం

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే : కుమురం భీం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతమైన కాగజ్‌నగర్‌లో మీనాక్షి జువెల్లరీ దుకాణంలో భారీ చోరీ కేసు పోలీసులకు సవాల్‌గా మారింది. దుకాణంలో 60 తులాల బంగారు నగల అపహరణ జరిగినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ ఆ దుకాణ యజమాని మాత్రం అంతకంటే ఎక్కువగానే చోరీ జరిగినట్లు పేర్కొంటున్నారు. చోరీ కేసు ముమ్మరంగా దర్యాప్తు ప్రారంభించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన నలుగురు సభ్యులు వాహనంలో పట్టణంలోని వచ్చారు. బంగారు నగల దుకాణంలో చోరీకి పాల్పడుతుండగా సాక్షాత్తు పట్టణ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ మధు వారిని ప్రశ్నించారు. ఆయనపై దాడికి ప్రయత్నించగా తప్పించుకున్నారు. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. వారు సకాలంలో స్పందించి ఉంటే దొంగలు పోలీసులకు చిక్కి ఉండేవారు. కానీ వారి నిర్లక్ష్యం వల్లే దొంగలు పోలీసులకు చిక్కలేదని ఆరోపణలున్నాయి. గత నవంబరు 6వ తేదీన కాగజ్‌నగర్ మండలం కోసిని రైస్‌మిల్లులో అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన 15 మంది సభ్యులు రెండు వాహనాల్లో వచ్చి రూ.16.50లక్షల నగదును అపహరించి పారిపోయారు. అదేరాత్రి పోలీసులు సకాలంలో స్పందించి వేంపల్లి రైల్వేగేటు వద్ద దొంగలను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అదే తరహాలో సైతం పోలీసులు స్పందించి ఉంటే ఆ దొంగలు పోలీసులకు చిక్కి ఉండేవారిని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పోలీసుల నిర్లక్ష్యమా.. సమాచారంలో జాప్యమా..

పోలీసుల నిర్లక్ష్యమా... సమాచారంలో జాప్యమా తదితర కారణాలపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు బహిర్గతమయ్యే అవకాశముంది. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే జిల్లా ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్, కాగజ్‌నగర్ డీఎస్పీ సాంబయ్య తదితరులు ఘటన జరిగిన దుకాణాన్ని సందర్శించి వివరాలను సేకరించారు. పట్టణంలోని ఓ నగల దుకాణంలోని ఆ సమయంలో వాహనం వచ్చి వెళ్లిన ఆధారంగా ఆ వాహనంలోనే దొంగలు పారిపోయినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. అయితే పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా, పెట్రోల్‌పంపు, రహదారులకు ఇరువైపులా ఉన్న ఆయా దుకాణాల్లోని సీసీ కెమెరాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. కానిస్టేబుల్ మధుతో ఆ దొంగలు హిందీ, మరాఠీ భాషలో మాట్లాడటాన్ని బట్టి పరిశీలిస్తే మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన ముఠా సభ్యులే అయి ఉంటారని ఆ కోణంలో ఓ పోలీస్ అధికారిని మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలకు విచారణ నిమిత్తం పంపించారు. ఈ కేసును ఛేదించేందుకు కాగజ్‌నగర్ పట్టణ పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. తప్పకుండా ఈ కేసును ఛేదిస్తామని ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు పేర్కొంటున్నారు.

నేటికి దొరకని దొంగలు

ప్రస్తుతం మీనాక్షి జువెల్లరీ దుకాణంలో చోరీ జరిగిన అతి సమీపంలోని ఓ వ్యాపారి ఇంట్లో 18 ఏళ్ల క్రితం దాదాపు పది మందిపెగా గుర్తుతెలియని దొంగలు చొరబడి కత్తులు, తుపాకులతో బెదిరించారు. అందరిని ఓ గదిలో బంధించి లక్షల రూపాయాల నగదు, నగలను అపహరించి పారిపోయారు. అప్పట్లో పోలీసులు డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టగా, దొంగలు రైల్వేస్టేషన్‌కు వెళ్లి మహారాష్ట్ర వైపు వెళ్లినట్లు పోలీసుల విచారణ తేలింది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరిపినప్పటికీ ఆ కేసును ఛేధించలేదు. చివరికి ఆ కేసును పోలీసులు కొట్టివేసినట్లు తెలిసింది.

వాహన వివరాలపై ఆరా..

రెండు, మూడు రోజులుగా దొంగలు వినియోగించిన వాహనం పట్టణ, మండలంలోని పలు ప్రాంతాల్లో సంచరించినట్లు తెలిసింది. గత కొన్ని రోజులుగా ఈ నగల దుకాణ వద్దకు వచ్చి వెళ్లి ఉంటారని తెలుస్తోంది. ఈ నగల దుకాణంలో ఉన్న సీసీ కెమెరాలు గత కొన్ని రోజులుగా పని చేయకపోవడం, చోరీ జరిగిన దుకాణం సమీపంలోనే ఉన్న ఒక్క సీసీ కెమెరాకు సంబంధించిన వైర్లు తొలగించడం, తదితర వాటిని పరిశీలిస్తే దొంగలు ముందస్తుగా ఈ ప్రాంతంలో పర్యటించి ఉంటారని తెలుస్తోంది. అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

సేంద్రీయ సేద్యం.. ప్రకృతికి నైవేద్యం



చిత్రంలో పరంపరాగ్ కృషి వికాస్ యోజన పథకంపై వ్యవసాయాధికారులు అవగాహన కల్పిస్తున్న ఈ రైతులది ఆదిలాబాద్ మండలం లోకారి గ్రామం. పథకంలో భాగంగా సేంద్రియ సాగుపై పూర్తి శిక్షణ పొందారు. సేంద్రియ సాగు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. ప్రత్యక్ష అనుభవంతో సేంద్రియ సాగు పద్ధతులను తెలుసుకున్నా అధికారులు పట్టించుకోలేక పోవడం, అవసరం మేరకు పరికరాలు, ప్రోత్సాహం లేక పాత పద్ధతిలోనే సాగు చేస్తున్నారు.

● గతేడాది నిధులు లేక శిక్షణతోనే సరి

● ప్రారంభమైన రైతుల ఎంపిక ప్రక్రియ

● పీకేవీవై పథకం అమలుపై చిగురిస్తున్న ఆశలు

ఆదిలాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే:

రసాయన ఎరువులు మోతాదుకు మించి వాడుతూ పంటలు పండిస్తున్నారు కొందరు రైతులు. అలా పండించిన పంటలు చూసేందుకు బాగా కనిపించినా వాటిని తింటే వినియోగదారులు అనారోగ్యం పాలుకావాల్సి వస్తున్న విషయాన్ని గమనిస్తూనే ఉన్నాం. కానీ సేంద్రియ ఎరువులు అధిక దిగుబడులు సాధించడంతో పాటు వీటి ద్వారా పండించిన పంటలు ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తాయి. పంటల సాగులో పురుగు మందుల వినియోగం తగ్గించేందుకు, సేంద్రియ పద్ధతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పరంపరాగ్ కృషి వికాస్ యోజన(పీకేవివై) ప్రవేశ పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో దీన్ని అమలు చేయాల్సి ఉంది. గతేడాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయలేకపోవడంతో రైతులకు శిక్షణతోనే సరిపెట్టారు. ఈ ఏడాది అధికారులు పథకం అమలుపై ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రాంతాల వారిగా రైతుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో జిల్లాలో పథకం అమలుపై 'న్యూస్‌టుడే' కథనం..

వ్యవసాయంలో పెరుగుతున్న పెట్టుబడి, దెబ్బతింటున్న ఉత్పత్తుల నాణ్యత, పురుగుల మందుల వాడకం, తగ్గుతున్న భూసారం, తదితరాల్లో మార్పులు తేవడానికి కేంద్ర ప్రభుత్వం పరంపరాగ్ కృషి వికాస్ యోజన పథకాన్ని 2015లో ప్రవేశపెట్టింది. అవసరానికి మంచి ఎరువులు.. తెగుళ్ల నివారణకు పురుగు మందుల వాడకం ఎక్కువ చేయడంతో భూసారం దెబ్బతింటోంది. తద్వారా పంట ఉత్పత్తులు హానికరంగా మారుతున్నాయి. రైతులు ఈ పద్ధతులను వీడి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి, నాణ్యమైన ఉత్పత్తులు సాధించేందుకు వీలుగా ప్రకృతి హిత పద్ధతులతో సేంద్రియ వ్యవసాయం చేయడాన్ని ప్రోత్సహించడమే పథకం ఉద్దేశం. ఇందుకు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు అవసరమైన సేంద్రియ ఎరువుల కొనుగోలుకు నిధులు కేటాయించాలి.



ఈ చిత్రంలో కుడి నుంచి చివర కూర్చొని ఆత్మ అధికారులతో సన్మానం పొందుతున్న రైతు ఎడ్మల నారాయణరెడ్డి. మావల మండలం వాఘాపూర్ గ్రామం. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించడంతో పాటు సేంద్రియ సాగు ద్వారా పంటలు పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. దీంతో ఈయనను ప్రపంచ భూసార దినోత్సవం సందర్భంగా సన్మానించారు. పథకం జిల్లాలో అమలైతే ఇటువంటి రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

ఇదీ పథకం ఉద్దేశం..

ఆయా పంటల్లో ప్రకృతి సేద్యం చేయడం ద్వారా రైతులకు అవగాహన పెరుగుతుందని, తర్వాత ఇతర రైతులు ఇదే పద్ధతిని పాటిస్తారని భావించారు. ఎక్కువగా పత్తి, వరి పంటలను ఎంపిక చేశారు. సాగు పద్ధతులపై ప్రత్యక్ష అనుభవం ద్వారా తెలుసుకునేందుకు ప్రకృతి సేద్యం ద్వారా సాగు చేస్తున్న క్షేత్రాలకు రైతులను తీసుకెళ్లారు. జిల్లాలో పథకం అమలు చేసేందుకు ఎంపిక చేసిన క్లస్టర్లలో వరుసగా మూడేళ్లపాటు భూసార పరీక్షలు నిర్వహించారు. పథకం కింద ఎంపిక చేసిన రైతులు పూర్తిగా ప్రకృతి సిద్ధమైన పంచగవ్య, జీవామృతం, బీజామృతాలను వినియోగించుకునేందుకు వీలుగా మరిన్ని నిధులు కేటాయించాలి. సాగు అనంతరం పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించి, వాటికి ప్రత్యేక ధర ఇప్పించేందుకు అధికారులు బాధ్యత తీసుకుంటారు. మూడేళ్ల పాటు జిల్లాలో కొనసాగించేందుకు ప్రణాళిక రూపొందించారు. తొలి ఏడాది రైతులకు పంట సాగుపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగించడంతో పాటు సాగు విధానాలను ప్రత్యక్ష పరిశీలనకు తీసుకెళ్లి చూపిస్తారు. మరుసటి ఏడాది అవసరం మేరకు నిధులు కేటాయించి రైతులు సేంద్రియ సాగు చేసేలా చూడాల్సి ఉంటుంది.

శిక్షణతోనే సరిపెట్టారు

పథకం అమలులో భాగంగా గతేడాది జిల్లాలోని ఆయా మండలాల్లో క్లస్టర్ల వారీగా గ్రామాలను ఎంపిక చేసి ఒక్కో క్లస్టరుకు 50 ఎకరాల్లో సేంద్రియ సాగుకు ప్రణాళిక రూపొందించారు. ఆదిలాబాద్ డివిజన్‌లో లోకారి, పల్సి-బి, సావర్గాం, జామిని గ్రామాలు, ఇచ్చోడ డివిజన్‌లో నారాయణ్‌పూర్, తర్నం-బి, బుతాయి, రాంపూర్, మల్లాపూర్, ధనోర, రాసిమెట్ట గ్రామాలను ఎంపిక చేశారు. ఎంపికైన ప్రాంతాలలోని రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన, ప్రత్యక్ష అనుభవం కల్పించారు. కానీ నిధులు లేకపోవడంతో శిక్షణ ఇచ్చిన అధికారులు తిరిగి ఆ వైపు చూడలేదు. శిక్షణ పొందిన రైతులు పాత పద్ధతితోనే పంటలు సాగు చేస్తున్నారు.

ప్రాంతాల ఎంపికలో నిమగ్నమైన అధికారులు

పీకేవీవై పథకం కింద గతంలో ఎంపిక చేసిన 13 క్లస్టర్లతో పాటు ఈ ఏడాది మరికొన్ని క్లస్టర్లను ఎంపిక చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఆసక్తి ఉన్న రైతులను ఎంపిక చేపే ప్రక్రియను వ్యవసాయశాఖ అధికారులు ఇప్పటికే ప్రారంభించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల వ్యవసాయాధికారులు ఆయా మండలాల్లో రైతులను ఎంపిక చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈసారి ఎక్కువ ప్రాంతాలకు అవకాశం కల్పించనున్నట్లు, వారం రోజుల్లో ఎంపిక ప్రక్రియ పూర్తి కానున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాదైన కేంద్ర, ప్రభుత్వాలు, అధికారులు సమన్వయంతో నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తే జిల్లాలో సేంద్రియ సాగు పెరిగే అవకాశముంది. నిధులు విడుదల కాకుంటే మళ్లీ పరిస్థితి మొదలుకు వస్తోంది.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- ఆశాకుమారి, జిల్లా వ్యవసాయశాఖాధికారి, ఆదిలాబాద్

పీకేవీవై పథకం ద్వారా జిల్లాలోని రైతులను సేంద్రియ సాగు వైపు మళ్లించేందుకు వీలవుతోంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. గతంలో ఎంపిక చేసిన 13 క్లస్టర్లతో పాటు మరిన్ని క్లస్టర్లను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ఏడాది ఎంపిక చేయనున్నాం. ఇప్పటికే మా సిబ్బంది ఎంపిక ప్రక్రియలో నిమగ్నమయ్యారు.

మంత్రి రామన్న వ్యాఖ్యలపై ఆదివాసీ మహిళల నిరసన

ఇచ్చోడ, న్యూస్‌టుడే: అటవీశాఖ మంత్రి జోగు రామన్న ఆదివాసీ ఉద్యమం వెనుక మావోయిస్టుల హస్తం ఉందని వాఖ్యానించారని ఆయన మాటలను ఖండిస్తూ ఇచ్చోడలో సోమవారం ఆదివాసీ హక్కుల పోరాట సమితి, ఆదివాసీ మహిళా సంఘాల వారు నిరసన చేపట్టారు. వారు స్థానిక అంబేడ్కర్‌చౌక్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో, మానవహారాన్ని ప్రదర్శించి మాట్లాడారు. మంత్రి రామన్న తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల జిల్లా ఆదిలాబాద్ అని, ఇక్కడి మా ఆదివాసీ ఓట్లతో గెలిచి మాపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గిరిజన సమస్యలను వీలైతే చట్టసభల్లో చర్చించాలని, మావోయిస్టుల పాత్ర ఉందనడం విచారకరమన్నారు. తక్షణమే మంత్రి ఆదివాసీలకు క్షమాపణలు చెప్పాలని, లేదంటే రాబోయే ఎన్నికల్లో మంత్రికి తగిన బుద్ధి చెబుతామన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు మా న్యాయపోరాటం ఆగదన్నారు. పోరాటం వెనుక ఎటువంటి దుష్టశక్తులు లేవన్నారు. ఉద్యమానికి మావోయిస్టులకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. రాస్తారోకో కారణంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం నెలకొంది. ఎస్సై ప్రభాకర్ చేరుకుని మహిళలు, గిరిజన నాయకులకు నచ్చచెప్పడంతో వారు ఆందోళనను విరమించారు. కార్యక్రమంలో ఆదివాసీ తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు ఆత్రం మహేందర్, బోథ్ డివిజన్ ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు చాహకటి కృష్ణమూర్తి, ఆదివాసీ మహిళా సంఘాల నాయకులు ఆత్రం రంబాబాయి, చాకటి సుమిత్రబాయి, పంద్రం లక్ష్మీబాయి, జుగ్నక్ నిర్మలబాయి తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చోడ అంబేడ్కర్ చౌక్‌లో చేస్తున్న ఆదివాసీ మహిళలు

3న పాలనా ప్రాంగణం ఎదుట ధర్నా

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ముఖ్యమంత్రి దిల్లీకి తీసుకెళ్లి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఈ నెల 3వ తేదీన పాలనా ప్రాంగణం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బారిక్‌రావు, జిల్లా అధ్యక్షుడు కడదరపు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ హాజరవుతారని వెల్లడించారు. ఉదయం 10.30గంటలకు ప్రారంభమయ్యే ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

మరాఠా కున్‌బీలను ఓబీసీలో చేర్చేందుకు దిల్లీకి వెళ్తాం: మంత్రి

ఆదిలాబాద్ పట్టణం: తెలంగాణలో బీసీలో ఉన్న మరాఠా తిరడే కున్‌బీ కులస్థులను ఓబీసీలుగా గుర్తించేందుకు దిల్లీ వెళ్లనున్నట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు. త్వరలోనే మీ సమస్య పరిష్కారమవుతుందని వివరించారు. ఆదిలాబాద్ పట్టణంలోని జడ్పీ విశ్రాంతి భవనంలో సోమవారం ఆ సంఘం కాలసూచిని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కున్‌బీ కులస్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు. రాజకీయపరంగా పదవులిచ్చి ప్రాధాన్యం కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మనోహర్, సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవిదాస్ సావాపురే, అశోక్ భోయర్, సంఘం నాయకులు రవిందర్ రావుత్, శంకర్ నవ్‌ఘరే, బాలచంద్రఠాకరే, మధుకర్ వంగర్, వసంత్‌రావ్ ఖడసే, రాజు బింగోలే, వినోద్‌తాటే, సంతోష్ బేదుర్కర్, రమేష్ ఫర్‌తాడే, మంగేష్ ఠాకరే తదితరులు పాల్గొన్నారు.



మరాఠా కున్‌బీ సంఘం కాలసూచిని ఆవిష్కరిస్తున్న మంత్రి జోగురామన్న

కొత్త ఆలోచనలతో ప్రజారోగ్యం కోసం పాటుపడాలి

ఎదులాపురం, న్యూస్‌టుడే: జిల్లాలో క్షయ నివారణతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు కొత్త ఆలోచనలతో పాటుపడాలని జిల్లా వైద్యారోగ్య అధికారి రాజీవ్‌రాజు పిలుపునిచ్చారు. స్థానిక క్షయ నివారణ జిల్లా కార్యాలయంలో సోమవారం కేక్ కోసి ఆయన నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబద్ధతతో శక్తి వంచన లేకుండా విధులు నిర్వహిస్తూ ప్రజల్లో గౌరవప్రద స్థానం సంపాదించాలని సూచించారు. కార్యక్రమంలో క్షయ నివారణ జిల్లా అధికారి తొడసం చందు, సిబ్బంది చెన్న మల్లయ్య, బండారి కృష్ణ, నవీద్, ప్రమోద్, క్రాంతి, రాజేంద్రప్రసాద్, సౌజన్య, మక్బూల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కోస్తున్న జిల్లా వైద్యారోగ్యఅధికారి రాజీవ్‌రాజు, చిత్రంలో డీటీఓ తొడసం చందు

నేటి నుంచి ఉమ్మడి జిల్లాలో బీఎస్ఎన్ఎల్ మహామేళా

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఈనెల 2 నుంచి 6 వరకు ఉమ్మడి జిల్లాలో బీఎస్ఎన్ఎల్ మహామేళా నిర్వహిస్తున్నట్లు జీఎం ఎస్. నాగిరెడ్డి అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జీఎంటీడీ బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల, నిర్మల్, కుమురంభీం, ఆదిలాబాద్ జిల్లాల్లోని 29 ప్రాంతాల్లో మేలాలు ఏర్పాటు చేశామన్నారు. రూ. 49కే ల్యాండ్‌లైన్ కనెక్షన్ అందిస్తామని, ఈ వెసులుబాటు మార్చినెల వరకు ఉంటుందన్నారు. ల్యాండ్‌లైన్ వినియోగదారులు రోజూ రాత్రి 10 నుంచి ఉదయం 6 వరకు ఉచితంగా దేశవ్యాప్తంగా మాట్లాడుకోవచ్చన్నారు. త్వరలో అన్నీ మండలాల్లో 3జీ డాటా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. వచ్చే ఆగస్టులోగా నిర్మల్, భైంసా ప్రాంతాల్లో 4జీ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మేళాలో వినియోగదారులకు ఆకర్షణీయమైన పథకాలు, వోచర్లు ప్రదర్శనలో ఉంచుతామని, ఉచితంగా సిమ్‌లు అందజేస్తామన్నారు. ఈ మేళాను సద్వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్‌డీఈ చంద్రశేఖర్, జేటీఓలు భాస్కర్, రవీందర్ పాల్గొన్నారు.

పశుసంవర్ధకశాఖ ఉద్యోగుల కాలసూచీ ఆవిష్కరణ

ఆదిలాబాద్ పట్టణం: తెలంగాణ నాన్ గజిటెడ్ వెటర్నరి అసోసియేషన్ కాలసూచిని సోమవారం మంత్రి జోగు రామన్న ఆవిష్కరించారు. పట్టణంలోని జడ్పీ విశ్రాంతి భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మరింత కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో శిశుసంక్షేమ నిర్వాహకురాలు కస్తాల ప్రేమల, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కస్తాల అన్నారావ్, కార్యదర్శి అరుణ్‌కుమార్, కోశాధికారి ఆనంద్ కిశోర్, ప్రచార కార్యదర్శి నారాయణ, జిల్లా నాయకులు వసంత్‌రావు, దేవిదాస్, దేవమ్మ, సూర్యకాంత్, పవన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



పశుసంవర్ధకశాఖ ఉద్యోగుల కాలసూచి ఆవిష్కరిస్తున్న మంత్రి జోగురామన్న

ఆదిలాబాద్

'నిరంతర విద్యుత్తు సరఫరా ఘనత తెరాసదే'

బేల, న్యూస్‌టుడే: వ్యవసాయానికి 24 గంటలు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ రావుత్ మనోహర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు స్వచ్ఛందంగా ఆటోస్టార్టర్లు తొలగించి సహకరించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ రఘుకుల్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుధాంరెడ్డి, రైతు సమితి జిల్లా సభ్యులు బండిసుదర్శన్, మంగేష్‌ఠాక్రే, పీఏసీఎస్ అధ్యక్షుడు సంజయ్‌కాడే తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల డిమాండ్లపై దృష్టిసారించాలి

బేల, న్యూస్‌టుడే: ఆదివాసీల అసలైన సమస్యలను పక్కన పెట్టి జిల్లా అధికార యంత్రాంగం ఏజెన్సీ ప్రాంతాల్లో తిరుగుతూ మభ్యపెట్టేలా ప్రకటనలు చేయకుండా డిమాండ్ల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి పూసం రాజేశ్వర్ కోరారు. సోమవారం బేల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో లంబాడాలకు జారీ చేసిన భూపట్టాలని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఆడ సంతోష్, పెందూర్ రాందాస్, పత్రు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక నృత్యాలు

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: మెప్మా సౌజన్యంతో నిరుద్యోగులకు వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ ఇస్తున్న జీపీ ఇన్ఫోటెక్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని సంస్థ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. శిక్షణ తీసుకుంటున్న యువతులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శిక్షణ సంస్థల నిర్వాహకులు సుభాష్‌రెడ్డి, అమరేందర్‌యాదవ్, లక్ష్మణ్, నితేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల మధ్య నూతన సంవత్సర వేడుకలు

ఎదులాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓంశివమహేశ్వర మాల సంఘం స్థానిక విద్యానగర్‌లోని బాలసదనం చిన్నారులతో కలిసి సోమవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. సంఘం తరపున బాలసదనం పిల్లలకు పండ్లను, బిస్కట్లు పంపిణీ చేశారు. ఇక్కడే ఉన్న శిశుగృహంలోని పసివారి కోసం పాలడబ్బాలను అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోదాది బాలలింగం, మాదం గంగాధర్, సభ్యులు రామెల్లి గంగయ్య, కొండ శ్రీకాంత్, గాజరి రజనీకాంత్, తాండ్ర శ్రీనివాస్, కోదాది ప్రవీణ్‌కుమార్, బందెల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నృత్యంలో బాలకేంద్రం చిన్నారుల ప్రతిభ

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్యభవన్‌లో వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి నటరాజ పాద నృత్యోత్సవంలో జిల్లా బాలకేంద్రం చిన్నారులు ప్రతిభ చాటారు. ఓంసాయి, తన్వీ, స్నేహ, రాజనందిని, భావన, సింధూ, నిక్షిప్త, జగతి, చిన్మయ్, వంశీకృష్ణ, ప్రజ్ఞ, శ్రావ్య, వైష్ణవి, అనూషలు పురస్కారాలు అందుకున్నారు. బాలకేంద్రం పర్యవేక్షకుడు మిట్టు రవికుమార్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంటు పురస్కారం లభించింది. రాష్ట్రస్థాయిలో పురస్కారాలు అందుకున్న చిన్నారులకు బాలకేంద్రం కళాకారుడు మిట్టు దత్తు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

ఆత్మజ్ఞానంతోనే ఆనందమయ జీవితం

బ్రహ్మకుమార్ దిల్‌రెడ్డి

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: ఆత్మజ్ఞానంతోనే ఆనందమయజీవితం సాధ్యమవుతుందని, ఆదిశగా నూతన సంవత్సరంలో ప్రతిజ్ఞకు అడుగులు వేయాలని మౌంట్‌అబు బ్రహ్మకుమార్ దిల్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం పట్టణంలోని బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో నూతనసంవత్సర వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేకును కోసి అందరికి పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇంటలిజెన్సీవిభాగ డీఎస్పీ రవికుమార్, మున్సిపల్ ఈఈ వీరభద్రం, స్థానికసేవాకేంద్ర ఇన్‌ఛార్జి బ్రహ్మకుమారీ రేవతి, భూమారెడ్డి, బ్రహ్మకుమారీ, కుమారులు పాల్గొన్నారు. అనంతరం పాలనాధికారిణి దివ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గజిటెడ్‌నెం.1 పాఠశాల ఇన్‌ఛార్జిగా నీలాదేవి

పాలనాప్రాంగణం: పట్టణంలోని గజిటెడ్‌నెం.1 ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నీలాదేవీ సోమవారం ఇన్‌ఛార్జి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన సలీముద్దీన్ పదవి విరమణ పొందారు. కొలిపుర హెచ్ఎంగా ఉన్న నీలాదేవికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఉపవిద్యాధికారి శ్యాంరావు సమక్షంలో ఆమె బాధ్యతలు తీసుకున్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

- ✦ వయోవృద్ధులకు రాష్ట్రస్థాయి పురస్కారాలు
- ✦ సామాజిక కార్యక్రమాల్లో వీరిది కీలకపాత్ర

శాంతినగర్, న్యూస్‌టుడే:

జిల్లా కేంద్రానికి చెందిన వయోవృద్ధులు సంఘ అభివృద్ధికి పాటుపడటంతో పాటు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి దోహద పడుతున్నారు. వయోవృద్ధులకు అవగాహన తరగతులు, ఆరోగ్యశిబిరాలు నిర్వహించడం ఎవరైనా అనాదరణకు గురయినట్లయితే వారి ఇంటికెళ్లి కుటుంబసభ్యుల సమక్షంలో వారితో చర్చించి సమన్వయ పరుస్తున్నారు. స్వచ్ఛభారత్, ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ తమదైన సామాజిక, ఆరోగ్య సేవలను అందిస్తున్నారు. ఈనేపథ్యంలో రాష్ట్రస్థాయి ఉత్తమ వయోవృద్ధుల పురస్కారాలను అందుకున్న వయోవృద్ధుల సేవలపై 'న్యూస్‌టుడే' కథనం.



వృద్ధుల సంక్షేమ సమాఖ్య భవనంలో సమస్యలపై చర్చిస్తున్న సంఘ నాయకులు

జిల్లాకు చెందిన వయోవృద్ధులు రాంకులకర్ణి, నాకోడ్ రాజేశ్వర్ ఖత్రీలు 2017 సంవత్సరానికి రాష్ట్రస్థాయి ఉత్తమ వయోవృద్ధుల పురస్కారాలు పొందారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 2న వీరికి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో పురస్కారాలు అందించారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, రహదారులు, భవనాలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుల చేతులమీదుగా శాలువాతో సన్మానించి జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందించారు. వయోవృద్ధులకు పలు కార్యక్రమాల ద్వారా సేవలు అందించిన వారిని దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ద్వారా



మంత్రుల చేతులమీదుగా పురస్కారం స్వీకరిస్తున్న రాంకులకర్ణి

ఎంపిక చేసి పురస్కారాలను ప్రదానం చేశారు. జిల్లాకేంద్రానికి చెందిన వీరిరువురిలో రాంకులకర్ణి వయోవృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తుండగా, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పనిచేస్తున్న నాకోడ్‌రాజేశ్వర్‌ఖత్రీ వయోవృద్ధుల కోసం నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వారి సంక్షేమానికి పాటుపడుతున్నారు.



రాంకులకర్ణి, రాష్ట్ర పురస్కార గ్రహీత

మానవసేవే మాధవసేవగా భావించి సేవలు అందించా..



మంత్రుల చేతులమీదుగా పురస్కారం స్వీకరిస్తున్న నాకోడ్ రాజేశ్వర్‌ఖత్రీ

మానవ సేవే మాధవ సేవగా భావించి వృద్ధుల సంక్షేమానికి సేవలు అందించానని రాష్ట్ర ఉత్తమ పురస్కార గ్రహీత రాజేశ్వర్ ఖత్రీ పేర్కొంటున్నారు. జిల్లా కేంద్రంలోని అశోక్‌రోడ్డు ప్రాంతంలో నివసించే ఈయన వైద్య, ఆరోగ్యశాఖలో సహాయ గణాంక అధికారిగా పనిచేస్తూ 2011లో పదవీవిరమణ పొందారు. వెంటనే వయోవృద్ధుల సమాఖ్యలో సభ్యత్వం పొంది అప్పటి నుంచి వృద్ధులకు సేవలందిస్తున్నారు. వారికి నిర్వహించే అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలకు వయోవృద్ధులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడం, సమాచారం అందని వారికి ఆటోల్లో వెళ్లి తీసుకురావడం వంటి సేవలు చేశారు. శిబిరాలకు అవసరమైన ఏర్పాట్లు చేయడం, అనాథపిల్లలకు పండ్ల పంపిణీ, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్రస్థాయి పురస్కారాన్ని పొందారు.



నాకోడ్ రాజేశ్వర్‌ఖత్రీ, రాష్ట్ర పురస్కార గ్రహీత

ఉత్తమ సేవలకు గుర్తింపు

జిల్లాకేంద్రంలోని టీచర్స్‌కాలనీలో నివాసముంటున్న రాంకులకర్ణి వ్యవసాయ శాఖలో డ్రాఫ్ట్‌మెన్‌గా పనిచేస్తూ మే, 2008లో ఉద్యోగ విరమణ పొందారు. 2009లో వయోవృద్ధుల సంక్షేమ సమితిలో సభ్యత్వం తీసుకున్న ఆయన అప్పటి నుంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ సంఘం అభ్యున్నతిలో జరిగే పనుల్లో చురుకుగా పాల్గొంటున్నారు. సంఘంలో వయోవృద్ధులను సభ్యులుగా చేర్పుకోవడంతో పాటు వయోవృద్ధుల సంక్షేమశాఖ ద్వారా గుర్తింపు కార్డులు అందించడంలో తనదైన పాత్ర పోషిస్తున్నారు. ఎవరైనా కార్యాలయానికి రాలేని పరిస్థితిలో వారి ఇంటివద్దకే వెళ్లి వివరాలు సేకరించి వారి ఇంటికెళ్లి గుర్తింపుకార్డులు అందజేస్తున్నారు. ఎవరైనా వృద్ధులు అనాదరణకు గురయి తమ సంఘాన్ని ఆశ్రయిస్తే సంఘ నాయకులతో కలిసి వెళ్లి వారిని సమన్వయపర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. వయోవృద్ధులకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా 2017 సంవత్సరానికి రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందజేసి సత్కరించింది.

శివాలయంలో నూతన సంవత్సర సందడి

- దర్శనం కోసం బారులు తీరిన భక్తజనం



ఆదిలాబాద్ గంగపుత్ర శివాలయంలో హారతి ఇస్తున్న ఆలయపూజారి

శాంతినగర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేళ శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మొదటి రోజు సోమవారం రావడంతో భక్తులు శివాలయంలో పూజలు నిర్వహించేందుకు బారులు తీరారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కుమార్‌పేట్ ప్రాంతంలో గంగపుత్ర శివాలయంలో భక్తులు శివలింగానికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంతో పాటు, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలి రావడంతో ఆలయం కిటకిటలాడింది. శివనామస్మరణతో మార్మోగింది. భారీవత్తున తరలి రావడంతో దర్శనం కోసం గంటల తరబడి వరుసలో నిల్చున్నారు. ఆలయ పూజారి మంత్రోచ్ఛారణలతో భక్తులు ఉదయం నుంచి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయంలోని నవగ్రహాలు, రావిచెట్టు వద్ద మహిళలు, యువతులు ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన సంవత్సరంలో అష్టైశ్వ రాలు, సుఖసంతోషాలు కలగాలని మనసారా వేడుకున్నారు.





రావిచెట్టు వద్ద పూజలు చేస్తున్న మహిళలు



పూజలో నిమగ్నమైన భక్తులు



దర్శనం కోసం బారులు దీరిన భక్తులు

ఆదిలాబాద్



యాచకులకు దుప్పట్ల పంపిణీ

శాంతినగర్: నకాష సంఘం ఆధ్వర్యంలో యాచకులకు దుప్పట్లను పంపిణీ చేసి ఉదారతను చాటారు. సోమవారం సోమ క్షత్రియ(నకాష) శివశక్తి హస్తకళ ఆర్ట్స్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో దుప్పట్లు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షుడు పి.ప్రకాష్, నాయకులు మురళీధర్ చౌదరి, వేణగోపాల్, రామకృష్ణ, బి.గణేష్‌వర్మ, సంతోష్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

శాంతినగర్, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని కాంక్షించి పనిచేస్తోందని తెరాస మీడియా సెల్ జిల్లా అధికార ప్రతినిధి అడ్డి భోజారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటల నిర్విరామంగా ఉచిత విద్యుత్తును అందించడాన్ని హర్షిస్తూ సోమవారం జిల్లాకేంద్రంలోని శాంతినగర్‌లో మంత్రి నివాసగృహం ముందు తెరాస నాయకులు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమాన్ని కాంక్షించి రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. అలాగే 12వేల కోట్ల ఖర్చును భరిస్తూ రైతులకు ఉచిత విద్యుత్తు సరఫరాను అందిస్తోందన్నారు. వచ్చే ఖరీఫ్‌లో రైతులకు ఎకరానికి రూ.4వేలను పెట్టుబడి ఖర్చుగా అందజేయనుందన్నారు. నీటిపారుదల సౌకర్యం ఉంటే ఖరీఫ్, రబీకి రూ.8వేలను అందించనుందన్నారు. పక్క రాష్ట్రాలైన మహారాష్ట్రలో భాజపా ప్రభుత్వం, కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ రైతులకు 6 గంటలకు మించి విద్యుత్తు సరఫరాను అందించడం లేదన్నారు. ప్రతిపక్ష పార్టీలు తమపై విమర్శలు చేయడం మాని అభివృద్ధిలో భాగస్వాములై బంగారు తెలంగాణ సాధనకు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జోగు ఫౌండేషన్ ఛైర్మన్ జోగు ప్రేమేందర్, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు గణపతి రెడ్డి, ఆత్మ ఛైర్మన్ కొండా రమేష్, తెరాస నాయకులు ఈశ్వర్‌దాస్, సాజిదొద్దీన్, విజ్జగిరి నారాయణ, సత్యనారాయణ, అశోక్‌స్వామి, వెనకంటి ప్రకాష్, పూసం ప్రభాకర్, మేకల అశోక్, ఖయ్యూం, బుట్టి శివకుమార్, తమ్మల చందు తదితరులు పాల్గొన్నారు.


కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న తెరాస నాయకులు

జైనథ్: రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు తల్లెల చంద్రయ్య అన్నారు. సోమవారం జైనథ్ మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి నాయకులతో కలిసి క్షీరాభిషేకం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 23 లక్షల మోటార్లకు నిరంతర విద్యుత్ అందించడం శుభపరిణామమన్నారు. రైతుల పక్షపాతిగా కేసీఆర్ చిరస్మరణీయంగా నిలిచిపోతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి గణేష్‌యాదవ్, ఆలయ కమిటీ ఛైర్మన్ సర్పన్ లింగారెడ్డి, వైస్ ఛైర్మన్ కొడిచెర్ల లస్మన్న, ఏఎంసీ వైస్ ఛైర్మన్ భూమారెడ్డి, డైరెక్టర్ పూండ్రు వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు బట్టు ఊషన్న, నాయకులు గడ్డం పోతారెడ్డి, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

బేల: వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేయడం పై మండలంలోని సాంగిడిలో తెరాస నాయకులు, రైతులు సంబరాలు జరుపుకొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు మాట్లాడుతూ సంక్షోభాన్ని సవాల్‌గా తీసుకుని ప్రభుత్వం అనతికాలంలోనే అద్భుతాన్ని ఆవిష్కరించిందన్నారు. తెలంగాణలో కరెంటు కోతలు ఇప్పుడు ప్రజలు మరిచిపోయారన్నారు. 24 గంటల పాటు విద్యుత్తు సరఫరాతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. కార్యక్రమంలో తెరాస యూత్ నాయకులు కన్నాల మహేందర్, వీడీసీ ఉపాధ్యక్షుడు మిలింద్, తెరాస నాయకులు బెదోడ్కర్ రాంకిషన్, కిషన్ నౌగరే, సామావిలాస్‌రెడ్డి, గణపత్‌వార్ నారాయణ, దేవరావు, దాదారావు, శ్యాంరావుమాలేకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ గ్రామీణం: తెరాస ప్రభుత్వం కొత్త ఏడాది నుంచి 24 గంటల విద్యుత్తు సరఫరా ఇవ్వడం పట్ల మావల మండల తెరాస శ్రేణులు మంగళవారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో మండల రైతులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతులకు అండగా ఉండేందుకు నిరంతర విద్యుత్ అందించడం హర్షనీయమని సర్పంచి రఘుపతి, తెరాస మండల అధ్యక్షుడు నల్ల రాజేశ్వర్ అన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దశరథ్, మార్కెట్ కమిటీ డైరక్టర్ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు విలాస్‌రెడ్డి, బాపురావు, రాంకుమార్, రాజు, విజ్జగిరి నారాయణ, మహేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


రవీంద్రనగర్‌లో జరిగిన అయ్యప్ప పడిపూజలో అయ్యప్ప అభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు, గురుస్వాములు

వైభవంగా అయ్యప్ప పడిపూజ

శాంతినగర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేళ అయ్యప్పస్వామి పడిపూజ అంగరంగవైభవంగా నిర్వహించారు. సోమవారం జిల్లాకేంద్రంలోని రవీంద్రనగర్‌లో అయ్యప్ప భక్తుడు బాదావత్ కిషన్ మహరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. గత 22 సంవత్సరాలుగా అయ్యప్ప దీక్షాధారణ చేస్తూ నూతన సంవత్సరం రోజున నిర్వహించిన అయ్యప్ప పడిపూజ భక్తిని పెంపొందించింది. గణపతి, అయ్యప్పస్వామి, కుమారస్వామి విగ్రహాలతో ఆధ్యాత్మికం పెంపొందించే విధంగా సెట్టింగులను ఏర్పాటు చేశారు. ప్రవీణ్ గురుస్వామి మంత్రోచ్ఛారణలతో దిలీప్, నాయక్ గురుస్వాములు ఆలపించిన భక్తిగీతాల నడుమ అయ్యప్ప దీక్షాధారులు పూజలు నిర్వహించారు. దీంతో ఆప్రాంత మంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. పూజ అనంతరం మధ్యాహ్నం భిక్ష (అన్నదానం) నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు మణికంఠ స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, ఈర్లసత్యం, మణిరాజ్ రాఠోడ్, రాజేష్, నయన్ తదితరులు పాల్గొన్నారు.

గిమ్మలో ఆరట్టు మహోత్సవం

జైనథ్: జైనథ్ మండలంలోని గిమ్మ ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం ఆరట్టు మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలతో ఉత్సవం ప్రారంభమైంది. ఆంజనేయ స్వామి ఆలయం నుంచి అయ్యప్ప భక్తులు, దీక్షాపరులు మేళతాళాలతో నృత్యాలు చేస్తూ స్వామివారిని పల్లకిలో కూర్చోబెట్టి ప్రధాన వీధుల నుంచి శోభాయాత్ర నిర్వహించారు. యోగేష్ గురుస్వామి, దూబే సాయికృష్ణ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో పల్లకీ సేవ, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.

యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ పట్టణంలోని క్రాంతినగర్ కాలనీకి చెందిన పలువురు యువకులకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకురాలు ఓసావార్ నీలమ్మ కొనుగోలు చేసిన ఈ కిట్లను సోమవారం మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి ఆయన నివాసంలో యువకులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల యువత ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువత సంక్షేమానికి పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రజలకు మంచి జరగకపోయినా.. ఆయనకు మాత్రం పాలాభిషేకాలు జరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. అనంతరం పార్టీ నాయకులు సీఆర్ఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు యాసం నర్సింగ్‌రావు, మునిగెల విఠల్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు అంబకంటి అశోక్, గోనెల స్వామి, అశోక్‌గౌడ్, మండల అధ్యక్షుడు కల్చప్‌రెడ్డి, నాయకులు ఓసావార్ వెంకన్న, రవీందర్, చారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువత మహార్ రెజిమెంట్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 'శౌర్యదివస్'

శాంతినగర్, న్యూస్‌టుడే: నేటి యువత మహార్ రెజిమెంట్‌ను ఆదర్శంగా తీసుకొని ధైర్యసాహసాలతో శత్రుసైనికులను చెండాడుతూ దేశ సేవ చేయాలని షెడ్యూల్డు కులాల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రత్నజాడే ప్రజ్ఞకుమార్, సోగల సుదర్శన్‌లు అన్నారు. జిల్లాకేంద్రంలోని భుక్తాపూర్ ప్రాంతంలో గల మహాప్రజ్ఞ బుద్ధవిహార్‌లో దళితసంఘాల ఆధ్వర్యంలో సోమవారం శౌర్యదివస్‌ను నిర్వహించారు. మొదటగా స్మారకస్తూపం, అంబేడ్కర్ చిత్రపటాల వద్ద కొవ్వొత్తులు వెలిగించి పూలమాలలేసి నివాళులర్పించారు. ప్రతిఒక్కరూ అంబేడ్కర్ స్ఫూర్తితో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగారాం బోరేకర్, రమాబాయి అంబేడ్కర్ మెమోరియల్ జిల్లా అధ్యక్షురాలు జె.కమలాబాయి, నాయకులు సత్యవాన్‌చిక్టే, రాజుమస్కే, గణేష్‌తెలంగ్, దిలీప్‌కుమార్ కాడే, గులాబ్‌మసాడే, రాజుపటాడే, ఉదయ్‌కుమార్, సంతోష్‌యాదవ్, శీలానంద్, లక్ష్మణ్, ధనవత్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలందరికీ రెండు పడక గదుల ఇళ్లు

జైనథ్, న్యూస్‌టుడే: పేదవారు గౌరవంగా బతకాలని నిరుపేదలందరికీ రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని రాష్ట్ర మంత్రి జోగు రామన్న అన్నారు. సోమవారం జైనథ్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న 131 రెండు పడక గదుల ఇళ్లను తిరుగుతూ మంత్రి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 117 ఇళ్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతుందని, మిగతావి రెండు రోజుల్లో ప్రారంభిస్తారని చెప్పారు. మార్చిలోగా ఇళ్లకు గృహ ప్రవేశం చేస్తామని పేర్కొన్నారు. జైనథ్ గ్రామానికి మరో 50 ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పారు. జైనథ్ ఆలయ అభివృద్ధి కోసం చుట్టూ ఇళ్లను తొలగించేందుకు స్వచ్ఛందంగా గ్రామస్థులు సహకరించారని, వారికి దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న స్థలంలో 38 ఇళ్లు మంజూరు చేశామన్నారు. వాటి నిర్మాణం చేపడతామన్నారు. నియోజకవర్గంలో సుమారు 5 వేల ఇళ్ల వరకు నిర్మాణం చేసి 2018 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.


జైనథ్‌లో రెండు పడక గదుల ఇళ్లను పరిశీలిస్తున్న మంత్రి జోగు రామన్న

అనంతరం ఆదర్శ పాఠశాలకు వెళ్లే రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. మంత్రి వెంట తహసీల్దార్ ప్రభాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మనోహర్, బేల ఎంపీపీ రఘుకుల్‌రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ లింగారెడ్డి, వైస ఛైర్మన్ లస్మన్న, తెరాస నాయకులు తల్లెల చంద్రయ్య, గణేష్‌యాదవ్, గడ్డం పోతారెడ్డి, పూండ్రు వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, అడప తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నిజాయతీ పాలనతో యువత భాజపాలోకి


భాజపా జిల్లా అధ్యక్షుడు పాయల్‌శంకర్


యువతకు కండువాలు వేసి భాజపాలోకి ఆహ్వానిస్తున్న భాజపా నాయకులు

శాంతినగర్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం నీతి, నిజాయతీ పాలనతోనే యువకులు భాజపాలో చేరుతున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. సోమవారం జైనథ్ మండలం ఆనంద్‌పూర్ గ్రామ యువకులు ఆ పార్టీలో చేరారు. ఈసందర్భంగా జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో గల భాజపా అధ్యక్షుడి ఇంటి ఆవరణలో భాజపా పార్టీ నాయకులు కాషాయ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరంతా ఆనంద్‌పూర్ బూత్ కమిటీ అధ్యక్షుడు వామన్ ఆధ్వర్యంలో భాజపాలో చేరారు. భాజపా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వం నీతి, నిజాయతీతో పనిచేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. సమర్థవంతమైన పాలనే దేశంలో భాజపాను వివిధ రాష్ట్రాల్లో అధికారంలో నిలుపుతోందన్నారు. తెరాస ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాలనలో ఇచ్చిన హామీలను సరిగా నెరవేర్చకుండా ప్రజలను ఇక్కట్లకు గురిచేస్తోందన్నారు. గులాబీరంగు పురుగుతో రైతులు వేసిన పంటలకు నష్టం కలిగినా పట్టించుకోకపోవడం వారికి రైతుల పట్ల ఉన్న ప్రేమను తెలియజేస్తోందన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు మడావి రాజు, గంధే విజయ్‌కుమార్, దినేష్‌మటోలియా, ఆకుల ప్రవీణ్, సుభాష్, విజయ్, జైనథ్ మండల అధ్యక్షుడు కట్కం రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి పడాల భూమన్న

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: గతంలోనే తెరాసలో చేరిన ఆదిలాబాద్ పట్టణానికి చెందిన మాజీ మంత్రి పడాల భూమన్న సోమవారం హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు జిల్లా నాయకులున్నారు.





శాంతియుతంగా ఆటలు ఆడుకుందాం

● డీఎస్పీ వెంకటేశ్

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా జాతరలో పోలీసు శాఖ, నాగోబా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీలు శాంతియుతంగా, ఘనంగా జరుపుకొందామని ఉట్నూరు డీఎస్పీ వెంకటేశ్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నాగోబా దేవతను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నాగోబా యువజన సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడ పోటీల్లో అన్ని వర్గాల క్రీడాకారులు పాల్గొంటారని, అలాంటి సమయంలో వర్గ విబేధాలు రాకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత యువత పై ఉందన్నారు. నాగోబా జాతరలో గతంలో నిర్వహించిన అన్ని రకాల క్రీడలను ఈసారి ఏర్పాటు చేయాలని, నాగోబా యువతకు అవసరమైన క్రీడా దుస్తులను పోలీసు శాఖ ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. ఆయనతో నాగోబా ఆలయ కమిటీ ఛైర్మన్ మెస్రం ఆనంద్‌రావు, సర్పంచి మెస్రం నాగ్‌నాథ్, ఎస్సై అరికిల్ల గంగారాం, నాగోబా యువజన సంఘం అధ్యక్షుడు మెస్రం శేక్‌నాథ్, సభ్యులు కోవ మనోజ్, మెస్రం జ్యోతిరాం తదితరులు పాల్గొన్నారు.



నాగోబా యువజన సంఘంతో సమావేశమైన డీఎస్పీ వెంకటేశ్



నాగోబా పూజలకు వచ్చిన ఆదివాసీలు

నాగోబా మొక్కులు తీర్చుకొంటున్న ఆదివాసీలు

ఇంద్రవెల్లి: సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేసే ఆదివాసీ గిరిజనులు తమ ఆరాధ్య దైవాల తో పాటు మెస్రం వంశస్థుల ఆరాధ్య దైవం నాగోబా దేవత మొక్కులు తీర్చుకొంటున్నారు. సోమవారం రోజున గుడిహత్నూరు మండలం తెలంగ్‌రావుగూడ గ్రామ ఆదివాసీలు కెరమెరి మండల సరిహద్దులోని జంగుబాయి దేవత పూజలు నిర్వహించి తిరుగు ప్రయాణంలో నాగోబా ఆలయానికి చేరుకున్నారు. నాగోబా దేవతకు ప్రత్యేక పూజలు చేసి సహా పంక్తి భోజనాల అనంతరం గ్రామానికి బయల్దేరారు.

ముమ్మరంగా జాతర ఏర్పాట్లు

ఇంద్రవెల్లి: అధికారికంగా నిర్వహించే నాగోబా జాతర ఏర్పాట్లు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈనెల 10 వ తేదిలోగా నాగోబా జాతర ఏర్పాటు పూర్తి చేయాలని జిల్లా పాలనాధికారి దివ్య దేవారాజన్ గత శుక్రవారం నిర్వహించిన జాతర సమీక్ష సమావేశంలో ఆయా శాఖ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. జాతర ఏర్పాట్ల పై ఆయా శాఖల అధికారులకు అప్పగించిన పనులను పనులు ప్రారంభించారు.





సున్నం వేస్తున్న కూలీలు, చదును చేస్తున్న ట్రాక్టర్

ఆదివాసీలకు నేరుగా రుణాలు అందజేయాలి

● ముగిసిన రాయిసెంటర్ల వార్షికోత్సవాలు

ఉట్నూరు, న్యూస్‌టుడే: ఉట్నూరులోని పీఎమ్మార్సీలో ఏర్పాటుచేసిన గోండ్వానా పంచాయితీ రాయి సెంటర్ల వార్షికోత్సవాలు సోమవారం ముగిశాయి. జిల్లా సార్‌మేడి మెస్రం దుర్గు అధ్యక్షతన జరిగిన ఈ వార్షికోత్సవాలకు ఆదిమ గిరిజన సంక్షేమ, సలహా కమిటీ ఛైర్మన్ కనక లక్కేరావుతోపాటు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సోయం బాపురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసీలకు బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఎవరు రెచ్చగొట్టినా ఆదివాసీ యువత రెచ్చిపోకుండా తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా ఉద్యమాలు చేయాలన్నారు. వార్షికోత్సవం ముగింపు సందర్భంగా పలు తీర్మాణాలను చేశారు. వాణిజ్య పంటలను తగ్గించి ఆహార పంటలను పండించాలని, ఆదివాసీ గూడాలల్లో ధాన్యం గిడ్డంగులను ఏర్పాటు చేయాలని, అన్యాక్రాంతమైన ఆదివాసీల భూములను గుర్తించి జిల్లా రాయి సెంటర్ల దృష్టికి తీసుకొస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాయి సెంటర్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అందజేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఏపీఓ జనరల్ కుమ్రనాగోరావు, ఎస్డీసీ రాయిసిడం చిత్రు, డీడీ పోచం, ఏటీడీఓ ఆత్రం భాస్కర్, గొడం చందన్, రాయి సెంటర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం దేవ్‌రావు, నాయకులు ఆత్రం భుజంగ్‌రావు, హిరాకుమ్రజాకు, ఖమ్ము, గెడం గోపిచంద్, కోసు, సిడం మధుకర్, అర్క వసంత్, కుర్సెంగ సూర్యబాన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్టు ప్రహ్లాద్

మాలలు ఐక్యతను చాటుకోవాలి

ఎదులాపురం, న్యూస్‌టుడే: తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉండాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు ప్రహ్లాద్ సూచించారు. స్థానిక పాత్రికేయ ప్రాంగణంలో ఆయన సోమవారం మాట్లాడుతూ సంఘం కాలమానిని మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఎస్టీయూ భవన్‌లో విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి మాల సంఘం నాయకులు, విశ్రాంత, ప్రస్తుత మాల ఉద్యోగులందరూ హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశంలో ఆ సంఘం కార్యదర్శి సూరం భగవాండ్లు, నాయకులు నల్ల రాజేశ్వర్, కిరణ్, కొక్కుల రమేష్, ఊషన్న, బాబన్న, అర్ష దేవిదాస్, వెంకటస్వామి, శశికాంత్, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

జై ఆదివాసీ యువశక్తి జిల్లా అధ్యక్షుడిగా బారిక్‌రావు



ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కేస్లాపూర్ గ్రామానికి చెందిన కోట్నాక్ బారిక్‌రావు జిల్లా జై ఆదివాసీ యువశక్తి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. సోమవారం జైఆదివాసీ యువ శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెస్రం ఆనంద్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారని, తనతో పాటు గుడిహత్నూర్ మండలానికి చెందిన జుగనక్ హన్మంత్‌రావు ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు బారిక్‌రావు తెలిపారు.



తహసీల్దార సంఘ కాలసూచిని అవిష్కరిస్తున్న పాలనాధికారిణి దివ్య

తహసీల్దార్ల సంఘం కాలసూచి ఆవిష్కరణ

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: తహసీల్దార్ల సంఘం నూతన దైనందిని, కాలసూచీలను సోమవారం పాలనాధికారిణి దివ్య ఆవిష్కరించారు. అంతకుముందు తహసీల్దార్లు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సహాయపాలనాధికారి డా. గోపి, తహసీల్దార్ల సంఘం రాష్ట్రకార్యదర్శి అరేటి రాజేశ్వర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వర్ణ, ప్రభాకర్, సహాధ్యక్షులు ప్రభాకర్‌స్వామి, కోశాధికారి భోజన్న, సభ్యులు రాంరెడ్డి, సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దైనందిని విడుదల

పాలనాప్రాంగణం: రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర కాలసూచిని, దైనందినిలను పాలనాధికారిణి దివ్య సోమవారం తన క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. తొలుత సంఘ నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, మధుకర్, ప్రమోద్, పవన్, అతికొద్దిన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కళాకారిణులకు నాట్యమయూరి పురస్కారాలు

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం రాత్రి శ్రీ లహరి క్లాసికల్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన నృత్య ప్రదర్శనలో జిల్లా కళాకారిణులకు నాట్యమయూరి పురస్కారాలు లభించాయి. జిల్లా కేంద్రానికి చెందిన నృత్యమాల నాట్య అకాడమీకి చెందిన 20 మంది చిన్నారులు అద్భుత నృత్య ప్రదర్శనకు పురస్కారం వచ్చిందని అకాడమీ నిర్వాహకురాలు డా. ఎం. ఏకవీర పేర్కొన్నారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, అధ్యక్షుడు సంధ్యారాణి, నటి మధులత చేతుల మీదుగా చిన్నారులు పురస్కారాలు అందుకున్నారు.



నాట్యమయూరి పురస్కారాలు అందుకున్న నృత్యమాల నాట్య అకాడమీ చిన్నారులు

పదోన్నతులు కానిస్టేబుళ్లకు నూతన సంవత్సర కానుక

● జిల్లా ఎస్పీ విష్ణు ఎస్ వారియర్

ఆదిలాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: కానిస్టేబుళ్లు పదోన్నతలు నూతన సంవత్సర కానుకగా భావించాలని జిల్లా ఎస్పీ విష్ణు ఎస్ వారియర్ అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న 40 మంది ఏఆర్ కానిస్టేబుళ్లకు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయిన సందర్భంగా తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పోలీసులకు సముచిత గౌరవాన్ని అందిస్తూ వెసులుబాట్లు కల్పిస్తుందని అందుకు తగ్గట్టుగానే పోలీసులు పనితీరు మరింత మెరుగుపడాలని సూచించారు. అనంతరం ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్‌కోసి పోలీసులు తిన్పించారు. ఏఎస్పీ మోహన్‌రెడ్డి జిల్లా ఎస్పీకి కేక్ తిన్పించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆదిలాబాద్, ఉట్నూరు డీఎస్పీలు నర్సింహారెడ్డి, వెంకటేశ్, పోలీసులు పాల్గొన్నారు.



ఎస్పీ విష్ణు ఎస్ వారియర్‌కు కేకు తిన్పిస్తున్న ఏఎస్పీ మోహన్‌రెడ్డి



పదోన్నతి పొందిన కానిస్టేబుల్‌కు బ్యాడ్జి పెడుతున్న ఎస్పీ వారియర్

అటకెక్కిన ఆశయం!

(మొదటిపేజీ తరువాయి) పత్రాలను ఆయాశాఖలకు సమర్పించినా వారి నుంచి మాత్రం స్పందన కొరవడింది. మరోవైపు అవసరమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి రెవెన్యూ శాఖాధికారులను కలిసి కేటాయించాలని విన్నవించినా కేటాయించలేదు. ఫలితంగా పెట్రోల్ బంకులు ఏర్పాటు నత్తనడకన సాగడంతో గిరిజన యువతకు ఉపాధి అందని ద్రాక్షలా మారింది.

సమస్యలివే..

◆ ఆదిలాబాద్ ఉట్నూరులో పెట్రోల్ బంకు ఏర్పాటుకు జీసీసీ అధికారులు నిర్ణయించారు. దీని కోసం ఐటీడీఏ సమీపంలో ఉన్న ఎకరం భూమిని రెండేళ్ల క్రితం గుర్తించారు. ఆ భూమిని తమకు కేటాయించాలని వారు రెవెన్యూ అధికారులను కోరారు. పరిశీలించి పత్రం అందజేయాలని ఐటీడీఏ పీఓ సైతం ఆదేశించారు. కానీ ఇప్పటికీ స్థలం కేటాయించలేదు. దీంతో ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.

◆ కుమురం భీం జిల్లాలోని తిర్యాణి మండలంలో ఏర్పాటు చేయాలని భావించిన పెట్రోల్ బంకుకు రెవెన్యూ, అగ్నిమాపక, విద్యుత్తు, ఆర్ అండ్‌బీ శాఖల నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు అందినప్పటికీ పోలీసుశాఖ నుంచి అందలేదు.

◆ మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం తాళ్లపేటలో ఏర్పాటు చేయదల్చిన పెట్రోల్‌బంకుకు స్థలం ఉన్నా ఆయా ప్రభుత్వశాఖల నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు అందలేదు.

◆ నిర్మల్ జిల్లాలో పెట్రోల్‌బంకు ఏర్పాటుకు అవసరమైన స్థలం అందుబాటులో ఉంది. పోలీసు, అగ్నిమాపక, విద్యుత్తు, ఆర్‌అండ్‌బీశాఖల నుంచి అనుమతి కూడా లభించింది. కానీ రెవెన్యూశాఖ నుంచి ధ్రువీకరణ పత్రం అందకపోవడంతో ఏర్పాటుకాలేదు.

ఐటీడీఏ పీఓ దృష్టికి తీసుకెళ్లాం..

ప్రతాప్‌రెడ్డి, జీసీసీ డీఎం

జీసీసీ ద్వారా పెట్రోల్ బంకుల ఏర్పాటు చేయడంతో గిరిజన ప్రాంతాలలోని వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందుబాటులోకి రానుంది. నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి లభిస్తుంది. బంకుల ఏర్పాటుకు అవసరమైన ఆయాశాఖల నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు, స్థలాల కేటాయింపులో జరుగుతున్న జాప్యం గురించి ఐటీడీఏ పీఓ దృష్టికి తీసుకెళ్లాం. ఆయాశాఖల నుంచి రాగానే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

వేగం తగ్గింది.. వైద్యం ఆగింది!

(మొదటిపేజీ తరువాయి) ల్యాబ్ టెక్నీషియన్లు నమూనాలు పంపిస్తుంటారు. నమూనాలపై బార్‌కోడ్ వేసి వాటన్నింటిని ప్రైవేటు కొరియర్‌లో హైదరాబాద్‌కు ఉదయం ఒక మారు, సాయంత్రం మరొకసారి పంపిస్తుంటారు. ఈ నమూనాల వివరాలన్నీ అంతర్జాలం ద్వారా ఆయా కేంద్రాలకు పంపిస్తారు. దీని ఆధారంగా హైదరాబాద్‌లోని ల్యాబ్‌ల్లో నమూనాలను పరీక్షించి ఉదయం అందిన నమూనాల ఫలితాలు సాయంత్రం, సాయంత్రం అందిన నమూనాల ఫలితాలు మరుసటి రోజు ఉదయం ఇక్కడి ల్యాబ్‌లకు పంపిస్తారు. ఈ ఫలితాల ఆధారంగా సంబంధిత వైద్యులు బాధితులకు వైద్యం అందిస్తుంటారు.

జిల్లా నుంచి రోజూ 200 నమూనాలు

వివిధ రకాల నిర్ధరణ పరీక్షల కోసం జిల్లా నుంచి రోజూ దాదాపు రెండు వందల నమూనాలు హైదరాబాద్‌కు వెళుతుంటాయి. వీటి ఫలితాలు మరుసటి రోజు ఇక్కడకు అంతర్జాలం ద్వారా అందుతాయి. ఈ ఫలితాలను బట్టి ఎటువంటి వైద్యం అందించాలో వైద్యులు నిర్ణయించి రోగులకు ఆ చికిత్సలు అందిస్తారు.

ఫలితాల్లో జాప్యంతో ఇబ్బందులు

ప్రస్తుతం జిల్లా అధికార యంత్రాంగం అంతర్జాల సేవలపై ఆంక్షలు విధించడంతో వ్యాధి నిర్ధరణ పరీక్షలు సకాలంలో అందక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది. ఇటీవల మూడు రోజుల పాటు అంతర్జాలం సేవలు పూర్తిగా నిలిపివేయటంతో ఇక్కడి ల్యాబ్‌ల వారు నిర్మల్ వెళ్లి వివరాలను పంపించాల్సి వచ్చింది. ఫలితాలు కూడా అక్కడకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం కొంత మేరకు ఆంక్షలు సరళతరం చేసినా కూడా అంతర్జాల వేగం గణనీయంగా తగ్గించి ఇస్తుండటంతో ఆశించిన స్థాయిలో సకాలంలో ఫలితాలు పొందలేకపోతున్నట్లు ల్యాబ్‌ల నిర్వాహకులు పేర్కొంటున్నారు. వ్యాధి నిర్ధరణ పరీక్షల కోసం ఒక పక్క వైద్యులు తరచూ ప్రశ్నించటం, ఇక్కడేమో ఫలితాలు సకాలంలో అంతర్జాలం ద్వారా డౌన్‌లోడ్ కాకపోవడంతో వైద్యం అందించే విధానంపై కూడా ప్రభావం ఏర్పడుతోంది.

రోగులకు ఇబ్బందులు రాకుండా చూస్తున్నాం

సూర రవి, ల్యాబ్ టెక్నీషియన్, థయిరోకేర్ ల్యాబ్



రోజూ దాదాపు 40 నుంచి 50 నమూనాలను హైదరాబాద్‌కు పంపిస్తుంటా. వీటికి సంబంధించిన ఫలితాలు రెండో రోజు అందాలి. అప్పుడే రోగికి సరైన రీతిలో వైద్యం అందించడానికి వైద్యులకు వీలవుతుంది. అంతర్జాలం ప్రస్తుతం వస్తున్నా కూడా దీని వేగం అతి తక్కువగా ఉండటంతో సకాలంలో నిర్ధరణ పరీక్షల ఫలితాలు పొందటంతో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది. అయినా కూడా రోగులకు ఇబ్బందులు ఏర్పడకుండా ఉండటానికి ప్రయత్నిస్తున్నాం. ఇటీవల మూడు రోజుల పాటు పూర్తిగా అంతర్జాలం సేవలు నిలిచిపోవడంతో నిర్మల్‌కు, పక్కనున్న మహారాష్ట్రకు వెళ్లి వివరాలను అంతర్జాలంలో పొందుపరచి, నిర్ధరణ ఫలితాలు తీసుకోవాల్సి వచ్చింది. ఏదేమైనా అంతర్జాలంపై ఆంక్షల కారణంగా ఇబ్బందులు తప్పటం లేదు.

అంతర్జాలం లేక ఇబ్బంది అవుతోంది

వినోద్, ల్యాబ్ టెక్నీషియన్



వ్యాధి నిర్ధరణకు నమూనాలను పంపించినప్పటికి అంతర్జాలం సమస్య కారణంగా సకాలంలో ఫలితాలు అందటం లేదు. దీంతో రోగులు, వైద్యుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. ప్రత్యామ్నాయంగా కొన్ని సందర్భాల్లో సమీపంలోని మహారాష్ట్రకు లేదా నిర్మల్ తదితర ప్రాంతాలకు వెళ్లి నమూనాలకు సంబంధించిన ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి వస్తోంది.

వ్యాధి నిర్ధరణ ఫలితాలు అందక ఇబ్బంది అవుతోంది

- ఫసీఉల్లాఖాన్, ఆదిలాబాద్



మా బంధువులకు చెందిన థైరాయిడ్ పరీక్షకు నమూనాను ఇచ్చాం. రెండోరోజే ఫలితాలు అందాలి. కానీ అంతర్జాల సమస్య వల్ల ఫలితాలు రావటంలో జాప్యం జరుగుతోందని ల్యాబ్ నిర్వాహకులు చెబుతున్నారు. దీంతో థైరాయిడ్ ఉందా? లేదా? అనేది తెలియకుండా పోయి వైద్యసేవలు అందించటంలో ఇబ్బంది ఏర్పడుతోంది. రెండు రోజుల క్రితం నమూనాలు ఇచ్చి ఫలితాల కోసం ఎదురు చూస్తున్నాం.

చౌకధరల దుకాణాల్లో ఈ-పాస్ విధానం

(మొదటిపేజీ తరువాయి) సరకులను 355 చౌకధర దుకాణాల ద్వారా ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు అందిస్తున్నారు. సాధారణ ఆహారభద్రత కార్డుదారులకు రూపాయి కిలో చొప్పున ఒక్కొక్కరికి నాలుగు కిలోల చొప్పున అందజేస్తుండగా... అదే అంత్యోదయ కార్డుదారులకైతే 35 కిలోలు ఇస్తున్నారు. అన్నపూర్ణ కార్డుదారులకైతే 10 కిలోలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. గతంలో ఆహారభద్రతకార్డులో ఎంతమంది ఉన్నప్పటికీ 20 కిలోల కంటే ఎక్కువ బియ్యం ఇచ్చేవారు కాదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కుటుంబంలో ఎంతమంది ఉన్నా.. ఒక్కొక్కరికి 4 కిలోలు ఇవ్వాలని నిర్ణయించి ఆమేరకు బియ్యం సరఫరా చేస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నా... బహిరంగ మార్కెట్ మామూలు బియ్యం కిలోకి రూ.20-25 ధర పలుకుతుండటంతో... కిరోసిన్ లీటరుకి రూ.21కి లభిస్తే.. బహిరంగ విపణిలో అదే లీటరు రూ.30-35 రూపాయలు పలుకుతోంది. ఇదే అదనుగా భావించిన డీలర్లు, ఇతర అక్రమదారులు బియ్యం, కిరోసిన్ వంటివి పక్కదారి పట్టిస్తూ అక్రమ దందాకు తెరలేపుతున్నారు. ఫలితంగా అసలైన లబ్ధిదారులకు ప్రయోజనం కలగపోగా ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోంది.

ఇక వేలిముద్ర తప్పనిసరి

ఇకపై వచ్చే నెలనుంచి కార్డుదారులు చౌకధరల దుకాణానికి వెళితేనే సరకులు ఇస్తారు. గతంలో వెళ్లకపోయినా.. వారి పేరిట సరుకులు తీసుకున్నట్టుగా రిజిస్టరులో నమోదు చేసుకుని వాటిని నల్లబజారుకు తరలించే అవకాశముండేది. ఇపుడు ఆ వ్యవహారానికి అడ్డుకట్ట వేస్తూ కొత్తగా ఈ-పాస్ పేరిట కొత్త విధానం అమలు చేయనున్నారు. ఈ విధానంలో ఆహారభద్రతకార్డులో నమోదైన సభ్యుల్లో ఎవరో ఒకరు వెళ్లి బయోమెట్రిక్ యంత్రంపై వేలిముద్ర వేస్తేనే సరుకులు ఇస్తారు. లేదంటే ఈ సరకును అలాగే ఉంచి మరుసటి నెలలో తీసుకునే అవకాశం కల్పిస్తారు. దీనివల్ల కార్డుదారుకు తెలియకుండా సరకుల పంపిణీ ఉండదు.

దుకాణానికో యంత్రం

ఈ-పాస్ విధానంలో వేలిముద్రలు తీసుకునేందుకు వీలుగా బయోమెట్రిక్ యంత్రాన్ని ప్రతి చౌకధరల దుకాణాలకు పంపిణీ చేస్తారు. ఆ యంత్రంలో కార్డుదారుల పూర్తి సమాచారం నిక్షిప్తమై ఉంటుంది. వారి ఆధార్ సంఖ్యతో సహా ఇతర వివరాలన్నీ నమోదై ఉంటాయి. ఆ యంత్రంలో చరవాణిలో ఉండే సిమ్‌ని వినియోగిస్తారు. ఏ రోజున ఎంత మేర సరకు పంపిణీ అయ్యింది? ఎంత మంది కార్డుదారులు సరుకును తీసుకున్నారన్నది అంతర్జాలం ద్వారా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో తమ చరవాణి ద్వారా క్షణాల్లో తెలుసుకోవచ్చు. గోదాముల నుంచి సరకు రవాణా కూడా త్వరితంగా జరుగుతుంది. సరకులు పూర్తవ్వడమే ఆలస్యం విడతలవారీగా చౌకధరల దుకాణాలకు బియ్యం, ఇతర సరకులను వెంటనే చేరవేస్తారు. అధికారుల పర్యవేక్షణ కూడా ఇప్పటంత అవసరముండదు. వారు ఇతర అక్రమ రవాణాపై దృష్టిసారించే వెసులుబాటు లభిస్తుంది.

అంతర్జాలమే పెద్ద సమస్య

జిల్లాలో అంతర్జాల సమస్య ఉంది. అన్ని గ్రామాలకు ఆ సౌకర్యం లేదు. గాదిగూడ, నార్నూర్ ప్రాంతాల్లో ఏ నెట్‌వర్క్ చేరుకోని గ్రామాలు ఉన్నాయి. అలాంటి గ్రామాల్లో ఈ-పాస్‌యంత్రాల వినియోగం కష్టసాధ్యమన్న అభిప్రాయం లేకపోలేదు. ప్రభుత్వం ఆ సమస్యను అధిగమించేలా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

ఫిబ్రవరి నుంచి అమలు

ఎం.శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి



ఈ-పాస్ విధానం జిల్లాలో ఫిబ్రవరి మాసం నుంచి పకడ్బందీగా అమలు చేస్తాం. రెండు, మూడురోజుల్లో జిల్లాకు ఈ-పాస్ యంత్రాలు రానున్నాయి. డీలర్లకు ఈనెల 17, 18 తేదీల్లో జిల్లా కేంద్రంలో కొత్తవిధానంపై శిక్షణ ఇస్తాం. కార్డుదారులు దుకాణానికి వెళ్లినపుడు వేలిముద్ర వేస్తే సరకులు ఇస్తారు. కార్డులోని సభ్యుల్లో ఎవరో ఒకరు వెళ్లినా సరిపోతుంది. ఆయా గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్యను అధిగమించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.

వేలమందికి హామీ.. ఏడాదంతా ఉపాధి



- 165 రకాల పనులతో ఆర్థిక వృద్ధి
- గ్రామాల్లో మార్పునకు అవకాశం
- ఈ సంవత్సరం కొత్త పుంతలు

మంచిర్యాల గ్రామీణం, న్యూస్‌టుడే

గ్రామాల్లో నెలకొన్న కరవు, పనులలేమి వల్ల నిరుపేదలు బతుకుపోరాటం సాగించారు. సరైన వర్షాలు లేకపోవడం, కూలీలకు పనుల కల్పనలో ఇబ్బందులు ఏర్పడడంతో అనేక మంది పొట్టకూటి కోసం అవస్థలు పడ్డారు. పట్టణీకరణ నేపథ్యంలో ఉపాధి కోసం గ్రామాల నుంచి వలసలు పెరిగిన పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధిహామీ పథకం పేదల కుటుంబాలకు ఆసరాగా నిలిచింది.

ఈ సంవత్సరం ఏకంగా 165 రకాల పనులు కల్పించి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడంతో పాటు రైతుల జీవితాల్లో వెలుగులు నింపనుంది. మరోవైపు కనీసం వంద పనిదినాల ఉపాధిని కల్పించి నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోనుంది. 2017-18లో అమలు కానున్న ముఖ్యమైన ఉపాధి పనులు, వీటిని సద్వినియోగం చేసుకోవడానికి ఉన్న అవకాశాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.



హాజీపూర్ మండలం దొనబండ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్మిస్తున్న వంటగది ఇది. 250 మంది విద్యార్థులు ఉండే ఈ పాఠశాలలో ఇప్పటి వరకు వంటగది లేదు. దీంతో ఉపాధి హామీ పథకం కింద నిర్మించాలని దరఖాస్తు చేసుకున్నారు. వెంటనే పరిశీలించిన అధికారులు రూ.2 లక్షలు మంజూరుచేశారు. పనులు ప్రారంభించి పునాది స్థాయి వరకు పనులు పూర్తిచేశారు. మిగతా నిర్మాణ పనులు పూర్తిచేయాల్సి ఉంది. గది నిర్మిస్తే ఆ పాఠశాలలో మధ్యాహ్నభోజనం వంట కష్టాలు గట్టెక్కుతాయి.



హాజీపూర్ మండలం దొనబండకు దాసరి పాపారావు అనే రైతు నాడెపు కంపోస్టు తయారీ యూనిట్‌ను నిర్మించుకున్నారు. రూ.11,200 నిధుల ఖర్చుతో ఉపాధి కూలీలతో ఈ నిర్మాణం చేశారు. ఇందులో పశువుల పేడ వేసి సేంద్రీయ ఎరువు తయారుచేస్తున్నారు.

ఉపాధి హామీ జాబ్‌కార్డులు, చేసే పనుల వివరాలివే...

- పంచాయతీలు 209
- నమోదైన జాబ్‌కార్డులు 1,22,835
- నమోదైన కూలీలు 2,52,905
- పని చేసే జాబ్‌కార్డులు 69,205
- పనిచేసే కూలీలు 1,18,935
- కల్పించిన పనిదినాలు .... 33 లక్షలు
- చేపట్టిన పనులు 58,147
- కొనసాగుతున్న పనులు 35,613
- బడ్జెట్ అంచనా విలువ .... రూ.64 కోట్లు (సుమారుగా)

చెక్‌డ్యాంల నిర్మాణాలు..




ఎగువ నుంచి దిగువ ప్రాంతాలకు వృథాగా వెళ్లే వర్షపు నీటికి అడ్డుకట్ట వేసి ఆపేలా నిర్మాణం చేస్తారు. తద్వారా ఆ నీటిని నిల్వ చేసి రైతుల పంటలకు సాగునీరు అందిస్తారు.

జిల్లాలో మంజూరైనవి	పూర్తిచేసినవి	ఖర్చుచేసిన నిధులు
: 70	: 70	: రూ.67.22 లక్షలు

చెరువుల నిర్మాణం...



చెరువులు లేని గ్రామాల్లో స్థలం గుర్తించి చిన్నపాటి చెరువులను నిర్మాణం చేసేలా చర్యలు చేపడుతారు. చెరువు నిర్మాణం పనులు ఉపాధి కూలీలే చేయాల్సి ఉంటుంది. దీనికోసం రూ.20 లక్షల మేరకు ఉపాధిహామీ ద్వారా నిధులను ఖర్చుచేసే అవకాశం ఉంది.




సేంద్రీయ వ్యవసాయాన్ని పెంచేందుకు వీలుగా ఉండే నాడెపు కంపోస్టు గుంతలను నిర్మాణం చేస్తారు. సేంద్రీయ ఎరువులతో రైతులు చక్కని దిగుబడులు సాధించొచ్చు.

- జిల్లాలో మంజూరైన కంపోస్టు గుంతలు : 4844
- పూర్తయినవి : 72
- పనులు కొనసాగుతున్నవి : 1043
- ప్రారంభం కానివి : 3730

నీటి నిల్వ గుంతలు...





- మంజూరైన గుంతలు : 3968
- పనులు కొనసాగుతున్నవి : 1152
- పనులు పూర్తయినవి : 752

ఖర్చుచేసిన నిధులు : రూ.92 (లక్షలు)

రైతుల పంట పొలాలు, ప్రభుత్వ భూములు, అటవీప్రాంతంలో వర్షం ద్వారా కురిసిన నీటిని ఒడిసి పట్టేందుకు నీటి నిల్వగుంతలను నిర్మాణం చేస్తారు. ఈ గుంతల్లో నిలిచిన నీటితో భూగర్భజలాలు పెరిగి సాగునీటికి ఇబ్బంది ఉండదు

ఇంకుడు గుంతలు..






- మంజూరైనవి : 1043
- పూర్తయినవి : 254
- ప్రారంభంకానివి : 789

నిధులు : 68.96 (రూ.లక్షలు)

భూగర్భజలాలు పెంపొందించేందుకు ఇంటింటికి ఇంకుడుగుంతల నిర్మాణాలు చేసుకోవచ్చు. వర్షం ద్వారా కురిసిన నీటితో పాటు వృథా నీటిని సంరక్షించి భూగర్భజలాలు పెరిగేలా చూసేందుకు ఉపాధి హామీ కూలీల ద్వారా ఇంకుడుగుంతలు నిర్మాణం చేస్తారు. దీని కయ్యే ఖర్చులను ఉపాధిహామీ నిధులతో కూలీలకు చెల్లిస్తారు.


సీసీ రహదారి



- మంజూరైన సీసీ రహదారులు : 530
- పనులు కొంతమేరకు పూర్తయినవి : 421
- పనులు కొనసాగుతున్నవి : 509
- ప్రారంభం కాని రహదారులు : 21

నిధులు (రూ.లక్షల్లో) : 1254.97

గ్రామాల్లోని మట్టి రహదారులను సీసీ రహదారులుగా మార్చేందుకు పనులు చేస్తున్నారు.



పాఠశాలలోని మరుగుదొడ్లు :

- మంజూరైనవి : 113
- పనులు నడుస్తున్నవి : 07
- ప్రారంభం కానివి : 106

ఖర్చు చేసిన నిధులు : రూ. 2 లక్షలు

పశువుల పాకలు :

- మంజూరైనవి : 86
- పూర్తయినవి : 08

నిధుల ఖర్చు : రూ.28,500






అన్ని మండలాల్లో శ్మశానవాటికలను నిర్మాణం చేసేందుకు అనుమతులు మంజూరుచేశారు.

- మంజూరైన శ్మశానవాటికలు : 58
- పనులు నడుస్తున్నవి : 27
- ప్రారంభం కానివి : 31

నిధులు : రూ.8.75 లక్షలు


అంగన్‌వాడీ కేంద్రాలు:



మహిళా, శిశు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అంగన్‌వాడీ భవనాలు లేని గ్రామాల్లో నూతన పక్కాభవనాలను నిర్మాణం చేసేందుకు ఉపాధి ద్వారా పనులు చేపట్టారు.

- మంజూరైన భవనాలు : 54
- పనులు నడుస్తున్నవి : 02
- ప్రారంభం కానివి : 52

పంచాయతీ భవనాలు



పంచాయతీలను బలోపేతం చేసే దిశగా పక్కాభవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఉపాధి పథకం ద్వారా పనులు చేసేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా భవనాల నిర్మాణాలు జోరుగా ప్రారంభమయ్యాయి.

- మంజూరైన భవనాలు : 37
- పనులు నడుస్తున్నవి : 26
- పూర్తయినవి : 05
- ప్రారంభంకానివి : 06

నిధులు : రూ.112.70 లక్షలు

ఇలా ముందుకెళ్లాలి..

ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి పనులు చేసుకోవాలంటే ముందుగా ఆ గ్రామ క్షేత్రసహాయకుడి సహకారంతో ఉపాధి హామీ ఏపీఓ లేదా మండలపరిషత్తు అభివృద్ధి అధికారిని సంప్రదించి పనుల కోసం దరఖాస్తులు చేసుకోవాలి. సంబంధిత అధికారులు ఆ పనులను, అక్కడి అర్హతలను పరిశీలించి ప్రతిపాదనలు తయారుచేసి అనుమతుల కోసం ఉన్నతాధికారులకు పంపిస్తారు. కేవలం 15 రోజుల్లోనే పనులను మంజూరుచేస్తారు. అనుమతులు మంజూరైన వెంటనే అదే గ్రామానికి చెందిన కూలీలతోనే పనులు ప్రారంభిస్తారు. పూర్తి చేసిన పక్షం రోజుల్లోగా కూలీలకు డబ్బులు చెల్లిస్తారు.

నీటితొట్టిల నిర్మాణాలు...



- మంజూరైనవి : 56
- పారంభం కానివి : 52
- పూర్తయినవి : 04

నిధులు : 51.62

గ్రామాల్లో పశువులు, గొర్రెలు, మేకల తాగునీటి అవసరాలు తీర్చేందుకు నీటితొట్టిల నిర్మాణం చేపట్టనున్నారు. పశువులకు సమృద్ధిగా శుద్ధమైన తాగునీరందించడం నీటితొట్టిల ప్రత్యేకత. దీనికోసం రూ.21,743 చెల్లిస్తారు. ఉపాధి పథకం కూలీలతోనే నిర్మాణం చేస్తారు.

మొక్కల పెంపకం



ఉపాధి పథకం ద్వారా టేకు మొక్కల పెంపకం (బండ్‌ప్లాంటేషన్) పనులు చేస్తున్నారు.




- మంజూరైనవి : 3600 మందికి
- కొనసాగుతున్నవి : 3099

నిధులు:రూ.1544.22 లక్షలు

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించేందుకు వంట గదుల నిర్మాణాలు చేపట్టారు.

ఖర్చుచేసిన నిధులు (రూ.లక్షల్లో) : 32



- మంజూరైన వంటగదులు : 353
- కొనసాగుతున్న పనులు : 121
- ప్రారంభం కానివి : 232



కోళ్ల ఫారాలు

- మంజూరైనవి : 12
- పూర్తయినవి : 01
- ప్రారంభం కానివి : 11


ఖర్చయిన నిధులు : 20వేలు

మేకల కొట్టాలు

- మంజూరైనవి : 61
- పూర్తయినవి : 04
- ప్రారంభంకానివి : 57

ఖర్చయిన నిధులు : 35 వేలు

పనుల సమాచారం.. యాప్‌తో సాకారం



ఉపాధి హామీ పనుల వివరాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం మొబైల్ యాప్‌ను రూపొందించింది. దీని పేరు 'జన్ మన్‌రేగా'. దీన్ని ప్లేస్టోర్ నుంచి ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఈ యాప్‌లో ఉపాధిహామీకి చెందిన ఆస్తులు, కూలీలు, పనులు తదితర అన్ని వివరాలు పొందుపర్చారు.



హత్యలు ఆగాలి.. అబలకు అండగా నిలవాలి

- ఆగని నేరాలు
- నిత్యం రహదారి ప్రమాదాలు
- పోలీసులు.. ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలి

కొత్త జిల్లాల పునర్విభజన తర్వాత ఏర్పడిన రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల సంఖ్య పెరుగుతోంది. ప్రధాన కేసుల నమోదులో తేడా లేకున్నా ఆస్తి తగాదాలు, కక్షలు, మహిళలపై వేధింపుల కేసులు దినదినం పెరుగుతూనే ఉన్నాయి. దొంగతనాలు తగ్గినా, కేసుల ఛేదనలో అధికారులు పూర్తిస్థాయిలో విజయవంతం కాలేకపోతున్నారు. ఉమ్మడిజిల్లాలో నేరాల చరిత కలిగిన మంచిర్యాల గతేడాది నేరాల నమోదులోనూ మొదటి స్థానంలోనే నిలిచింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టి అందరూ సంతోషంగా ఉండడానికి అటు ప్రజలు, ఇటు పోలీసులు చేపట్టాల్సిన చర్యలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..



మంచిర్యాలనేరవిభాగం, న్యూస్‌టుడే


గతేడాది (2017) వివిధ కారణాల వల్ల నేరాలకు పాల్పడినవారిపై 2,506 కేసులు నమోదయ్యాయి. సింగరేణి కార్మిక ప్రాంతమైన జిల్లాలో హత్యలు, రోడ్డుప్రమాదాలు, దొంగతనాలు, మహిళలపై వేధింపులు, భూ వివాదాలపై నమోదవుతున్న కేసులే అధికం. షీ, టాస్క్‌ఫోర్స్ బృందాల ద్వారా పలు అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. నేరాలకు తగినట్లుగా సిబ్బంది లేమి తీవ్ర సమస్యగా చేరింది. జిల్లాలో మహిళ నేరాలను అదుపులోకి తీసుకురావడంతో పాటు రోడ్డుప్రమాదాల నివారణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. పలు పోలీస్‌స్టేషన్లలో పోస్టింగ్‌ల కోసం పోటీ పడుతున్న అధికారులు ఆయా ప్రాంతాలలో నేరాలపాటు అక్రమాలను అదుపు చేయడంలో శ్రద్ధ చూపటం లేదు.

ప్రమాదాలకు పాడాలి చరమగీతం..



ఇందారం వద్ద లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు


రహదారి ప్రమాదాల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. మంచిర్యాల నుంచి బెల్లంపల్లి మార్గం, లక్సెట్టిపేట, ఇందారం, రామకృష్ణాపూర్ ప్రాంతాల్లో రోడ్డుప్రమాదాల సంఖ్య విపరీతంగా పెరుగుతూ వస్తోంది. ప్రమాదాల నివారణకు పోలీసులు గతేడాది డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా 2,476 కేసులు నమోదు చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి.



- జరిగిన ప్రమాదాలు 321
- మృత్యువాత పడినవారు 125
- గాయపడ్డవారు 296

క్షణికావేశాలు, కక్ష సాధింపులు





లక్సెట్టిపేటలో హత్యకు గురైన చంద్రమౌళి

క్షణికావేశాలు, కక్షసాధింపులకు కోల్‌బెల్ట్ ప్రాంతం పేరు పడిపోయింది. పలు హత్యల ఘటనలు జిల్లాలో సంచలనం కలిగించాయి. మంచిర్యాల పట్టణంలో ఆస్తి తగాదాల విషయంలో పినతల్లితో పాటు తమ్ముడిని హత్య చేసిన సంఘటన, పాతకక్షలతో లక్సెట్టిపేటలో చంద్రమౌళి అనే యువకుడిని అదే ప్రాంతానికి చెందిన ముగ్గురు అతి కిరాతకంగా తల్వార్‌తో హత్య చేశారు. మంచిర్యాలలో వివాహేతర సంబంధం అనుమానంతో భార్యను చంపిన కేసులో భర్త అనిల్ కటకటాలపాలయ్యాడు.



మంచిర్యాలలోని అశోక్‌రోడ్‌లో చింటును హత్య కేసులో నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు

జరిగిన దొంగతనాలు 525

అపహరణకు గురైన సొత్తు రూ. 1,59,68,151

స్వాధీనం చేసుకున్న మొత్తం రూ. 63,50,403



మంచిర్యాలలో దొంగతనం కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ఆగని దొంగతనాలు..

జిల్లాలో అత్యంత సమస్యగా మారిన దొంగతనాలను నివారించడంలో పోలీసులు విఫలమయ్యారు. పట్టపగలు, రాత్రి అని తేడా లేకుండా దొంగలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తమ చేతులకు పనిచెప్పి లక్షల విలువైన సొత్తును అపహరించుకుపోతున్నారు. నిఘా కెమెరాలు, బందోబస్తు, రాత్రి గస్తీలు మరింత పెంచి దొంగతనాలను నివారించితే ప్రజల్లో పోలీసులపై పూర్తిస్థాయిలో నమ్మకం కలిగే వీలు ఉంది.

మహిళలపై వేధింపులు





ఆత్మహత్యకు పాల్పడిన విద్యుల్లత మృతదేహం

జిల్లాలో అత్యంత విషాదకరమైన సంఘటనలు తరచూ మహిళలపై జరుగుతున్న వేధింపులే. గతంలో పోలీస్తే కేసుల నమోదుల సంఖ్య తగ్గినా ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలు తీవ్ర విషాదాన్ని నింపాయి. ముఖ్యంగా ప్రేమ వివాహం చేసుకోవటం కొద్దికాలం తర్వాత ఆర్థిక సంబంధిత సమస్యలు తలెత్తి భార్యాభర్తల మధ్య తీవ్ర విభేదాలతో పోలీసులను ఆశ్రయించడం షరామాములుగా మారింది. షీ బృందాలతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

- వరకట్నపు హత్యలు 4
- వరకట్నపు చావులు 7
- ఆత్మహత్యలు 9
- వరకట్నపు వేధింపు కేసులు 251
- అత్యాచారాలు 32
- అపహరణలు 11
- మహిళలకు సంబంధించిన ఇతర కేసులు 152

అక్రమాలకు అడ్డుకట్ట

అక్రమాలను నిరోధించడానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన టాస్క్‌ఫోర్స్, క్రైం బ్రాంచ్ బృందాల పనితీరు మెరుగుపడింది. ముఖ్యంగా నిషేధిత గుట్కా, కల్తీ నిత్యావసర వస్తువులు, నాటుసారా, గంజాయి వంటి అమ్మకాలను అరికట్టడంలో పోలీసులు సఫలీకృతులయ్యారు. పట్టణంతో పాటు మండల కేంద్రాల్లో నిర్బంధ తనిఖీలు, నిత్యం వాహనాల తనిఖీల ద్వారా అనుమతి లేని 771 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



గుట్కా నిల్వలను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

జిల్లాలో 2017లో నమోదైన ముఖ్యమైన కేసుల వివరాలు

- హత్యలు 18
- మోసపూరితం 209
- హత్యాయత్నం 38
- డ్రంక్ అండ్ డ్రైవ్ 2425
- బహిరంగ ధూమపానం 2476

సిబ్బంది లేమే ప్రధాన సమస్య..

- రామగుండం కమిషనరేట్ పరిధిలో కీలకమైన మంచిర్యాల పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో గతేడాది 634 కేసులు నమోదయ్యాయి. ఒక స్టేషన్‌లో ఈ స్థాయిలో కేసులు నమోదవడం ఉమ్మడిజిల్లాలోనే మొదటిసారి.
- మంచిర్యాల పట్టణంలో రెండో పోలీస్‌స్టేషన్‌తో పాటు ట్రాఫిక్‌కు ప్రత్యేకంగా స్టేషన్ ఏర్పాటు చేయాలి. రింగ్‌రోడ్డు సౌకర్యం లేకపోవడంతో భారీ వాహనాలు పట్టణంలోని రహదారుల వెంబడే వెళ్తుండటంతో ప్రమాదాల పరంపర కొనసాగుతోంది. రోడ్డు విస్తరణ, వాహనాల తరలింపు మళ్లిస్తే ప్రమాదాలను నివారించవచ్చు.
- పట్టణంలో ఎస్‌హెచ్‌ఓతో పాటు ఇద్దరు ఎస్సైలు, నలుగురు ఏఎస్సైలు, ఆరుగురు హెడ్ కానిస్టేబుళ్లు, 24 మంది కానిస్టేబుళ్లు ఉన్నప్పటికి కోర్టు, గన్‌మెన్లు, రైటర్లు ఇతరాత్ర పనుల కోసం సిబ్బందిని కేటాయించడంతో కేసుల పరిశోధనకు ఆటంకం ఎదురవుతోంది.
- దక్షిణ మధ్య రైల్వేమార్గం ఉండటంతో పాటు శివారు ప్రాంతాలు వేగంగా విస్తరిస్తున్నందున పోలీసుల సంఖ్య పెంచాలి.

నేరాల అదుపునకు కృషి

- డీసీపీ వేణుగోపాల్‌రావు



నేరాలను అదుపు చేస్తూ శాంతిభద్రతలను పరిరక్షించడానికి నిరంతరం కృషి చేస్తున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉన్నాం. సాంకేతిక పరంగా నేరాలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన నైపుణ్యంతో ముందుకు వెళుతున్నాం. ప్రజలతో సత్సంబంధాలు మరింత మెరుగుపరుచుకుంటాం. పోలీసులకు ప్రజలు మరింత సహకరిస్తే నేరాలను తగ్గించేందుకు మార్గం సులువుగా ఉంటుంది.

సేవా కేంద్రం.. ఆదాయ మార్గం

- నిరుద్యోగ యువతకు అవకాశం
- బ్యాంకుల్లో ఖతాదారులకూ తప్పిన బారులు

చెన్నూరు, న్యూస్‌టుడే

ప్రభుత్వ సంక్షేమ పథకాలను బ్యాంకుతో అనుసంధానించడంతో ప్రతి ఒక్కరికీ ఖాతా తప్పనిసరిగా మారింది. పథకాల అమలులో పారదర్శకత కోసం ప్రతి పైసా నేరుగా లబ్ధిదారులకే అందేలా ఏర్పాటు చేశారు. చెల్లింపు ఏదైనా ఆన్‌లైన్ విధానంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకే చేరుతోంది. ఫలితంగా బ్యాంకు సేవలు ప్రతి ఒక్కరికీ అనివార్యమయ్యాయి. ఈ పరిస్థితుల్లో ఖతాదారులకు చేయూతనందించడానికి బ్యాంకులు ఏర్పాటు చేసిన సేవా కేంద్రాలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఈ కేంద్రాలు అందిస్తున్న సేవలపై న్యూస్‌టుడే కథనం..

బ్యాంకు సేవలు ప్రజల వద్దకే వచ్చాయి. అంతర్జాల సేవలతో ఎక్కడికక్కడే ఖాతాదారులకు అవసరమైన లావాదేవీలు చక్కబెడుతున్నారు. ఈ సేవ కేంద్రాల్లో శూన్య నగదు(జీరో బ్యాలెన్స్)తో కొత్తగా ఖాతాలు తెరచుకోవడం, ఆధార్ అనుసంధానంతో బయోమెట్రిక్ విధానం ద్వారా నగదు ఉపసంహరణకు అవకాశం ఉంది. ఒక్కో ఖాతాదారుడు ఒక రోజులో రూ.10 వేల వరకు ఉపసంహరించుకోవడానికి, రూ.20 వేల పరిమితి వరకు జమ చేసుకోవడానికి అవకాశం ఉంది. ఫలితంగా బ్యాంకులపై పని భారం తగ్గింది.

వివిధ బ్యాంకులు ఏర్పాటు చేసిన కేంద్రాలు

బ్యాంకులు	సేవా కేంద్రాలు
ఎస్‌బీఐ	32
ఆంధ్రాబ్యాంకు	28
తెలంగాణ గ్రామీణ బ్యాంకు	16

సేవా భావం.. ఉపాధి మార్గం

బ్యాంకు సేవా కేంద్రాల వల్ల పలువురికి ఉపాధి దొరుకుతోంది. కంప్యూటర్, ల్యాప్‌టాప్, అంతర్జాలం, బయోమెట్రిక్ పరికరం వంటి పెట్టుబడితో సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారికి ఈ ఉపాధి అవకాశాలు కలిసి వచ్చాయి. ఖాతాదారులకు సేవలందిస్తూ ప్రతిఫలం పొందుతున్నారు. సేవల ద్వారా వీరికి సేవా రుసుములు లభిస్తున్నాయి.



బ్యాంకు సేవా కేంద్రాలపై అవగాహన లేకపోవడంతో ఖాతాదారులు తమ నగదు లావాదేవీలను నిర్వహించుకునేందుకు ఇలా బ్యాంకుల ముందు బారులు తీరుతున్నారు. చెన్నూరు ఎస్‌బీఐ ముందు ప్రతి రోజూ ఈ పరిస్థితి ఉంటుంది.



చెన్నూరులోని తహసీల్దారు కార్యాలయం ఎదురుగా భారతీయ స్టేట్ బ్యాంకు వారు ఖాతాదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సేవా కేంద్రమిది. ఉదయం 8 రాత్రి 8 గంటల వరకు ఈ కేంద్రంలో ఖాతాదారులు నగదు లావాదేవీలు చేసుకోవచ్చు. బ్యాంకుల సెలవు దినాల్లో సైతం ఇక్కడ నగదు ఉపసంహరణ, జమ తదితర బ్యాంకు సేవలు పొందవచ్చు.



శ్యామల అనే మహిళ చెన్నూరులో ఎస్‌బీఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అదనపు ఆదాయం కోసం ఇందులోనే జిరాక్సు యంత్రాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. ఈ కేంద్రం ద్వారా బ్యాంకు ఖాతాదారులంతా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు.

బారులు తీరే ఇబ్బందులు తప్పాయి



పోచన్న, ఖాతాదారు, చెన్నూరు

బ్యాంకుల్లో లావాదేవీల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. దీంతో వ్యయ, ప్రయాసలు తప్పేవి కావు. ఇప్పుడు ప్రతినిధుల ద్వారా బ్యాంకు సేవలు గ్రామాల్లోనే అందించడం వల్ల ఆ ఇబ్బందులు తీరాయి. అనుకూలమైన సమయంలో బ్యాంకు సెలవు దినాల్లో కూడా సంబంధం లేకుండా బ్యాంకింగ్ సేవలు పొందగలుగుతున్నాం.

భద్రతతో కూడిన లావాదేవీలు



రవికిరణ్‌రెడ్డి, ఎస్‌బీఐ సేవా కేంద్ర నిర్వాహకుడు

ఖాతాదారుల సేవా కేంద్రం ద్వారా బయోమెట్రిక్ విధానంలో లావాదేవీలు అత్యంత భద్రతతో కూడినవి. ఆధార్‌తో అనుసంధానమైన వారికి ఈ సేవలు లభిస్తాయి. బ్యాంకు సెలవు దినాల్లో ఇతర సందర్భాల్లోనూ మెరుగైన సేవలందించడానికి ఓవర్‌డ్రాఫ్టు సౌకర్యం కల్పించాలి. స్థిరత్వంతో కూడిన ఆదాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి.



గూడెం ఎత్తిపోతల వద్ద గోదావరి

రాయపట్నం వంతెన వద్ద నిండు కుండలా నది

అందాలకు నెలవు.. సిరుల కల్పతరువు

జీవనది గోదావరి ప్రకృతి అందాలకు నెలవుగా ఈ ప్రాంత వాసుల పాలిట సిరులు కురిపించే కల్పతరువు మారింది. జలాశయం రూపంలో గోదారమ్మను ఒడిసి పట్టడంతో ఎల్లంపల్లి నుంచి ధర్మపురి వరకు మూడు కాలాలు నిండుకుండలా ఉంటూ అటు రైతులు, ఇటు కుల వృత్తులకు అండగా నిలుస్తోంది. వర్షాభావ పరిస్థితుల్లో సాగునీరు అందే అవకాశాలు లేక రబీలో వరి సాగు నామమాత్రంగా ఉన్నా లక్సెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండలాల్లోని 20 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తూ వరప్రదాయినిగా మారింది. **-న్యూస్‌టుడే, లక్సెట్టిపేట**

వచ్చే నెలలో కుప్టి ప్రాజెక్టు పనులు ప్రారంభం


కుప్టిలో హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నేరడిగొండ: వచ్చే నెలలో కుప్టి ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతాయని బోథ్ ఎమ్మెల్యే రాఠోడ్ బాపురావు అన్నారు. సోమవారం ఆయన నేరడిగొండ మండలంలో పర్యటించారు. కుప్టి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కొయ్యాడి గంగయ్య నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటు చేసిన తేనేటివిందు కార్యక్రమానికి హాజరయ్యారు. ఇలాంటి కార్యక్రమాలతో ఐక్యతాభావం పెరుగుతుందన్నారు. గ్రామంలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించారు. కుప్టి ప్రయాణ ప్రాంగణంలో శుద్ధ జలసౌకర్యాన్ని ఏర్పాటు చేసిన గంగయ్యను అభినందించారు. సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని సూచించారు. అనంతరం వడూర్ గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి నష్టపోయిన నాలుగు కుటుంబాలను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ.3200, బియ్యం, వస్తుసామగ్రిని ఎమ్మెల్యే అందజేశారు. ప్రభుత్వపరంగా ఆ కుటుంబాలను ఆదుకుంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు దావుల భోజన్న, తహసీల్దార్ కూనల గంగాధర్, మండల ఉపాధ్యక్షుడు ఆత్రం లక్ష్మణ్, మండల రైతు సమన్వయ సమితి సమన్వయకర్త గడ్డం భీంరెడ్డి, కుమారి పీఏసీఎస్ ఛైర్మన్ శివారెడ్డి, సర్పంచులు మండల రమేష్, ఆడె పర్శురాం, వడూర్ ఎంపీటీసీ సభ్యుడు ఉప్పు పోశెట్టి, నాయకులు, కుంట కిరణ్‌కుమార్‌రెడ్డి, తిత్రె నారాయణ్‌సింగ్, రాఠోడ్ సజన్, నరసాని మహేందర్‌రెడ్డి, జూల లింగన్న, మద్దెల నారాయణ, గాడె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర పర్యటనకు వెళ్లిన పాఠశాల విద్యార్థులు

ఆదిలాబాద్ గ్రామీణం: మండలంలోని చాంద(టి) ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనకు వెళ్లారు. హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియం, జూపార్కు, గోల్కొండ, బిర్లా సైన్స్ మ్యూజియం, ఉస్మానియా విశ్వ విద్యాలయం, బుద్ధ విగ్రహం, యాదగిరి గుట్ట, బిర్లామందిర్‌ను 60 మంది విద్యార్థులు రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో ఉండి వీక్షించారు. ఉస్మానియాలోని కెమిస్ట్రీ ప్రయోగశాలలో డా.ఎం.విఠల్‌తో పాటు మరో ముగ్గురు ఆచార్యులు చేసిన ప్రయోగాలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. అంతేకాకుండా ఆర్ట్స్ కళాశాలలో ఉన్న అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ పర్యటన ద్వారా విహారంతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకున్నట్లు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పర్యటనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, సురేష్‌జోషి, వనజ, స్వామి, భాస్కర్, మధుకర్, తదితరులు ఉన్నారు.


ఉస్మానియా విశ్వ విద్యాలయాన్ని సందర్శించిన చాంద(టి) పాఠశాల విద్యార్థులు

అందరికీ రుచికర భోజనం

కస్తూర్బా విద్యార్థులకు కానుక ★ మటన్, స్వీట్లు, నెయ్యితో కూడిన నూతన పట్టిక ప్రారంభం


బోథ్‌లోని కస్తూర్బా గాంధీ పాఠశాల

బోథ్, న్యూస్‌టుడే:

ఒకే వయసు బాలబాలికలందరికీ ఇక నుంచి ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో ఒకే రకమైన ఆహారం లభించనుంది. వేర్వేరు భోజన పట్టికలతో ఉన్న పాఠశాలలు ఒకే రకమైన మెనూను అమలు పరచాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో కస్తూర్బా పాఠశాలల్లో సైతం విద్యార్థినులకు పౌష్టిక ఆహారం అందనుంది. ఈ నెల 1వ తేదీ నుంచి విద్యాశాఖ కస్తూర్బాల్లో నూతన పట్టిక ప్రకారం భోజనం అందజేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..


పాఠశాలలోని ఏర్పాటు చేసిన పట్టిక

జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యనభ్యసిస్తున్న బాలికలకు ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా ఈ నెల 1 నుంచి మరింత రుచికరమైన, పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని విద్యాశాఖ అందజేస్తోంది. నూతన సంవత్సర వేళ అమలవుతున్న ఈ విధానం జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఆనందం పంచుతోంది. విద్యాలయాలు ఏర్పాటైన నాటి నుంచి ఒకే రకమైన మెనూ అమలు చేస్తున్నారు. దీంతో కొంతమేరకు విద్యార్థినులకు సరిపడా పౌష్టికాహారం అందడం లేదు. మరోవైపు కొత్తగా ఏర్పాటవుతున్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అమలు చేస్తున్న మెనూతో పోలిస్తే కస్తూర్బాల బాలికలకు అమలు చేస్తున్న మెనూ తక్కువ స్థాయిలో నిలుస్తోంది. ఈ పాఠశాలల్లో పేద, మధ్య తరగతికి చెందిన బాలికలే ఎక్కువగా ఉండడంతో వారికి అమలు చేస్తున్న మెనూను మరింత మారుస్తూ పౌష్టికాహారాన్ని అందించేలా రాష్ట్ర విద్యాశాఖ ముందుకొచ్చి కొత్త రకం మెనూను సోమవారం నుంచి అమలు చేస్తున్నారు. దీంతో జిల్లాలోని కేజీబీవీల్లో ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న 2975 మంది విద్యార్థినులకు ప్రయోజనకరంగా నిలుస్తోంది.

జిల్లాలోని కస్తూర్బా గాంధీ పాఠశాలల వివరాలు

పాఠశాలలు	విద్యార్థుల సంఖ్య
17	2975

మటన్, చికెన్, మిఠాయిలు, నెయ్యితో కూడిన పట్టిక

ఇది వరకు కేజీబీవీల విద్యార్థినులకు అమలు చేస్తున్న మెనూలో పెను మార్పులను చేస్తూ కొత్త రకం ఆహార పదార్థాలను చేర్చారు. నాన్‌వెజ్ కింద చికెన్, మిఠాయిల విభాగంలో సేమియా మినహా విద్యార్థినులకు మటన్, పలు రకాల స్వీట్లు ఇందులో పెట్టేందుకు పట్టికలో ఇప్పటి వరకు లేవు. అయితే గురుకులాలు, ఆదర్శ పాఠశాలల్లో అమలవుతున్న పట్టిక మాదిరిగా కస్తూర్బాల్లోనూ అమలు చేయాలన్న ఆలోచనతో వాటిని సోమవారం నుంచి అమలు చేస్తున్నారు. వారానికి నాలుగు సార్లు చికెన్‌తో పాటు అదనంగా రెండు వారాల పాటు మటన్‌ను బాలికలకు అందించనున్నారు. నాలుగు రోజులు గుడ్డు, ఆరు రోజులు పండ్లను అందిస్తున్నారు. అల్పాహారంలో బియ్యంతో కూడిన వాటిని తొలగిస్తూ కొత్తవి ఇస్తున్నారు. కిచిడికి బదులు ఇడ్లీ, బగారా రైస్‌కు బదులు గోధుమ రవ్వ ఉప్మా, ఆదివారం అల్పాహారంగా అందించే అన్నం బదులు బగారా రైస్, సేమియాకు బదులు గులాబ్‌జాం, సేమియా, రవ్వకేసరి, ఫ్రూట్‌సలాడ్‌లు నాలుగు వారాలు అందించేలా కొత్త పట్టిక అమలు చేస్తున్నారు. కొత్తగా ఒక్క ఆదివారం మినహా మిగిలిన అన్ని రోజుల్లో బాలికలకు ఆహారంలో అదనంగా నెయ్యిని అందిస్తున్నారు. బాలికల్లో మెదడు చురుకుదనంగా పనిచేయడంతో పాటు వారిలో జ్ఞాపకశక్తిని వృద్ధి పర్చేందుకు నిత్యం ఇవ్వనున్నారు. నూతన పట్టిక అమలుతో జిల్లాలోని 17 కేజీబీవీల్లోని బాలికలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో బాలికలు చదువులో మరింత ముందుకు సాగడంతో పాటు కేజీబీవీలకు మిగిలిన రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలల కంటే ఆదరణ పెరగనుంది.

విద్యార్థులకు పుష్టికర భోజనం అందిస్తాం



- స్వప్న, కస్తూర్బాగాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి, బోథ్

విద్యాశాఖ నూతనంగా ప్రవేశపెట్టిన భోజన పట్టిక ప్రకారం విద్యార్థులకు పుష్టికర భోజనం అందజేస్తాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యార్థులకు అన్ని రకాల పౌష్టికాహారాలతో కూడిన భోజనం పెడతాం.

ఎంతో ఆనందంగా ఉంది



- రాఠోడ్ అఖిల, 9వ తరగతి, కేజీబీవీ విద్యార్థి, బోథ్

రెసిడెన్షియల్ పాఠశాలల్లో అమలవుతున్న పట్టికను కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో అమలు చేయడం ఎంతో ఆనందంగా ఉంది. మటన్‌తో పాటు నెయ్యి, స్వీట్లు పట్టికలో చేర్చడం చాలా సంతోషంగా ఉంది.

నూతన పట్టికను ప్రారంభించాం

- రవికాంత్‌రావు, జిల్లా విద్యాధికారి

రెసిడెన్షియల్, గురుకులాలతో పాటు జనవరి 1వ తేది నుంచి కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో సైతం పౌష్టికాహారాలతో కూడిన నూతన పట్టికను ప్రారంభించారు. విద్యార్థులకు మటన్, చికెన్‌తో పాటు మిఠాయిలు, నెయ్యితో కూడిన భోజనం అందిస్తున్నాం. ఒకే వయసు బాలబాలికలందరికీ ఒకే రకమైన భోజనం అందించాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పట్టికను పక్కంధీగా అమలు చేయడానిక చర్యలు తీసుకుంటున్నాం.

ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి

మంత్రి జోగు రామన్న ఆకాంక్ష ★ కేక్ కోసి నూతన సంవత్సర వేడుకలు

శాంతినగర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి జోగు రామన్న ఆకాంక్షించారు. సోమవారం నూతన సంవత్సర ఆరంభం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లోని ఆయన నివాసగృహంలో తెరాస నాయకులతో కలిసి కేక్ కోసి సంబరాలు చేశారు. అనంతరం మంత్రికి తెరాస నాయకులు కేక్ తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో మొదటిస్థానంలో నిలిపారన్నారు. ప్రజాసంక్షేమాన్ని కాంక్షించి పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిండునూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందుకొని ఆర్థికంగా ఎదుగుతూ బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం తన మనవడుకి మిఠాయిలు తినిపించి హర్షాన్ని వ్యక్తం చేశారు.


తెరాస నేతలతో కలిసి కేక్ కోస్తున్న మంత్రి జోగురామన్న

మంత్రికి శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన మంత్రి జోగు రామన్నకు తెరాస, వివిధ కుల, ఉద్యోగ సంఘాల నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు శుభాకాంక్షలు తెల్పిన వారిలో డీఎస్పీ నర్సింహారెడ్డి, జైనథ్ మండల మాజీ ఎంపీపీ లోకండ రమేష్, ఉద్యోగ సంఘాల నాయకులు సంద అశోక్, భాగ్యలక్ష్మి, నవీన్, తిరుమల్‌రెడ్డి, తెరాస నాయకులు సాజిదొద్దీన్, బండారిసతీష్, అందెశ్రీదేవి, సత్యనారాయణ, వెనగంటి ప్రకాష్, అశోక్‌స్వామి, జహీర్ రంజాని, ఖయ్యూం, తమ్మలచందు, చాకటికిరణ్, బుట్టి శివకుమార్, మాల కులసంఘం నాయకులు మెట్టు ప్రహ్లాద్, సూరం భగవాండ్లు, అల్లూరి భూమన్న, శశికాంత్, జైనథ్ మండల తెరాస నాయకులు తల్లెల చంద్రయ్య, లింగారెడ్డి, అడప తిరుపతి, అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


తన మనుమడికి మిఠాయిలు తినిపిస్తున్న మంత్రి


మంత్రి జోగురామన్న పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెల్పుతున్న డీఎస్పీ నర్సింహారెడ్డి

పాలనాధికారిణికి శుభాకాంక్షల వెల్లువ

క్యాంపు కార్యాలయంలో సందడి


పాలనాధికారిణి దివ్యకు పుష్పగుచ్ఛం ఇస్తున్న జేసీ కృష్ణారెడ్డి

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: పాలనాధికారిణి దివ్య క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర సందడి కనిపించింది. ఆమెను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు బారులు తీరారు. పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపిన వారిలో సంయుక్త పాలనాధికారి కె.కృష్ణారెడ్డి, జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి, డీఆర్‌డీవో రాజేశ్వర్ రాఠోడ్, ఆర్డీవో సూర్యనారాయణ, వ్యవసాయాధికారిణి ఆశాకుమారి, అబ్కారీ అధికారిణి రాజ్యలక్ష్మి, మహిళా, శిశు సంక్షేమాధికారిణి మిల్కా, జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ అధికారి భీంకుమార్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా ఉద్యోగ సంఘాల నాయకులు అశోక్, నవీన్, భాగ్యలక్ష్మి, తిరుమల్‌రెడ్డి, మహమూద్‌లతో పాటు రాజకీయ పక్షాల నుంచి వీపీపీ ప్రధానకార్యదర్శి గండ్రత్ సుజాత, తెరాస నాయకులు సాజిద్‌ఖాన్, జంగిలి ప్రశాంత్, అశోక్, చందనర్సింగ్, సీపీఐ జిల్లాకార్యదర్శి ముడుపు ప్రభాకర్ తదితరులు పాలనాధికారిణి కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.


పాలనాధికారిణికి పుష్పగుచ్ఛం అందిస్తున్న అబ్కారీ అధికారిణి రాజ్యలక్ష్మి

పాలనాధికారిని కలిసిన దివ్యాంగులు

శాంతినగర్: జిల్లా పాలనాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దివ్యను దివ్యాంగులు కలిసారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులు ఆమెను గౌరవపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తమకు ప్రభుత్వ సంక్షేమఫలాలు అందేలా చూసి తమ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని విన్నవించారు. పాలనాధికారిని కలిసిన వారిలో దివ్యాంగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అడప నారాయణ, ముఖీంజాని, ఉపాధ్యక్షుడు సి.మహేందర్‌రెడ్డి, కోశాధికారి మురళీధర్, దివ్యాంగ సంక్షేమ సంఘం నాయకులు ఆకుల సునీల్, కె.కిష్టన్నలు ఉన్నారు.


పాలనాధికారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెల్పుతున్న దివ్యాంగులు

సేంద్రీయ 'ఫలవంతం'..!!

- నాడు బీడు భూమి నేడు పండ్ల తోట
- ఆదర్శం దేవరాజ్‌పటేల్ సాగు విధానం



వ్యవసాయ క్షేత్రంలో విరగ కాసిన తెలంగాణ యాపిల్‌ను చూపుతున్న రైతు దేవ్‌రాజ్

కుభీరు, న్యూస్‌టుడే

ఒకప్పుడు అది రాళ్లూ రప్పల భూమి. ఎగుడు దిగుడుగా ఉన్న నేల. సాగుకు పనికి రాదని వదిలేసిన చేను. ఇప్పుడది చూడచక్కని వ్యవసాయ క్షేత్రం. పలు రకాల పండ్ల మొక్కలకు నిలయం. ప్రత్యక్షంగా చూస్తే పట్టుదల ఉంటే రాళ్లల్లోనూ రతనాలు పండించొచ్చని కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. పండ్ల తోటల పెంపకం..సేంద్రీయ సాగులో ఆదర్శంగా నిలుస్తున్న కుభీరు మండలం సిర్పెల్లి గ్రామానికి చెందిన రైతు దేవరాజ్ పటేల్ విజయగాథపై 'న్యూస్‌టుడే' కథనం..

సిర్పెల్లి శివారులో పాలజ్‌కు వెళ్లె దారిలో జాదవ్ దేవ్‌రాజ్‌పటేల్‌కు వ్యవసాయ క్షేత్రం ఉంది. ఆయన చిన్నప్పుడే చదువుకునేందుకు మహారాష్ట్రలోని పుణెకు వెళ్లారు. అక్కడే స్థిరపడి వ్యాపారం చేస్తున్నారు. వ్యవసాయం అంటే ఆయనకు ఇష్టం. తమకున్న బీడు భూమిని సాగులోకి తీసుకరావాలనే ఆలోచన కలిగింది. రెండేళ్ల క్రితం ఆ భూమిని చదును చేయించారు. అందరిలా సంప్రదాయ పంటలు వేస్తే పెద్దగా ప్రయోజనం ఉండదనుకున్నారు. పండ్ల తోటలను సేంద్రీయ ఎరువులతో సాగు చేయాలనుకున్నారు. మిత్రులతో కలిసి పలుసార్లు విదేశాలకు వెళ్లిన సందర్భాల్లో అక్కడి సాగు విధానం, పండ్ల తోటల పెంపకంపై అవగాహన తెచ్చుకున్నారు. సొంతూరులో ఆచరణలో పెట్టారు. ఫలితంగా ఒకప్పుడు కళావిహీనంగా ఉన్న వారి క్షేత్రం ఇప్పుడు తెలంగాణ యాపిల్, సీతాఫలం, బాదాం, కాజు, జామ, నిమ్మ, దానిమ్మ, సపోట, మామిడి, చెర్రి, రాంఫలం, మోసంబి వంటి 20 రకాలకు పైగా పండ్ల మొక్కలతో కళకళలాడుతోంది. అడవి జంతువుల నుంచి రక్షణ కోసం సౌరకంచెను అమర్చడంతో వాటి బెడద లేకుండా పోయింది.

రసాయన ఎరువులకు దూరం సేంద్రీయంపైనే ఆధారం

దేవరాజ్ పటేల్ తన పండ్ల తోటలో రసాయన ఎరువులు వినియోగించరు. సేంద్రీయ ఎరువులను మాత్రమే వాడుతారు. పశువుల పేడ, ఆకులతో జీవామృతం తయారు చేస్తారు. బెల్లం, శనగలు, గోవు మూత్రం, ఆవుపేడ వంటి వాటిని మట్టిలోవేసి నానపెడుతారు. 48 గంటల తర్వాత కర్రతో బాగా కలిపితే అది జీవామృతంగా తయారవుతుంది. దానిని నీటిలో కలుపుకొని మొక్కలకు పిచికారి చేస్తారు. దీంతో పాటు ఘనజీవామృతం తయారు చేస్తుంటారు. ఇందుకోసం ఆవుపేడను రెండురోజులు నీడలో ఉంచుతారు. దానిని పొడిగా మారుస్తారు. జీవామృతంగా తయారైన ద్రావణాన్ని ఈ పొడిలో కలిపి నీడలో అరపెట్టి సంచిలో నిల్వ ఉంచుతారు. అది ఘనజీవామృతంగా తయారవుతుంది. దీనిని మొక్కల అడుగు భాగంగాలో ఎరువుగా వేస్తారు.

పాలనాధికారి ప్రశంసలు..

దేవరాజ్ పటేల్ పండ్లతోటను ఇటీవల బదిలీపై వెళ్లిన జిల్లా పాలనాధికారి ఇలంబరిది సందర్శించారు. ఆయన ఆలోచనను, ఆచరిస్తున్న విధానాన్ని తెలుసుకున్నారు. సాగు విధానాన్ని చూసి ఆ రైతును అభినందించారు. చక్కని మెళకువలతో ముందుకెళ్తున్నారంటూ ప్రశంసించారు. ఈ రైతు విజయాన్ని ఇతరులకూ విస్తరించేలా చూడాలని ఉద్యాన అధికారులకు సూచించారు.



సేంద్రీయ వ్యవసాయం లాభదాయకం..దేవరాజ్‌పటేల్

బీడుభూమిని సాగుచేయాలనే ఆలోచనే సేంద్రియ వ్యవసాయం వైపు తీసుకెళ్లింది. పండ్ల తోటల పెంపకంతో భవిష్యత్తులో లాభాలు వస్తాయని ఇటు వైపు మొగ్గు చూపాను. మా తోటలో సేంద్రీయ ఎరువులను వాడుతున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని పండ్ల మొక్కలు పెంచుతాను. ఆసక్తి ఉన్న రైతులకు ఈ విధానం వివరిస్తాను. వ్యవసాయ చేలల్లో రైతులు కొంతమేరైన సేంద్రియ వ్యవసాయం అలవర్చుకుంటే ప్రయోజనంగా ఉంటుంది.



దశపర్ణి ఆకుతో ద్రావణం..

రైతు చూపుతున్న ఆకులు దశపర్ణి చెట్టువి. ఈ ఆకులు సీతాపలం, జిల్లెడు, ఆముదం ఆకులను సేకరించి రెండు రోజులు నీటిలో నానపెట్టి దంచి ద్రావణం తయారు చేస్తారు. 50 లీటర్ల నీటిలో కలుపుకొని మొక్కలకు పిచికారి చేస్తారు. దీంతో మొక్కలపై ఆశించే పురుగులు, చీడపీడలు దూరమవుతాయి. వేపగింజలను సేకరించి వాటిని ఎండపెట్టి పొడిచేస్తారు. పచ్చిమిర్చి, తంబాకు కలిపి మొక్కలపై పిచికారి చేస్తూ పంటలను సేంద్రీయ ఎరువుతో పెంచుతామని దేవరాజ్‌పటేల్ చెప్పారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్

విద్యతో అన్ని రంగాల్లో రాణించవచ్చు

- నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: విద్యతో అన్ని రంగాల్లో రాణించవచ్చని నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ అన్నారు. ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత పదేళ్లుగా పదోతరగతి ఉర్దూ విద్యార్థులకు ఉచితంగా నమూనా పుస్తకాలు(అన్ని విషయాలు) అందిస్తున్నామని తెలిపారు. బాగా చదివి ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఉర్దూ మాధ్యమంలో చదివిన వారికి కూడా ఉన్నత విద్య, ఉపాధిలో మెరుగైన అవకాశాలు ఉంటాయని వివరించారు. అనంతరం బాలక్‌మందిర్, కిల్లా, ప్రభుత్వ పాఠశాల నెం. 2 ఆదిలాబాద్, బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 250 సాలార్ మిల్లత్ ఆల్-ఇన్-వన్ నమూనా పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి ఫారుక్, ప్రధాన కార్యదర్శి యూనుస్‌బేగ్, సంయుక్త కార్యదర్శులు షాహిద్‌ఖాన్, ఎన్. అశోక్, నాయకులు ఎస్. కె. సలీం, ఎం. డి. రోహిద్, షేక్ నజీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. ఎం. కౌసర్ పాల్గొన్నారు.

రేపటి నుంచి టీఆర్టీ ఉచిత శిక్షణ

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తల్లిదండ్రులైన అల్లోల చిన్నమ్మ, నారాయణరెడ్డి స్మారకార్థం ఏర్పాటుచేసిన సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక బస్‌డిపో పక్కనున్న శిక్షణ కేంద్రంలో బుధవారం నుంచి ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ) ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు చాణక్య డిగ్రీ కళాశాల ప్రధానాధ్యాపకుడు జనార్దన్‌రెడ్డి తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరింత సమాచారం కోసం చరవాణి 99634 67664, 99498 74848లలో సంప్రదించాలని కోరారు.

సాయం చిన్నదే.. ఆలోచన గొప్పది

- వృద్ధాశ్రమానికి ఫ్యాన్ల వితరణ

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం ప్రారంభమైంది. వచ్చే యేడాదంతా గుర్తుండేలా అన్నిచోట్లా సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. కొన్ని పాఠశాలల్లోనూ విద్యార్థులు కేక్‌లు కోయడం, నృత్యాలు చేయడం, ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకోవటం కనిపించింది. అయితే ఆ విద్యార్థులు మాత్ర ఈ సంబరాలను ఆహ్వానించలేదు. తమకు తోచినరీతిలో ఏదైనా సామాజిక సేవను చేయాలని నిర్ణయించుకున్నారు. తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పి, వారిని ఒప్పించారు. స్థానికంగా ఉన్న వృద్ధాశ్రమానికి సీలింగ్ ఫ్యాన్లు కొనిచ్చారు. ఇదిచ్చిన తృప్తితో యేడాదంతా రెట్టించిన ఆనందంతో చదువుకుంటామని, ఇతరులకు స్ఫూర్తిని పంచుతామని ఒకింత గర్వంగా చెబుతున్నారా విద్యార్థులు. వివరాల్లోకి వెళ్తే.. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్‌గాం, ప్రియదర్శిని నగర్ కాలనీలకు చెందిన నవనీత, సాయికిరణ్, హర్ష, నందిత, తేజనిలు మిత్రులు. కొత్త సంవత్సరం నేపథ్యంలో తాము యేడాదంతా పోగుచేసుకున్న డబ్బులతో ఏదైనా సేవా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నారు. రానున్నది వేసవికాలం కావటంతో ఉక్కపోత ఉంటుందని భావించి, స్థానిక వైఎస్సార్ కాలనీలో ఉన్న అమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఇబ్బందులు ఏర్పడకుండా ముందుజాగ్రత్తగా ఐదు సీలింగ్‌ఫ్యాన్లను కొనుగోలుచేసి ఆశ్రమ నిర్వాహకులకు సోమవారం అందజేశారు. కొద్దిసేపు ఆనందాన్నిచ్చే వేడుకలతో డబ్బులు వృథాచేయడం కన్నా తోటివారికి సాయపడటంలోనే తృప్తి ఉంటుందని చెప్తున్న ఆ విద్యార్థులను తల్లిదండ్రులతో పాటు ఆశ్రమ నిర్వాహకులు అభినందించారు. వీరందించిన సాయం చిన్నదే కావొచ్చు. కానీ, వారి వయస్సు, ఆలోచనలతో పోలిస్తే ఇదెంతో ఘనమైన విషయం. అందరికీ స్ఫూర్తినిచ్చే అంశం. కాదంటారా..



వృద్ధాశ్రమానికి ఫ్యాన్ అందిస్తున్న దృశ్యం



మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తున్న పండితులు

మంత్రి అల్లోలకు పండితుల ఆశీర్వాదం

నిర్మల్, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను వేద పండితులు ఆశీర్వదించారు. వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు ఆయనకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు చెప్పారు.

జడ్పీ ఛైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని జిల్లా ఎంపీడీఓల సంఘం ఆధ్వర్యంలో జడ్పీ ఛైర్‌పర్సన్ వి. శోభారాణి, సత్యనారాయణగౌడ్ దంపతులను జిల్లాకేంద్రంలోని వారి నివాసంలో సోమవారం కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేశారు. కొత్త సంవత్సరంలో జిల్లా అన్నిరంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇందులో సి. గజ్జారాం, గంగాధర్, సాయిరాం, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జడ్పీ ఛైర్‌పర్సన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీఓలు

TENTH
Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: Foreign trade: It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

What was the previous name of WTO?

another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.



Writer:
K. Srinivasa Rao
Subject Expert

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ప్రతిభ

టీఆర్‌టీ-2017

తెలుగు (కంటెంట్)

తెలుగు సాహిత్యంలో చాలా ఉద్యమాలు వెలువడ్డా ఎక్కువగా కవిత్వోద్యమాలు సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. ఉద్యమం అంటే తీవ్రమైన ప్రయత్నం. ఇది కార్యరూపంగా కూడా ఉంటుంది. ఆధునిక ఉద్యమాల్లో జాతీయోద్యమం, భావ కవిత్వోద్యమాలు సమాంతరంగా కొనసాగాయి.

'కిన్నెరసాని' ఎవరి ఊహా ప్రేయసి ...?

జాతీయోద్యమ కవిత్వం

దీన్నే స్వాతంత్ర్యోద్యమం అంటారు. 'అందరూ ఒక్కటే' అనే భావమే జాతీయత. ఈ ఉద్యమం దేశభక్తితో కూడింది. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్య కాంక్షకు ప్రతిబింబంగా జాతీయోద్యమం ప్రారంభమైంది. దీనికి అనుగుణంగా తెలుగు కవులు తమ కలాలను ఝుళిపించి 'మేము సైతం' అన్నారు. తమ పాటలు, కావ్యాల ద్వారా ప్రజలను జాగృతపరిచారు. దేశభక్తిని రగిలించారు.

'భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి'

అనే చిలకమర్తి వారి పద్యం తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఇందులో ఆంగ్లేయుల దోపిడీని అందరికీ అర్థమయ్యేలా వెల్లడించారు. చిలకమర్తివారే జైలుకు వెళ్లడం మాతృభక్తికి నిదర్శనమంటూ - 'చెరసాలల్ పృధుచంద్రశాలలెయగున్... ' అని చాటారు. రాయప్రోలు సుబ్బారావు దేశభక్తితో కూడిన పద్యాలు, గేయాలు ఎన్నో రాశారు. ఆంధ్రావళి, జడకుచ్చులు లాంటి రచనలు చేసి 'కోకిలస్వామి' అనిపించుకున్నారు. రాయప్రోలు వారి...

'ఏ దేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము'

గేయం నేటికీ ప్రచారంలో ఉంది.

తుమ్మల సీతారామమూర్తిని 'మహాత్ముడి ఆస్థాన కవి' అంటారు. 'తెనుగులెంక' (లెంక అంటే సేవకుడు) అనే బిరుదు సంపాదించారు. వీరి 'రాష్ట్ర గానం', 'మహాత్మకథ', 'ధర్మజ్యోతి' లాంటి రచనలు స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరినిచ్చాయి.

జాతీయోద్యమంలో అంటరానితనం నిర్మూలన, ఖాదీ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, మద్యపాన నిషేధం లాంటివి అంతర్భాగాలయ్యాయి. వీటి గురించి తెలుగు కవులు ప్రచారం చేశారు. అంటరానితనాన్ని తీవ్రంగా నిరసిస్తూ మంగిపూడి వేంకటశర్మ 'నిరుద్ధ భారతం' రాశారు. అస్పృశ్యతపై రాసిన తొలి ఖండ కావ్యమిది. విశ్వనాథ, తుమ్మల, దాశరథి, వానమామలై వరదాచార్యులు, పుట్టపర్తి నారాయణాచార్యులు... ఇలా ఎందరో తమ కలాలతో ఆంగ్లేయులపై నిప్పులు కురిపించారు.

'మాతలకు మాత సంకల సంపత్సమేత
మా భరతమాత'

అన్న జాషువా 'బాపూజీ', 'నేతాజీ' లాంటి ఖండ కావ్యాలే కాకుండా, 'గబ్బిలం' సగమంతా దేశభక్తిని చాటేదే. గడియారం వేంకటశేషశాస్త్రి 'శివభారతం', దుర్భాక రాజశేఖర శతావధాని 'రాణా ప్రతాపసింహ', విశ్వనాథ 'ఝూన్సీలక్ష్మి' ఆ రోజుల్లో ఉత్తేజపరిచాయి. 'జాతీయ గేయ కవిసార్వభౌమ'గా పేరొందిన గరిమెళ్ల సత్యనారాయణ రాసిన 'మాకొద్దీ తెల్లదొరతనము దేవా..' అనే 120 పంక్తుల గేయం ఆంగ్లేయులను గడగడలాడించింది. తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఉన్నవ లక్ష్మీనారాయణ - మాలపల్లి, వట్టికోట ఆళ్వారుస్వామి - ప్రజల మనిషి, మహీధర రామమోహనరావు - కొల్లాయి గట్టితేనేమి, వేంకట పార్వతీశ కవులు - మాతృ మందిరం... మొదలైన నవలలు స్వాతంత్ర్య పోరాటానికి సమాయత్తం చేశాయి. దామరాజు పుండరీకాక్షుడు రాసిన 'స్వరాజ్యసోపానాలు', 'గాంధీ మహోదయం', కొప్పరపు సుబ్బారావు రాసిన 'రోషనార', వేదం వెంకట్రాయశాస్త్రి రాసిన 'ప్రతాపరుద్రీయం' లాంటి నాటకాలు మరింత దేశభక్తికి తోడ్పడ్డాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, గోపీచంద్, గంగినేని వెంకటేశ్వరరావు, బొల్లిముంత శివరామకృష్ణ, నెల్లూరి కేశవస్వామి మొదలైన వారంతా తమ కథల ద్వారా చైతన్యం కలిగించారు. కనుపర్తి వరలక్ష్మమ్మ 'గాంధీ దండకం' రాస్తే మంగిపూడి 'గాంధీ శతకం' రాశారు. గాంధీపై వచ్చినంత కవిత్వం మరో నాయకుడిపై రాలేదు. జాతీయ పతాకం, రాట్నం కవితా వస్తువులయ్యాయి. జాతీయ పతాకాన్ని తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించడం గర్వకారణం. గురజాడ 'దేశభక్తి' గేయం అంతర్జాతీయ గేయంగా ప్రశంసలు పొందింది.

జాతీయోద్యమ కవిత్వంపై ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డి అక్షరాలా పరిశోధన చేసి, గ్రంథం వెలువరించారు. ఆంధ్ర రాష్ట్రోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం జాతీయోద్యమంలో భాగంగానే భావించాలి.



రచయిత
ద్వానా శాస్త్రి
విషయ నిపుణులు

భావ కవిత్వోద్యమం

ఆంగ్లంలోని కాల్పనికోద్యమం భావ కవిత్వ ఉద్యమానికి మూలం. ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లండ్ దేశాల్లో దీని ప్రభావం బాగా ఎక్కువ. 'లిరికల్ పొయెట్రీ' పేరు కూడా భావ కవిత్వానికి వాడుతున్నారు. భావ కవిత్వానికి ఆ పేరు పెట్టిన వారు గాడిచర్ల హరిసర్వోత్తమరావు. ఈ కవిత్వం 1910 లో ప్రారంభమై దాదాపు 1935 వరకు కొనసాగింది. ఆంగ్ల కవులైన జాన్సన్, షెల్లీ, వర్డ్స్‌వర్త్, కీట్స్, బైరన్, షేక్స్పియర్‌ల ప్రభావం తెలుగు కవులపై బాగా ఉంది. 'భావ కవిత్వం' అనే పేరుపై వాదోపవాదాలు జరిగాయి. భావం లేని కవిత్వం ఉండదు కదా! ఇందులో అస్పష్టత ఎక్కువ కాబట్టి 'అభావ కవిత్వం' అంటే సముచితంగా ఉంటుందన్నారు. 'వస్తువు, భావం, భాషలలో భావానికే ప్రాధాన్యం ఎక్కువ కాబట్టి భావ కవిత్వం అనే పేరు సమంజసమే' అన్నారు సి.నారాయణరెడ్డి.

భావ కవిత్వ లక్షణాలు:

★ ప్రకృతి ప్రీతి ★ ప్రణయారాధన
★ స్వేచ్ఛా ప్రయత్నం ★ ఆత్మాశ్రయరీతి
★ అపూర్వత లేదా అద్భుతతత్వం

డా. సి. నారాయణరెడ్డి 'ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదాయములు - ప్రయోగములు' అనే సిద్ధాంత వ్యాసంలో దేశభక్తి కవిత్వం - సంఘ సంస్కరణ కవిత్వం - స్మృతి కవిత్వం అనేవి కూడా చేర్చారు.

భావ కవిత్వంలో ప్రణయ తత్వానికే పెద్దపీట. ఇది ప్రబంధాల్లోని శృంగారం లాంటిది కాదు. భావ కవిత్వం ఉదాత్త ప్రణయానికి ప్రాధాన్యంతో వెలువడింది. స్త్రీని ఒక ఆరాధ్య దేవతగా భావిస్తారు. ప్రేయసిగా ఆదరిస్తారు. సహచరిగా గౌరవిస్తారు. రాయప్రోలు సుబ్బారావు 'తృణకంకణం' కావ్యంతో భావ కవిత్వం మొదలైంది. ఈయన 'అమలిన శృంగార సిద్ధాంతం' ప్రతిపాదించారు. ఇందులో శారీరకమైన ఆకర్షణ కంటే స్నేహ మాధుర్యం ఎక్కువ. సంయోగ శృంగారంలో కంటే వియోగ శృంగారంలో పరవశిస్తారు. ఇందులో ఆత్మాశ్రయత్వం ఉంటుంది. ఒక్కొక్క కవి ఒక్కొక్క ఊహా ప్రేయసిని ఊహించుకుంటాడు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి	- ఊర్వశి
నాయని సుబ్బారావు	- వత్సల
అడవి బాపిరాజు	- శశికళ
శివశంకరశాస్త్రి	- హృదయేశ్వరి
విశ్వనాథ	- కిన్నెరసాని

జాతీయోద్యమంలో వెలువడిన గీతాలు, కవులు

★ శ్రీగాంధీ నామం మరువాం మరువాం
సిద్ధము జైలుకు వెరువాం వెరువాం
- దామరాజు పుండరీకాక్షుడు

★ కొల్లాయిగట్టితేనేమి? మాగాంధి
కోమటై పుట్టితేనేమి?
- బసవరాజు అప్పారావు

★ గాంధీలాలీ మోహన గాంధీ లాలీ
కరుణాసాంద్రా మోహన దాస
- కనుపర్తి వరలక్ష్మమ్మ

★ దండాలు దండాలు భారతమాత
అవి అందుకొని దీవించు భారతమాత
- వడ్డాది సీతారామాంజనేయ కవి

★ జండాయెత్తర - జాతికి ముక్తిర
నిండగు శక్తిర - నిల్పర కీర్తి
- గురజాడ రాఘవశర్మ

★ పరదేశీయులు తొలగండి
ఈ భారతదేశం మా దేశం
- వానమామలై వరదాచార్యులు

భావ కవిత్వంలో వెలువడిన ముఖ్యమైన కావ్యాలు

రాయప్రోలు సుబ్బారావు	తృణకంకణం, కష్టకవుల, వనమాల
దేవులపల్లి కృష్ణశాస్త్రి	కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసం
నాయని సుబ్బారావు	సౌభద్రుని ప్రణయయాత్ర
వేదుల సత్యనారాయణశాస్త్రి	దీపావళి
నండూరి సుబ్బారావు	యెంకి పాటలు
విశ్వనాథ సత్యనారాయణ	కిన్నెరసాని పాటలు
దువ్వూరి రామిరెడ్డి	కృషీవలుడు, వనకుమారి
పింగళి, కాటూరి	సౌందరనందం
వేంకట పార్వతీశ కవులు	ఏకాంత సేవ

దేవులపల్లి కృష్ణశాస్త్రిపై ఆంగ్ల కవి షెల్లీ ప్రభావం ఎక్కువ. అందుకని ఆయన్ను 'ఆంధ్రా షెల్లీ' అంటారు. 'కృష్ణపక్షం'లో ఆత్మాశ్రయత్వం ఎక్కువ. కవి తన అనుభవాలను, కోరికలను, బాధలను నిర్భయంగా ప్రకటిస్తాడు. భావకవిత్వంలో దేశభక్తి, స్మృతి కవిత్వాలకు చెందినవి ఉంటాయనడానికి మచ్చుకి కొన్ని: విశ్వనాథ - వరలక్ష్మీ త్రిశతి, ఆంధ్రప్రశస్తి, దువ్వూరి రామిరెడ్డి - భగ్న హృదయం, నాయని సుబ్బారావు - మాతృ గీతాలు.

భావకవులు కొత్త భావచిత్రాలు ప్రయోగించి భావ నవ్యత తీసుకువచ్చారు. 'రేయి కడుపున చీకటి ఛాయవోలె' అనేది ఇలాంటి భావ చిత్రమే. కొత్త పదబంధాలు సృష్టించారు. మూగకనులు - మంచుమంట - లేత గుసగుసలు - వలపుటాకలి మొదలైనవి.

భావ కవిత్వంపై ప్రతి విమర్శ ఎక్కువగా వచ్చింది. ఇది కవి సొంత గోడు అన్నారు. అస్పష్టత హద్దులు మీరిందన్నారు. ఏడుపుగొట్టు కవిత్వం అన్నారు. భావకవిత్వం 'అంధానుకరణ' తప్ప ఏమీలేదన్నారు. అక్కిరాజు ఉమాకాంతం అనే పండితుడు 'నేటికాలపు కవిత్వం' అనే పుస్తకంలో భావ కవిత్వంపై దుమ్మెత్తి పోశారు. భావ కవిత్వం 'పులుముడు కవిత్వం'గా నిరసించారు. ఇంత వ్యతిరేకత వెలువడినా ఆధునిక కవిత్వంలో భావ కవిత్వం ఒక వినూత్నరీతిగా నిలదొక్కుకుంది. 'కొత్తపాతల మేలు కలయికతో సంప్రదాయ ప్రయోగముల సముచిత మేళనముతో తెలుగునాట వెలుగులు చిమ్మినదీ భావకవిత్వము' అని సినారె ప్రకటించారు.

భావకవులు - వారి ముఖ్యమైన కవిత్వ పంక్తులు

దేవులపల్లి కృష్ణశాస్త్రి	'ఆకులో ఆకునై పూవులో పూవునై .....' 'నవ్వీపోదురుగాక నాకేటిసిగ్గు' 'నా మరణశయ్య పరచుకున్నాను నేనె'
నాయని సుబ్బారావు	'దైవతమ నీవు, నీదు ప్రత్యక్షమునకు గడియలెంచుచునుండు భక్తుడను నేను'
నండూరి సుబ్బారావు	'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా కూకుండనీదు కూసింతసేపు'
బసవరాజు అప్పారావు	'కోకిలా కోకిలా కూయబోకే గుండెలు బద్దలు చేయబోకే'
రాయప్రోలు సుబ్బారావు	'సరససాంగత్య సుఖవికాసములకన్న దుస్సహ వియోగభారమెమధురము సకియ'
గురజాడ అప్పారావు	'ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును ప్రేమనిలిపిన ప్రేమనిలుచును'
విశ్వనాథ సత్యనారాయణ	'జలజలా పొంగింది - బిలబిలా నడిచింది పరికిణీతొక్కాడు పదియేళ్ళకన్నిలా'

అభ్యాస ప్రశ్నలు

1. 'చెరసాలల్ పృధు చంద్రశాలలె యగున్ ....' అన్నదెవరు?
1) రాయప్రోలు 2) గరిమెళ్ల
3) చిలకమర్తి 4) మంగిపూడిశర్మ

2. 'మహాత్ముడి ఆస్థాన కవి'గా పేరుగాంచింది ఎవరు?
1) తుమ్మల సీతారామమూర్తి 2) జాషువా
3) విశ్వనాథ 4) గురజాడ

3. 'జాతీయ గేయ కవిసార్వభౌమ' ఎవరు?
1) వానమామలై వరదాచార్యులు 2) విశ్వనాథ
3) దాశరథి 4) గరిమెళ్ల

4. 'నిరుద్ధ భారతం' రాసిన కవి ఎవరు?
1) కుసుమ ధర్మన్న 2) బోయి భీమన్న
3) మంగిపూడి వేంకటశర్మ 4) ఎవరూకాదు

5. కనుపర్తి వరలక్ష్మమ్మ రచన ఏది?
1) గాంధీ దండకం 2) గాంధీ నాటకం
3) బాపూజీ కావ్యం 4) నేతాజీ కావ్యం

6. 'కొల్లాయి గట్టితేనేమి మా గాంధి కోమటై పుట్టితేనేమి' రాసినవారు?
1) బసవరాజు అప్పారావు
2) తుమ్మల సీతారామమూర్తి
3) జాషువా 4) కాళోజీ

7. 'జాతీయోద్యమ కవిత్వం'పై సిద్ధాంత గ్రంథం రాసిందెవరు?
1) రాయప్రోలు 2) మద్దూరి సుబ్బారెడ్డి
3) జి.ఎన్.రెడ్డి 4) ఆరుద్ర

8. 'శ్రీగాంధి నామం మరువాం మరువాం ...' అనే గేయం రచించిన కవి ఎవరు?
1) దామరాజు పుండరీకాక్షుడు 2) గరిమెళ్ల
3) వడ్డాది సీతారామాంజనేయ కవి 4) ఎవరూకాదు

9. భావ కవులపై ఏ ఆంగ్ల కవి ప్రభావం ఉంది?
1) షెల్లీ 2) కీట్స్ 3) వర్డ్స్‌వర్త్ 4) అందరూ

10. 'అమలిన శృంగార సిద్ధాంతం' అంటే ఏమిటి?
1) దాంపత్య శృంగారం
2) దేవతా స్త్రీల శృంగారం
3) స్నేహపూర్వకమైన శృంగారం
4) వియోగ శృంగారం

11. భావ కవిత్వపు కాలం ఏది?
1) 1910–25 2) 1910–35
3) 1915–35 4) 1900–25

12. 'శశికళ' ఎవరి ఊహా ప్రేయసి?
1) దేవులపల్లి 2) విశ్వనాథ
3) అడివి బాపిరాజు 4) ఎవరూకాదు

13. 'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా ....' అన్న కవి రాసిన కావ్యం ఏది?
1) యెంకి పాటలు 2) నీలగిరి పాటలు
3) కిన్నెరసాని పాటలు
4) బసవరాజు గేయ సంపుటి

14. భావ కవిత్వంలోని కొత్త పదబంధానికి ఉదాహరణ ఏది?
1) మంచుమంట 2) వలపుటాకలి
3) మూగకనులు 4) అన్నీ


15. 'నేటి కాలపు కవిత్వం' రచించిందెవరు?
1) సి.ఆర్.రెడ్డి 2) దేవులపల్లి
3) అక్కిరాజు 4) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

సమాధానాలు

1–3	4–3	7–2	10–3	13–1
2–1	5–1	8–1	11–2	14–4
3–4	6–1	9–4	12–3	15–3.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ...
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!




ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే


– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం

Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**

జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలి కాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



– **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన a, e, i, o, u లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.

1) _ pple
2) s _ t
3) d _ g
4) r _ d
5) b _ nch
6) v _ n
7) b _ s
8) p _ g

స్కూల్ సవాల్

జర్మనీ రాజధాని?

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

సబ్జెక్ట్ ల్యాబ్ - జవాబులు: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

ఏఐజీఈటీఓఏ కాలసూచీ ఆవిష్కరణ

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని జీఎంటీడీ బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సోమవారం జీఎం ఎస్.నాగిరెడ్డి చేతుల మీదుగా ఏఐజీఈటీఓఏ కాలసూచిని ఆవిష్కరించారు. సంఘం బలోపేతం, అధికారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేయాలని ఈసందర్భంగా జీఎం వారిని కోరారు. కార్యక్రమంలో ఏజీఎం కె.దేవిదాస్, ఎస్డీఈలు టి.అనిల్‌కుమార్, చంద్రశేఖర్, సభ్యులు రంజిత్, విఘ్నేశ్, రవీందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఏఐజీఈటీఓఏ కాలసూచిని ఆవిష్కరిస్తున్న బీఎస్ఎన్ఎల్ జీఎం ఎస్.నాగిరెడ్డి, చిత్రంలో సంఘం నాయకులు

గిరిజన ప్రాంతాల్లో 15 ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ భవనాలు

ఎదులాపురం, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు రూ.3 కోట్లతో 15 ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలను నిర్మించనున్నారు. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య అధికారి రాజీవ్‌రాజు వివరాలు వెల్లడించారు. ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం ఒకే భవనంలో ఉండేలా వీటిని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క భవనానికి రూ.20లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలో 126 ఆరోగ్య ఉప కేంద్రాలుండగా 89 కేంద్రాలకు స్వంత భవనాలు ఉన్నాయన్నారు. మిగిలిన వాటిలో గిరిజన ప్రాంతాల్లో స్వంత భవనాలు లేని కేంద్రాలు 15 గుర్తించామని అన్నారు. గుర్తించిన గ్రామాల్లో వీటిని నిర్మించి ఈ భవనంలోనే అంగన్‌వాడీ కేంద్రం కూడా ఉండేలా ప్రణాళిక చేశామన్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు వసతి సౌకర్యం కలుగుతుందన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు 'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మల్లైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00	జబర్దస్త్ రిమిక్స్
01:00	అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15	పిట్టగోడ రిపీట్
01:30	పటాస్ రిపీట్
02:00	అల్లరే అల్లరి రిపీట్
02:30	సరదాగా కాసేపు
03:00	తారక్ మామా అయ్యోరామా రిపీట్
03:30	పోవే..పోరా రిపీట్
సాయంత్రం	
04:30	నా షో నా ఇష్టం రిపీట్
05:00	జిల్ జిల్ జిగా
06:00	అమృతం రిపీట్
06:30	ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి 07:30	తారక్ మామా అయ్యోరామ
08:00	అల్లరే అల్లరి
08:30	సరదాగా కాసేపు
09:00	పటాస్
09:30	మహాతల్లి
09:45	ఫ్రూట్స్
10:00	నా షో నా ఇష్టం రిపీట్
11:00	పటాస్ రిపీట్
11:30	ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్స్లీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్‌డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థ యాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థ యాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

(SVBC) **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV **ఉదయం:** 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారాస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారాస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

maa **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

GEMINI **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ పర్‌ఫెక్ట్.

HBO **ఉదయం:** 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, **మధ్యాహ్నం:** 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

రబీ మొక్కజొన్నలో చీడల నివారణ

రబీలో సాగుచేసిన మొక్కజొన్నలో పలు చీడపీడలు ఆశించి నష్టపరుస్తున్నాయి. వాటిని సకాలంలో గుర్తించి తగునివారణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త ఎస్.నర్సింహారెడ్డి సూచించారు. మొక్కజొన్నకు పూతకు ముందు నుంచి గింజ పోసుకునే వరకు నీటి తడులు అందించాలి. మొక్కజొన్నలో రసం పీల్చే పురుగులు, కాండం తొలిచే పురుగులు ఎక్కువగా ఆశిస్తున్నాయి.



కాండం తొలిచే చారల పురుగు: ఇవి లార్వా దశలో ఆకుముడతలో దాగిఉండి ఆకులోని పచ్చని భాగాన్ని తిని నష్టం కల్గిస్తాయి. తర్వాత దశలో కాండం అడుగుభాగాన చేరి కాండాన్ని తొలిచి రంధ్రం చేస్తాయి.

గులాబీ రంగు పురుగు: ఇది ఆకుల పత్రహరితాన్ని గోకి తినడం వల్ల ఆకులు పలుచగా మారతాయి. పెరిగిన లార్వా కాండానికి రంధ్రం చేసి మొవ్వు భాగాన్ని తిని మొక్క చనిపోయేటట్లు చేస్తుంది. ఈ పురుగుల నివారణకు పురుగాశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ., లీటరు నీటికి కలిపి మొక్క మొలిచిన 15 రోజుల్లోపు పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే 30 రోజుల తర్వాత ఆకు సుడుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను వేయాలి.

రసం పీల్చే పురుగు: 25 నుంచి 30 రోజుల పైబడిన పైరుపై పేనుబంక నల్లి ఆశించి దిగుబడులను తగ్గిస్తాయి. వీటి తల్లిపురుగులు మొక్క ఎదిగే భాగాల నుంచి, ఆకుల నుంచి రసం పీల్చడం వలన ఆకులు లేత పసుపు రంగుకు మారి మొక్కలు గిడసబారిపోతాయి. ఇవి విసర్జించే తేనెలాంటి జిగురు పదార్థంపై నల్లని బూజు ఏర్పడి కిరణజన్య సంయోగక్రియకు ఆటంకం కలుగుతుంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ, లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

మొవ్వుతొలిచే పురుగు: ఈ పురుగుల వల్ల 90 శాతం పంటకు నష్టం కలిగే ప్రమాదం ఉంది. ఈగ ఆకు అడుగు భాగాలలో తెల్లని, సన్నటి పొడవాటి గుడ్లను విడివిడిగా పెడుతుంది. ఈ గుడ్లు 3 రోజుల్లో పొదిగి పిల్లపురుగు మొవ్వు భాగం నుంచి మొక్కలోకి ప్రవేశించి తినడం వలన మొవ్వు ఎండిపోతుంది. ఎండిన మొవ్వులను పీకితే తేలికగా వస్తాయి. నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను మొవ్వు తొలిచే ఈగ నివారణకు చాళ్లలో విత్తేటపుడు ఒక మీటరు కు 2 గ్రాముల చొప్పున వాడాలి.

కంకినల్లి: పూతదశ నుంచి గింజలు గట్టిపడే దశవరకు కంకినల్లి బెడద ఎక్కువగా ఉంటుంది. పసుపుపచ్చ రంగులో ఉన్న వందల కొద్ది నల్లులు కంకిని ఆశించి రసం పీల్చి నష్టపరుస్తాయి. గింజలు కట్టక 10-80 శాతం నష్టం జరుగుతుంది. గాలిలో తేమ ఎక్కువగా ఉన్నపుడు నల్లిసోకిన కంకులపై బూజు తెగులు ఎక్కువగా రావడానికి అవకాశం ఉంది. దీని నివారణకు కార్బరిల్ 5 శాతం పొడి మందును ఎకరానికి 8 కిలోల చొప్పున కంకులపై చల్లాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

చెరకులో చెదపురుగులు

ముచ్చెలు నాటినప్పటి నుంచి చెరకులో అయిదారు కణుపులు ఏర్పడే వరకు చెదపురుగుల తాకిడి ఉంటుంది. సారవంతమైన నల్లరేగడి భూముల్లో ఈ చెదపురుగులు తక్కువగా ఉన్నప్పటికీ, తేలికపాటి ఇసుక, గరప నేలల్లో ఎక్కువగా ఉంటాయి. నీటి వనరులు తక్కువగ ఉండే భూముల్లో ఇవి ఎక్కువగా ఆశిస్తాయి. ఇవి భూమిలోని ముచ్చెలను కూడా తొలుస్తాయి. కనుక మొలకభాగం (కన్నులు) కూడా చెదపురుగులకు ఆహారమైపోతుంది. దాంతో సాళ్ళలో ఖాళీలు ఏర్పడుతాయి. ఈ విషయాన్ని గమనించడానికి నెల రోజులు పడుతుంది. అప్పటికే చెదపురుగులే దీనికి కారణమని గ్రహించలేం. విత్తన లోపమని భ్రమపడతాం లేదా విత్తనం నేలలో ఎక్కువ లోతుకు పోయి ఉంటుందని భావిస్తాం. ముచ్చెలు నాటిన వారం రోజుల్లోపు మొలకలు కనిపించక పోతే, అక్కడ మట్టిని పెకిలించి చూడాలి. ముచ్చెలు డొల్లలుగా ఏర్పడి చెదపురుగులు కనిపిస్తాయి. అలా ఖాళీలు ఏర్పడిన చోట మళ్ళీ ముచ్చెలు నాటినప్పటికి ఉపయోగం ఉండదు. కాబట్టి చెరకు సాగుకు ముందుగానే చెదపురుగుల నివారణ చర్యలు చేపట్టాలి.

నివారణ చర్యలు: 5 శాతం ఆల్డ్రిన్, 5 శాతం క్లోరిన్‌గానీ, 5 శాతం హెప్టాక్లోర్ గానీ, ఎకరాకు 10 కిలోలు చొప్పున విత్తడానికి ముందే సాళ్ళలో చల్లడం ద్వారా చెదలను సమర్థవంతంగా అరికట్టవచ్చు. సహజంగా 6-8 కణుపులు ఏర్పడినపుడు చెదపురుగులు పెరుగుతున్న గడలను ఆశించి నష్టపరుస్తాయి. ఆ దశలో వెంట వెంటనే నీరు పారించడం వల్ల చెదపురుగుల ఉధృతిని తగ్గించవచ్చు. ఆ దశలో చెరకునకు నీటి అవసరం ఎక్కువ కాబట్టి ఎక్కువ నీరందించినా నష్టం ఉండదు.

– ఎ.నవీన్‌రెడ్డి, ఈనాడు వ్యవసాయ విభాగం



శాకాంబరీ అమ్మవారికి సమర్పించిన 56 రకాల ప్రసాదాలు



శోభాయాత్రలో సెల్‌ఫోన్లలో ఫొటోలు దిగుతున్న మార్వాడీ మహిళలు



శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు, యువతులు, చిన్నారులు

వైభవంగా శాకాంబరి దేవి అవతరణోత్సవం

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే

కలశాలతో మహిళల శోభాయాత్ర

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శాకాంబరి దేవి అవతరణోత్సవం సోమవారం ఎంతో వైభవంగా జరిగింది. ఈసందర్భంగా మహిళలు కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. దేవినామ స్మరణతో పురవీధులు మార్మోగాయి. రాణిసతీజీ మందిర్ నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర పట్టణ ప్రధాన కూడళ్ల మీదుగా కొనసాగి భుక్తాపూర్‌లోని శాకాంబరి దేవి ఆలయానికి చేరుకుంది. మహా హారతి అనంతరం దేవికి 56 రకాల నైవేద్యాలు సమర్పించారు.

ఎంపీ సమక్షంలో కొత్త సంవత్సర వేడుకలు

ఇచ్చోడ, న్యూస్‌టుడే: ఇచ్చోడ మండల తెరాస నాయకులు 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఆదిలాబాద్‌లో ఎంపీ గోడం నగేష్‌ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఎంపీతో కేక్ కోయించి వేడుకలు జరుపుకొన్నారు. తెరాస ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసే కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ ఏడాది సైతం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇచ్చోడ మార్కెట్ ఛైర్మన్ అడె శీల, తెరాస జిల్లా నాయకుడు జీవి రమణ, తెరాస మండల నాయకులు గాడ్గె సుభాష్, ఖరే సంజీవ్, మారుతి తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం సందర్భంగా తెరాస కార్యకర్తలతో కేక్ కోస్తున్న ఎంపీ గోడం నగేష్

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ

ఆదిలాబాద్ నేరవిభాగం: జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న విష్ణు ఎస్ వారియర్ సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారికను మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయమూర్తి నివాసంలో పుష్పగుచ్ఛం ఇచ్చిన సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉట్నూర్‌లో గొడవలు సద్దుమణిగాయని చెప్పారు. పోలీసులు ఎంతో ఓపికతో పనిచేయడంతోనే ఏజెన్సీలో ప్రశాంత వాతావరణం నెలకొందని చెప్పారు. కోర్టు వ్యవహారాల్లో పోలీసు శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని న్యాయమూర్తి సూచించారు.



జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారికకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎస్పీ వారియర్

ముగిసిన టీ-20 క్రికెట్ లీగ్ పోటీలు


ఆదిలాబాద్, కుమురంభీం జిల్లా జట్ల విజయం

గుడిపేట (మంచిర్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హాజీపూర్ మండలం గుడిపేటలోని పోలీసు పటాలంలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న వెంకటస్వామి మెమోరియల్ టీ-20 క్రికెట్ లీగ్ పోటీలు హోరాహోరీగా సాగి సోమవారం ముగిసాయి. చివరిరోజు ఉదయం ప్రారంభమైన తొలి మ్యాచ్‌లో మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లా జట్లు పోటీపడ్డాయి.

- మొదట బ్యాటింగ్ చేసిన ఆదిలాబాద్ జట్టు 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసింది. ఈ జట్టులో జైగణేష్ 28 బంతుల్లో అత్యధికంగా 52 పరుగులు, ఇర్ఫాన్ 34, లుక్‌మాన్ 30 పరుగులు చేశారు. మంచిర్యాల జట్టు బౌలింగ్ చేయగా రాజశేఖర్‌రెడ్డి మూడు, అరవిందరెడ్డి, శశిలు చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం మంచిర్యాల జట్టు 157 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగి నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 136 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ఈ పోటీలో ఆదిలాబాద్ జట్టు రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టులోని లుక్‌మాన్‌కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు వరించింది.

- మధ్యాహ్నం నిర్వహించిన మరో పోటీలో నిర్మల్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల జట్లు పోటీపడ్డాయి. ఇందులో మొదటగా బ్యాటింగ్ చేసిన కుమురంభీం జట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 219 పరుగుల స్కోరు సాధించింది. ఈ పోటీలో శ్రీనివాస్ 64 బంతుల్లో 105 పరుగులు చేశాడు. లడ్డు 59 పరుగులు చేశాడు. నిర్మల్ జిల్లా క్రీడాకారులు బౌలింగ్ చేసి యశ్వంత్‌రాయ్, సతీష్, రాములు చెరో ఒక వికెట్ తీశారు. అనంతరం 220 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన నిర్మల్ జిల్లా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 78 పరుగులు చేసి అలౌట్ కాగా కుమురంభీం ఆసిఫాబాద్ జట్టు 141 పరుగుల భారీ ఆధిక్యంతో విజయం సాధించింది.

కాగా ఈ జట్టులో వాసీం మూడు, వెంకటరమణ రెండు, ప్రణయ్ ఒక వికెట్టు తీసి జట్టు విజయానికి తోడ్పడ్డారు. జట్టులో అత్యధిక పరుగులు చేసిన శ్రీనివాస్ మ్యాన్‌ఆఫ్‌దమ్యాచ్‌గా ఎంపికయ్యాడు. కాగా రెండు జట్లలో మ్యాన్‌ఆఫ్‌దమ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులకు చెరో రూ.1000 నగదును జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ప్రదీప్ చేతుల మీదుగా అందజేశారు.



ఆదిలాబాద్ జట్టు క్రీడాకారుడికి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు అందజేస్తున్న జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ప్రదీప్, తదితరులు

తెలంగాణ తాడాట జట్టు మేనేజర్లుగా జిల్లావాసులు

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: తెలంగాణ తాడాట జట్టు మేనేజర్లుగా జిల్లావాసులు వ్యవహరించనున్నారు. ఈమేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటరమణ అండర్-19 జట్టుకు, మావలలోని ఎస్ఆర్ ప్రైమ్ ఉన్నతపాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కె.కల్యాణ్ అండర్-17 జట్టుకు మేనేజర్లుగా వ్యవహరిస్తారు. తెలంగాణ తాడాట అండర్-17 జట్టు శిక్షకుడిగా జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ పాఠశాల నెం.1 వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.హరిచరణ్‌ను నియమించారు. వీరి ఎంపిక పట్ల జిల్లా విద్యాశాఖాధికారి రవికాంత్‌రావు, ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, పెటా సంఘం జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కుల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు దయానంద్‌రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.



తెలంగాణ తాడాట జట్టు మేనేజర్లుగా కల్యాణ్, వెంకటరమణ


ప్రకృతి కనువిందు!

ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ చెరువుల సూర్యుడు ఉదయిస్తూ..అస్తమిస్తున్న భానుడి అందాలతో పాటు ప్రతిబింబ చిత్రాలు కనువిందు చేస్తున్నాయి. ఆ చిత్రాలే ఇవి..

చిత్రాలు ఈనాడు – ఆదిలాబాద్



మావల చెరువులో రంగుల శుభోదయం



ఉదయిస్తున్న సూర్యుడు పులకరించేలా



అంకోలి చెరువులో ప్రతిబింబం

అడాణేశ్వర్ పుణ్యతిథికి తరలిన భక్తులు

భీంపూర్, న్యూస్‌టుడే: సద్గురు అడాణేశ్వర్ మహారాజ్ పుణ్యతిథి వేడుకల్లో పాల్గొనేందుకు అంతర్గాంకు చెందిన భక్తులు సోమవారం మహారాష్ట్రలోని అమరావతికి ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. గ్రామం నుంచి 50 మందికి పైగా భక్తులు తరలివెళ్లారు. మంగళవారం అక్కడ జరిగే వేడుకల్లో పాల్గొని తిరుగుముఖం పడతారు. వారం రోజుల ముందు కొందరు భక్తులు పాదయాత్రకు తరలివెళ్లారు. ఏటా జనవరిలో మహారాజ్ పుణ్యతిథి వేడుకలు అమరావతిలో నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోంది.



అమరావతికి వాహనాల్లో తరలివెళ్తున్న అంతర్గాం గ్రామస్థులు

ఆశాలకు రూ.12.28 లక్షలు విడుదల

ఎదులాపురం, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో క్షయ నివారణకు రోగి సహాయకులుగా పని చేసిన 933 మంది ఆశా కార్యకర్తలకు రూ.12.28 లక్షలు విడుదల చేసినట్లు జిల్లా క్షయ నివారణ అధికారి తొడసం చందు తెలిపారు. ఈ మేరకు 2016 జూన్ వరకు ప్రోత్సాహకాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీన్ని ఆశా కార్యకర్తలు గమనించాలని సూచించారు.

బోథ్

రేపటి నుంచి రాజీవ్‌గాంధీ స్మారక క్రికెట్ పోటీలు

బోథ్, న్యూస్‌టుడే: ఈ నెల 3వ తేది నుంచి రాహుల్‌గాంధీ యువసేన ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ స్మారక క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు యువ సేన సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక లాల్ పిచ్ మైదానంలో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

తాండలో నారాయణబాబా పల్లకి ఊరేగింపు

తలమడుగు, న్యూస్‌టుడే: మండలంలోని పల్సి(బి) పంచాయతీ పరిధిలోని తాండ గ్రామంలో సోమవారం సద్గురు సచ్చిదానంద నారాయణబాబా పల్లకిని భక్తులు ఊరేగింపుగా నిర్వహించారు. భజన సంకీర్తనలతో గీతాలపాన చేస్తూ ప్రధాన వీదులగుండా పల్లకి ఊరేగింపు కొనసాగింది. బాబా ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కిషన్‌జాదవ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

శతశాతం స్ఫూర్తి.. కావాలి ఆర్తి

☛ పట్టుదల ప్రత్యేక శ్రద్ధతో సాధ్యం ☛ పది ఫలితాల్లో గతేడాది సర్కారు బడులు ఆదర్శం

తలమడుగు, న్యూస్‌టుడే: చేసే పనిలో శ్రద్ధ.. సాధిస్తామనే తపన పట్టుదల, అంకిత భావం ఉంటే అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేయవచ్చు. పాఠశాలల్లో సౌకర్యాలు లేవని సాకు చూపకుండా.. ఉన్న వాటిని వినియోగించుకుని ముందుకెళ్లడం ఉత్తమం. ఇలాంటి పద్ధతిని పాటిస్తూ అనుకున్న లక్ష్యాలు సాధిస్తున్నాయి. తలమడుగు మండలంలోని పలు పాఠశాలలు. విద్యార్థుల సంకల్పానికి ఉపాధ్యాయులు చేదోడుగా నిలుస్తూ పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించారు. స్థానికంగా పరిస్థితులు ఎలా ఉన్నా ఫలితాలు రావాలనే ఉపాధ్యాయుల కృషి ఆ పాఠశాలలు శతశాతం ఫలితాలు సాధించేలా చేశాయి. మండలంలో గతేడాది వంద శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు అప్పుడు పాటించిన కార్యాచరణకు ఇప్పుడు పాటించాల్సిన అవసరంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.



అందరి కృషితో ఉత్తమ ఫలితాలు

తలమడుగు మండలం ఖోడద్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల రెండేళ్లుగా వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు. 29 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. . అయితే వీరి సాధనకు ఉపాధ్యాయులు, గ్రామస్థులు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. పాఠశాలకు ముందుగా, పాఠశాల తర్వాత ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుంటారు. విద్యార్థులకు అవసరమైన అల్పాహారాన్ని గ్రామస్థులు, ఉపాధ్యాయులు కలిసి అందిస్తుంటారు. దీంతో విద్యార్థులు సైతం అంతే పట్టుదలతో పకడ్బందీగా చదువుతున్నారు. పాఠశాలలో నిర్వహించే పోషకుల సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు వస్తుంటారు. అందులో విద్యార్థుల సామర్థ్యం స్థాయిని వివరిస్తుంటారు. విద్యార్థులకు వచ్చిన సందేహాలను విషయాలవారీగా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ వారిని సన్నద్ధం చేస్తారు. ఈ ఏడాదిలోనూ వందశాతం ఉత్తీర్ణత సాధించేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు.



సమయాన్ని వృథా చేయకుండా

తలమడుగు మండలం సుంకిడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల రెండేళ్లుగా పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. పాఠశాలలోని 33 పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు సమయాన్ని వృతా చేయకుండా విద్యార్థులకు ఉన్న సందేహాలు నివృత్తి చేస్తూ సలహాలను అందిస్తూ చదివిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాన్ని ఆధారంగా అలాంటి వారిపై ప్రత్యేక దృష్టిసారిస్తుంటారు. వారం వారం పాఠ్యాంశాల వారీగా పరీక్షలు నిర్వహిస్తుంటారు. ఫలితంగా అందరూ విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యేలా చేశారు. ఈఏడాది సైతం విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులయ్యేలా తయారు చేస్తున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. శతశాతం ఫలితాలు వచ్చేలా కృషి చేస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు సులోచన తెలిపారు.



పక్కా ప్రణాళికతో ముందుకు

కౌసల్య, ఎంఈఓ, తలమడుగు

రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా పక్కా ప్రణాళికలతో వారిని సన్నద్ధం చేస్తున్నాం. సామర్థ్యంలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టిసారిస్తున్నాం. వారికి ఉన్న సందేహాలను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తున్నారు. గతేడాది మాదిరిగానే ఉత్తమ ఫలితాలు సొంతం చేసేలా విద్యార్థులు పట్టుదలతో చదువుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాన్ని వృథా చేయకుండా పాఠ్యాంశాల వారీగా ముందుకు సాగుతున్నారు.



వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి

తలమడుగు మండలం బరంపూర్ ఉన్నత పాఠశాల వందశాతం ఉత్తీర్ణ సాధిస్తూ అందరి మన్నలను పొందుతుంది. గతేడాది 53 పదోపరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది సైతం శతశాతం ఉత్తీర్ణ సాధించేందుకు మూడు నెలల ముందు నుంచే కసరత్తు ప్రారంభించారు. పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులై పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలనే సంకల్పంతో ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. వారికి సులువుగా అర్థమయ్యేలా బోధన చేస్తుంటారు. వెనుబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతుంటారు. అర్థమయ్యేదాక ఆ విద్యార్థులను వదలరు. దీంతో విద్యార్థులు సైతం ఉపాధ్యాయుల కష్టాన్ని గుర్తించి పట్టుదలతో చదువుతున్నారు. తెలియని విషయాలను బయపడకుండా అడుగుతున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుతున్నారు. సాయంత్రం సమయాన్ని వృధా చేయకుండా పాఠ్యాంశాల వారీగా బోధన చేస్తుంటారు ఉపాధ్యాయులు. విద్యార్థులకు అల్పాహారం విషయంలోనూ గ్రామపెద్దలు తమ వంతు సహకారాన్ని ప్రతి ఏడాది అందిస్తుంటారు.

సీపీఎస్ విధానం రద్దుకు కృషిచేయాలి

ఎంపీ, ఎమ్మెల్యేలకు పీఆర్‌టీయూ నేతల విజ్ఞప్తి

భీంపూర్, న్యూస్‌టుడే: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధాన రద్దుకు ప్రజాప్రతినిధులు కృషిచేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడకంటి అజయ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పీఆర్‌టీయూ భీంపూర్ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో ఎంపీ గోడం నగేష్, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావు చేతుల మీదుగా నూతన కాలసూచీని విడుదల చేయించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు భద్రత ఇవ్వని సీపీఎస్ రద్దు చేసేలా ఇటు అసెంబ్లీ, అటు పార్లమెంటులో తీర్మానం చేసి తగు న్యాయం చేయాలని వారిని కోరారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు నమిలికొండ శ్రీనివాస్, గంపల ప్రభాకర్, సహాఅధ్యక్షులు కనపర్తి స్వామి, ఉపాధ్యక్షులు గేడం పుండలిక్, సభ్యులు బి.సుశీల్, బి.సంతోష్, అరుణ్‌భగత్, సతీష్, శంకర్,భూమన్న పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ కాలసూచీని ఆవిష్కరిస్తున్న ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావు

రైతులకు మంచిరోజులు

భీంపూర్, న్యూస్‌టుడే: రైతులకు కొత్త సంవత్సరంలో మంచిరోజులు మొదలయ్యాయని, తొలి రోజు నుంచి 24 గంటల పాటు నిరంత విద్యుత్ సరఫరా అందుకు నిదర్శనమని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పేర్కొన్నారు. సోమవారం భీంపూర్ మండల తెరాస నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రైతులకు రుణమాఫీ చేసి అప్పు భారం తగ్గించిన ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ నుంచి పెట్టుబడి వ్యయం కింద ఎకరానికి రూ.4వేలు అందించనుందన్నారు. కొత్త సంవత్సర కానుకగా తొలిరోజు నుంచి నిరంతర విద్యుత్ సరఫరాకు శ్రీకారం చుట్టడం ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనతగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు అడ్డిభోజారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నాగయ్యయాదవ్, సదానందం, మహేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



ఎమ్మెల్యే బాపురావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న భీంపూర్ తెరాస నాయకులు

నేత్రపర్వంగా అయ్యప్ప పల్లకి సేవ

తాంసి, న్యూస్‌టుడే: తాంసిలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆరట్టు, పల్లకిసేవ అత్యంత వైభవంగా జరిగింది. పూలతో అందంగా అలంకరించిన పల్లకిలో అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని ఉంచి భాజాభజంత్రీల మధ్య ప్రధాన వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. స్వాములు భక్తి పాటలు పాడుతూ భజనలు చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు సంతోష్‌రావు, శ్రీనివాస్‌రావు , వేదపండితులు సతీష్‌కుమార్, సర్పంచి అడెళ్లు, వీడీసీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



తాంసిలో అయ్యప్ప స్వామి శోభాయాత్ర

అయ్యప్ప పడిపూజ

సిరికొండ: మండల కేంద్రంలో సోమవారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని స్వాములు ఘనంగా నిర్వహించారు. గొర్ల రాజన్న ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వామిలకు అభిషేక పూజలను నిర్వహించారు. 18 మెట్ల పూజ వైభవంగా జరిగింది. చక్రి, రాజేందర్ స్వాములు పాడిన అయ్యప్ప పాటలు భక్తులను ఉర్రూతులూగించాయి. కార్యక్రమంలో గురుస్వాములు మార్లెక్స్, మల్లేష్, దత్తు, బావ్‌రావులు, ఇంద్రవెల్లి, గుడిహత్నూర్ స్వాములు పాల్గొన్నారు.

తాంసి: మండల కేంద్రం తాంసిలో సోమవారం గుగ్గిల్ల పొచ్చన్న స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ అత్యంత వైభవంగా జరిగింది. వేదపండితులు జూకంటి సతీష్ గణపతి. సుబ్రహ్మణ్యం, అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి పంచామృతాలతో అభిషేకం చేశారు. పద్దెనిమిది మెట్లపై అయ్యప్ప, సుబ్రహ్మణ్యం, గణపతి విగ్రహాలను ఉంచి శాస్త్రోక్తంగా పడిని వెలిగించారు. స్వాములు భక్తి పాటలు పాడుతూ భజనలు చేశారు. గాయకులు రాజన్న, పరమేశ్వర్, శైలేష్, గంగారెడ్డి పాడిన పాటలకు స్వాములు తన్మయత్వంతో నృత్యాలు చేశారు. అనంతరం భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తాంసి, సుంకిడి, చాంద, పిప్పల్‌కోఠి, తలమడుగు గ్రామాల స్వాములు పాల్గొన్నారు.



పల్లకి శోభాయాత్రలో హారతులతో మహిళలు

అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన సొనాల

బోథ్(సొనాల): అయ్యప్ప స్వామి శరణుఘోశతో సోమవారం సొనాల గ్రామం మార్మోగింది. ఈ సందర్భంగా గ్రామ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలో అయ్యప్ప మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు గ్రామంలోని ప్రధాన వీధుల్లో అయ్యప్ప స్వామి పల్లకి శోభాయాత్రను నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో శోభయాత్రలో పాల్గొనగా, చిన్నారులు భక్తి గీతాలపై చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు రామాలయంలో మహా పడిపూజను నిర్వహించారు. గురుస్వాములు ఆలపించిన అయ్యప్ప స్వామి గీతాలు అందరినీ భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. దీనికి ఆయా గ్రామాల నుంచి రెండు వేలకు పైగా భక్తులు హాజరయ్యారు. ఎంపీ గోడం నగేష్ పడిపూజకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అయ్యప్ప సేవా సమితి సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

నృత్యంలో బాలకేంద్రం చిన్నారుల ప్రతిభ

ఆదిలాబాద్ సాంస్కృతికం: హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్యభవన్‌లో వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి నటరాజ పాద నృత్యోత్సవంలో జిల్లా బాలకేంద్రం చిన్నారులు ప్రతిభ చాటారు. ఓంసాయి, తన్వీ, స్నేహ, రాజనందిని, భావన, సింధూ, నిక్షిప్త, జగతి, చిన్మయ్, వంశీకృష్ణ, ప్రజ్ఞ, శ్రావ్య, వైష్ణవి, అనూషలు పురస్కారాలు అందుకున్నారు. బాలకేంద్రం పర్యవేక్షకుడు మిట్టు రవికుమార్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంటు పురస్కారం లభించింది. రాష్ట్రస్థాయిలో పురస్కారాలు అందుకున్న చిన్నారులకు బాలకేంద్రం కళాకారుడు మిట్టు దత్తు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

బోథ్

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

గుడిహత్నూర్, న్యూస్‌టుడే: వ్యవసాయానికి 24 గంటలు నిరంతరంగా ఉచిత విద్యుత్ సరఫరా చేయడం అభినందనీయమని గుడిహత్నూర్ జడ్పీటీసీ సభ్యుడు కేశవ్ గిత్తె అన్నారు. సోమవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని తెరాస పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయడం హర్షనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెరాస మండల కన్వీనర్ బ్రహ్మానంద్, నాయకులు జాదవ్ రమేష్, జలంధర్, వైజనాథ్, సునీల్, సంబాజీ, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.


కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం


సొనాలలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న తెరాస నాయకులు

సిరికొండ: రైతుల చిరకాల సమస్యలను తీర్చే లక్ష్యంగా తెరాస ప్రభుత్వం నూతన సంవత్సరం పురస్కరించుకొని 24 గంటల కరెంటును అందించడంతో మండల కేంద్రంలోని తెరాస నాయకులు కేసీఆర్ చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం చేయని విధంగా తెరాస ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఏ సమస్య లేకుండా రైతులకు పూర్తిగా అండదండగా ఉంటుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల పార్టీ కేవలం తెరాసనేనని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు రాజారాం, మండల అధ్యక్షుడు బాలాజీ, స్థానిక సర్పంచి పెంటన్న, నాయకులు రంజాన్, గొర్ల శంకర్ యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే తెరాస ధ్యేయం

తలమడుగు: రైతుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ సిడాం రాములు అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం నుంచి వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్న నేపథ్యంలో సుంకిడిలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కజ్జర్లలో రైతు సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు శార్ద స్వామి, తెరాస నాయకులు కనపర్తి చంద్రకాంత్, జక్కుల ప్రభాకర్, మొట్టె కిరణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, గెల్ల మహేందర్‌యాదవ్, వెంకటస్వామి, మగ్గిడి లింగన్న, ఆశన్న యాదవ్, పోచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

బోథ్, (సొనాల): ముఖ్యమంత్రి కేసీఆర్ జనవరి 1వ తేది నుంచి రైతులకు నిరంతరంగా 24 గంటల పాటు ఉచిత విద్యుత్ సరఫరాను ప్రారంభించడంతో సోమవారం మండల పరిధిలోని సొనాల గ్రామంలో తెరాస నాయకులు కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు రుక్మన్‌సింగ్, సర్పంచి సోయం బాపురావ్, నాయకులు రామాయి సదానందం, పోతన్న, పోశెట్టి, మహమూద్, రైతులు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహం ముందు నాయకులు

గాంధీ విగ్రహ ఆవిష్కరణ

నేరడిగొండ, న్యూస్‌టుడే: నేరడిగొండ మండలకేంద్రంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఏలేటి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. గాంధీ చూపిన శాంతి మార్గాన్ని ఎంచుకోవాలని పేర్కొన్నారు. గతకొంత కాలంగా మండలకేంద్రంలో గాంధీ విగ్రహం లేకపోవడంతో వీడీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. గ్రామస్థులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచి ఆడె విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు ఆడెపు పద్మ, గ్రామాభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పి వెంకటరమణ, కార్యదర్శి ఆడె వసంత్, కోశాధికారి పట్టెపు సురేష్, ప్రచార కార్యదర్శి ఆనంద్ పిట్ల, సలహాదారు చిన్న లస్మన్న, రాజనర్సయ్య, రహీం, రవిచంద్రగౌడ్, విజయ్‌సింగ్, మర్రిపెల్లి లక్ష్మణ్, గోవర్ధన్, సభ్యులు జహీర్, ఆడెపు రమేష్, రాథోడ్ సజన్, మద్దెల నారాయణ, అనుపట్ల సంజీవ్‌కుమార్, పోల్కం మీనాజీ, భీంరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

రూ.10వేల ఆట పరికరాల పంపిణీ

హైదరాబాద్ వాసి విజయలక్ష్మి ఉదారత

భీంపూర్, న్యూస్‌టుడే: ఆమె హైదరాబాద్ వాసి.. అయితేనేం గ్రామీణప్రాంతంలోని పేద విద్యార్థులకు ఏదో రకంగా సహాయపడాలన్న సంకల్పం ఆమెది. స్నేహితుడైన భీంపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణాగౌడ్‌ని హైదరాబాద్‌కు పిలిపించి తన సంకల్పాన్ని నెరవేర్చుకున్నారు ముప్పసాని విజయలక్ష్మి. ఈ మేరకు సోమవారం రూ.10 వేల విలువైన ఆట పరికరాలను అందించి ఉదారత చాటారు. వ్యాపారవేత్త అయిన భర్త రమేష్‌తో చర్చించి భీంపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన పేద పిల్లలకు అవసరమయ్యే ఆట పరికరాలను కొనుగోలు చేసి ఇచ్చారు. ప్రతిసారి ఆయా స్వచ్ఛందసంస్థలకు విరాళం ఇచ్చే బదులు.. నేరుగా పేద విద్యార్థులకు తమ సహాయం అందేలా ఆట పరికరాల పంపిణీకి ముందుకొచ్చినట్టు దాతలు విజయలక్ష్మి-రమేష్ దంపతులు పేర్కొన్నారు. తమ పాఠశాలకు ఆట పరికరాలను అందజేసిన ఆ దంపతులకు హెచ్ఎం, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.


పిల్లల ఆటవస్తువులను భీంపూర్ హెచ్ఎంకు అందజేస్తున్న హైదరాబాద్‌వాసి విజయలక్ష్మి

రేపు సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించాలి

తలమడుగు, న్యూస్‌టుడే: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల్లో జ్ఞాన జ్యోతులను వెలిగించిన సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించుకోవాలని మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్‌పేట్కూలే పిలుపునిచ్చారు. సోమవారం కుమలాపూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆమె తన భర్త సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే ప్రేరణతో 1848లో దేశంలో తొలి మహిళా పాఠశాలను ప్రారంభించిందన్నారు. స్త్రీ విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేసిన ఆమె జయంతిని ప్రభుత్వ,ప్రైవేటు విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించాలని సూచించారు. అంతేకాకుండా మాలీ సంక్షేమ సంఘ సభ్యులందరూ జయంతి వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

టీఎస్‌యూటీఎఫ్ కాలసూచి ఆవిష్కరణ

ఇచ్చోడ, న్యూస్‌టుడే: ఇచ్చోడ మండల టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు సోమవారం ఆ సంఘం 2018 కాలసూచీని ఎంపీ గోడం నగేష్ చేతుల ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ అడె శీల, టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ప్రఫుల్‌చందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, తెరాస మండల నాయకులు గాడ్గె సుభాష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపీ నగేష్ చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ 2018 కాలసూచి

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

బోథ్, న్యూస్‌టుడే: బోథ్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటలకు కేక్‌లు కోసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు డీజేలు ఏర్పాటు చేసుకొని నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొర్ల రాజుయాదవ్, బీసీ మండల అధ్యక్షుడు కట్టా భూమేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కోసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు


బోథ్: జిల్లా పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్‌ను సోమవారం మండల తెరాస నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. కేక్ కోసి మిఠాయిలు తినిపించుకున్నారు. కొత్త సంవత్సరంలో మండలంలో పలు అభివృద్ధి పనులు చేయడానికి ప్రణాళికలను రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపీని కలిసిన వారిలో నాయకులు కదం భోజారం, జి.రాజేశ్వర్ రెడ్డి, శంకర్, సదాశివ్, తదితరులు ఉన్నారు.

బజార్‌హత్నూర్: ఎన్నెన్నో కలలు.. ఎన్నెన్నో జ్ఞాపకాలు.. ఎన్నెన్నో మధుర స్మృతులు.. అన్నింటిని కలగని సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ మరెన్ని కలలతో.. మరెన్నో ఆశలతో కొత్త సంవత్సరం ఆహ్వానిస్తుంది. లోకమంతా ప్రపంచవ్యాప్తంగా ఎదురుచూస్తున్న ఈ రోజును పాఠశాల విద్యార్థులు సోమవారం ఘనంగా ముందుగానే జరుపుకొన్నారు. బజార్‌హత్నూర్ మండల కేంద్రంలోని ఎస్‌వీ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కేకు కోసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భీంపూర్: పట్టణంలోనే కాదు పల్లెల్లోనూ సోమవారం కొత్త సంవత్సర సంబురం నెలకొంది. ఇళ్ల ముంగిళ్లలో ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆదివారం గత సంవత్సరానికి వీడ్కోలుకు పలుకుతూ అర్ధరాత్రి 12గంటలకు కొత్త సంవత్సరానికి స్వాగతం చెబుతూ వీధుల్లోకి వచ్చి నృత్యాలు చేశారు. కేకులు కోసి పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మండలంలోని కరంజి-టి, గోముత్రి, అంతర్గాం, అర్లి-టి, వడూర్, దనోర, గోన, నిపాని, భీంపూర్, పిప్పల్‌కోటి, అందర్‌బంద్ తదితర గ్రామాల్లో ఆంగ్ల సంవత్సరాది సంబరాలు ఘనంగా జరుపుకొన్నారు.


అందర్‌బంద్‌లో ఇంటిముందు ముగ్గు వేసి నూతనసంవత్సరానికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

గుడిహత్నూర్: గుడిహత్నూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువకులు నృత్యాలు చేస్తూ టపాసులు పేల్చారు. యువకులు రోడ్లపై వచ్చి కేరింతలు కొట్టారు. తమ స్నేహితులకు, బంధువులకు కేకు తినిపించారు. పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం గ్రామంలో ఉన్న మందిరాల్లో పూజలు నిర్వహించి దైవ దర్శనం చేసుకున్నారు.


ఆదిలాబాద్‌లో ఎంపీ గోడం నగేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


బోథ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కోస్తున్న రాజుయాదవ్, భూమేష్, నాయకులు


బజార్‌హత్నూర్‌లో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుతున్న చిన్నారులు

ఖానాపూర్

నృత్యంలో బాలకేంద్రం చిన్నారుల ప్రతిభ

ఆదిలాబాద్ సాంస్కృతికం: హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య భవన్‌లో వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి నటరాజ పాద నృత్యోత్సవంలో జిల్లా బాలకేంద్రం చిన్నారులు ప్రతిభ చాటారు. ఓంసాయి, తన్వీ, స్నేహ, రాజనందిని, భావన, సింధూ, నిక్షిప్త, జగతి, చిన్మయ్, వంశీకృష్ణ, ప్రజ్ఞ, శ్రావ్య, వైష్ణవి, అనూషలు పురస్కారాలు అందుకున్నారు. బాలకేంద్రం పర్యవేక్షకుడు మిట్టు రవికుమార్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంటు పురస్కారం లభించింది.

గజిటెడ్‌నెం.1 పాఠశాల ఇన్‌చార్జిగా నీలాదేవి

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్‌పట్టణంలోని గజిటెడ్‌నెం.1 ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నీలాదేవీ సోమవారం ఇన్‌ఛార్జి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన సలీమొద్దీన్ పదవి విరమణ పొందారు. కొలిపుర హెచ్‌ఎంగా ఉన్న నీలాదేవికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఉపవిద్యాధికారి శ్యాంరావు సమక్షంలో ఆమె బాధ్యతలు తీసుకోగా.. పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.



చాత్తాద శ్రీవైష్ణవ సంఘం కాలసూచీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నూతన కాలసూచీ ఆవిష్కరణ

ఖానాపూర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే రేఖానాయక్ నివాసంలో శ్రీచాత్తాద శ్రీవైష్ణవ సంఘం నూతన సంవత్సర కాలసూచీని సోమవారం ఆవిష్కరించారు. కాగా పద్మశాలి సంఘం తిమ్మాపూర్ శాఖ ఆధ్వర్యంలో సంఘ భవనంలో సంఘ కాలసూచీని విడుదల చేశారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా కోశాధికారి ఎనగందుల నారాయణ, సదరు సంఘం అధ్యక్షుడు కొండ నారాయణ, ప్రధాన కార్యదర్శి ఉశకోల సుధాకర్, ఉపాధ్యక్షుడు అంకం రాజేందర్, కోశాధికారి నర్సయ్య, వాల్గోట్ శ్రీనివాస్, వెన్నం అంజయ్య, చాత్తాద వైష్ణవ సంఘం గౌరవాధ్యక్షుడు నల్లూరి రాజేందర్, అధ్యక్షకార్యదర్శులు తూఫ్రాన్ శ్రీనివాస్, బి.మనోహర్, మంత్రదరాజం దేవేందర్, కోశాధికారి చింతామణి శ్రీనివాసకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి ఇంట్లో ఇంకుడుగుంత ఉండాలి'



ఇంకుడు గుంతను నిర్మిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ సేవకులు

కడెం, న్యూస్‌టుడే: మండలంలోని కొత్త మద్దిపడిగలో శీతాకాల శిబిరం నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ సేవకులు భూగర్భ జలాలను పెంచుకోవడం, పరిశుభ్రతను పెంపొందించుకోవడంను గూర్చి గ్రామస్థులకు వివరించారు. ఓచేతి పంపు వద్ద ఇంకుడు గుంత అవసరాన్ని గుర్తించి సేవకులే గుంతను తవ్వి కంకర, ఇసుకను నింపి ఇంకుడు గుంతను నిర్మించారు. ఇంకుడు గుంతలను నిర్మించుకుంటే మురుగు నీరు బయట పారకుండా ఉంటుందని, భూగర్భజలాలు పెరిగేందుకు దోహదపడుతుందని అవగాహన కల్పించారు. ఇంటింటికీ ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పింఛను ఇప్పించాలని ఆందోళన



పింఛను ఇప్పించాలని ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించిన బాధితులు

ఖానాపూర్, న్యూస్‌టుడే: గత వారం రోజులుగా ఆన్‌లైన్ సమస్యతో పింఛను డబ్బులు అందక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం వృద్ధులు, దివ్యాంగులు ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. తమ సమస్యను పట్టించుకోవడం లేదంటూ కార్యాలయం ముందు బైఠాయించారు. అక్కడే ఉన్న ఎంపీపీ ఆకుల శోభారాణి, ఎంపీడీవో విలాస్‌కుమార్‌గౌడ్ సమస్యకు కారణాలను ఆరాతీశారు. తపాలా అధికారిని పిలిపించి సమస్యను పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. అంతర్జాలం సమస్య కావడంతో ఉన్నతాధికారులతో మాట్లాడామని, మంగళవారం అంతర్జాలం వస్తుందని నాలుగైదు కౌంటర్లు అయినా ఏర్పాటు చేసి సమస్యలు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఎంపీపీ ఆందోళనకారులను సమాధానపర్చడంతో వారు అక్కడి నుంచి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఆకుల శ్రీనివాస్, ఎంపీడీవో విలాస్‌కుమార్‌గౌడ్, రత్నాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు

ఉట్నూరు: కొత్త సంవత్సరం వేడుకలను సోమవారం ఉట్నూరులో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడి సీఎస్ఐ చర్చిలో పాస్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చారులత రాఠోడ్ కొత్త సంవత్సరం కేకును కోసి శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు స్థానిక వికాసం పాఠశాలలోసైతం కొత్తడాదిని స్వాగతం పలుకుతూ సంబరాలు నిర్వహించుకున్నారు.

కొత్త సంవత్సరంలో కులమత బేధాభిప్రాయాలు లేకుండా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మాజీ మంత్రి తనయుడు కోట్నాక్ రమేష్ అన్నారు. సోమవారం ఆయన ఉట్నూరు ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు సంజీవ్‌రెడ్డితో కలిసి రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జంగుబాయి దేవత ఆశీస్సులతో ప్రజలకు అందుబాటులో ఉండి మరిన్ని సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు కౌసర్, ఆసిఫ్, లక్ష్మణ్, సంతోష్, కోట్నాక్ జీవన్, తొడసం శ్రీకాంత్, కనక చిట్టు, తొడసం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూరు గ్రామీణం: ఆంగ్ల సంవత్సరాది నూతన వేడుకలను ఆదివారం రాత్రి ఉట్నూరు మండల వాసులు ఘనంగా నిర్వహించుకున్నారు. రాత్రి 12 గంటలకు పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి 2017 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. రాత్రి టపాసులు కాల్చి కేకులు కోసి ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు ఇళ్లముందు రంగు రంగుల ముగ్గులు వేశారు. సోమవారం మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అనంతరం ఒకరికి ఒకరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



ఉట్నూరులోని సీఎస్ఐ చర్చిలో కేక్‌ను కోస్తున్న చారులత రాఠోడ్



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు



ఆసుపత్రిలో రోగికి పండ్లను పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి తనయుడు కోట్నాక్ రమేష్

కడెం: ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలను కడెం, దస్తురాబాద్ మండలాల్లో సంబురంగా జరుపుకొన్నారు. ఆదివారం అర్ధరాత్రివరకు ఆటపాటలతో కాలక్షేపం చేసిన యువత, ఇతరులు సరిగ్గా అర్ధరాత్రి దాటాక 2017సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతూ కేకులు కోస్తూ, మిఠాయిలు పంచుకుంటూ వేడుకలు జరుపుకొన్నారు. పరస్పర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ అభినందనలు తెలియజేసుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

జలాశయం వద్ద సందడి..

నూతన సంవత్సరం మొదటిరోజును సంబురంగా జరుపుకొనేందుకు పలు ప్రాంతాలకు చెందిన సందర్శకులు కడెం జలాశయంకు వచ్చారు. జలాశయంను సందర్శించి పడవల్లో ఎక్కి జలాశయంలో విహరించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు వచ్చి విందులు చేసుకున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు, జగిత్యాల జిల్లానుంచి ఎక్కువగా సందర్శకులు వచ్చి సందడి చేశారు. నూతన సంవత్సర వేడుకలను జరుపుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.



జలాశయంలో పడవలో విహరిస్తున్న సందర్శకులు

ఏడాది తొలిరోజున...

108లో ప్రసవం



పసిపాపతో 108 ఈఎంటీ నగేష్, కుటుంబ సభ్యులు

ఖానాపూర్ గ్రామీణం: మండలంలోని రాజూరా గ్రామపంచాయతీలోని బావాపూర్-ఆర్ గ్రామానికి చెందిన పటేల్ లక్ష్మీ అనే గర్భిణీకి సోమవారం కడుపులో నొప్పులు రావడంతో 108కు సమాచారం ఇచ్చారు. ఇక్కడి నుంచి 108 వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో లక్ష్మీ వాహనంలోనే ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని ఈఎంటీ నగేష్, పైలట్ వసంత్‌రావు తెలిపారు. నూతన సంవత్సరంలో జనవరి 1న ఆడబిడ్డ 108లో జన్మించడం పట్ల అటు సిబ్బంది, ఇటు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఫలితమిచ్చిన భూప్రక్షాళన

చింతగూడలో 86 మందికి విరాసత్

జన్నారం, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన భూప్రక్షాళన రైతుల్లో ఆనందాన్ని నింపుతుంది. ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగి పోయిన వారంతా ఇప్పుడు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విరాసత్, పేర్లు మార్పిడి, చనిపోయిన వారికి సంబంధించిన భూమి పట్టాలు, ఒకే వ్యక్తి రెండు చోట్ల భూమి ఉన్నట్లుగా నమోదైన రైతుల సమస్యలన్నింటిని ప్రక్షాళన చేశారు. మండలంలోని చింతగూడ గ్రామంలో శుక్రవారం 86 మంది రైతులకు విరాసత్ ధ్రువీకరణ పత్రాలను తహసీల్దార్ మనోహర్‌రావు అందజేశారు. గ్రామంలో మొత్తం 1781 మంది రైతులకు సంబంధించి 531 దరఖాస్తులు అందగా వాటిలో 86 విరాసత్, 117 సవరణలు, 2 మృతి చెందిన కేసులు కాగా 42 డబుల్ పేర్లు ఉన్నవారికి సంబంధించిన సమస్యలను పరిష్కరించినట్లుగా తహసీల్దార్ పేర్కొన్నారు.



చింతగూడలో విరాసత్ ధ్రువీకరణ పత్రాలు అందుకున్న రైతులతో తహసీల్దార్

ఇరవై ఏళ్లుగా తిరిగిన పని కాలేదు

- కాసెట్టి రాజవ్వ



నేను ఇరవై ఏళ్లుగా భూమిని నా పేరుమీద విరాసత్ చేయాలని తిరుగుతూనే ఉన్నాను. కానీ పని కాలేదు సరికదా డబ్బులు, శ్రమ వృధా అయ్యింది. మా గ్రామంలో భూ ప్రక్షాళన కోసమని అధికారులు వచ్చినప్పుడు దరఖాస్తు చేసుకున్నాను. వెంటనే పని పూర్తి చేసి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారు. ఇప్పుడు ఎంతో ఆనందంగా ఉంది.

గ్రామాల్లో ఇలాంటి పనులను ఏడాది కోసారి నిర్వహించాలి

- పానగంటి లచ్చవ్వ



భూ ప్రక్షాళన వంటి కార్యక్రమాలను గ్రామాల్లో ఏడాదికోసారి నిర్వహిస్తే బాగుంటుంది. నేను పదేళ్ల నుంచి అధికారుల చుట్టూ తిరిగాను. గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి మొరపెట్టుకున్నాను. కానీ ఇటీవల పంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఒక్క దరఖాస్తు పెట్టుకున్న అంతే విరాసత్ చేసినట్లుగా చెప్పారు. కాగితం తీసుకెళ్లమంటే గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి తీసుకున్నాను.

భజరంగ్‌దళ్ పెంబి మండల శాఖ ఎన్నిక



పెంబిలో జెండాను ఆవిష్కరిస్తున్న భజరంగ్‌దళ్ సభ్యులు

పెంబి(ఖానాపూర్ గ్రామీణం): పెంబి మండలకేంద్రంలో భజరంగ్‌దళ్ పెంబి మండల శాఖను సోమవారం ఎన్నుకొన్నారు. మండల ప్రముఖ్‌గా వీ.సూర్యతేజ, గోరక్ష ప్రముఖ్ ఆర్.మహేష్, విద్యార్థి ప్రముఖ్‌గా ఎం.శైలేందర్ సత్సంగ్ ప్రముఖ్‌గా ఎన్.ప్రభాకర్, వ్యాయామశాల ప్రముఖ్‌గా ఏ.శ్రీకాంత్, కోశాధికారిగా ఆర్.కృష్ణమాచారి, ప్రచార కార్యదర్శిగా ఎం.సందీప్‌లను ఎన్నుకొన్నారు. కొత్త శాఖ ఎన్నిక అనంతరం కాషాయజెండాను ఆవిష్కరించారు. భాజపా మండలాధ్యక్షుడు తులాల సదాశివ్, పాల్గొన్నారు.

ఎస్ఎస్‌డీ మార్షల్ చంద్రశేఖర్ లోఖండే

నార్నూర్: భిమాకోరేగాంవ్ (మహారాష్ట్ర)లో 200 సంవత్సరాల క్రితం 28000 పేష్వాలతో 500మంది మహార్‌లు పోరాడి విజయం సాధించిన దినాన్ని నార్నూర్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు.సమత సైనిక్‌దళ్ మార్షల్ చంద్రశేకర్ లోఖండే, యువత అధ్యక్షుడు ప్రశాంత్ చాలూర్కర్‌ల అధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు సమామీ నిర్వహించిన అనంతరం బుద్ధవందనా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సునీల్ చాలూర్కర్, రాజేందర్ ఝాడే, బాలాజీ కాంబ్లే, కేశవ్ దుర్గే, యశంత్‌రావు దుర్గే, కేశవ్ మస్కే, విటల్ బరోర్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్

ఘనంగా మహర్ రెజిమెంట్ డే

ఖానాపూర్: రెండు వందల ఏళ్ల క్రితం పీష్వాల ఆగడాలకు వ్యతిరేకంగా కేవలం 500 మంది మహర్ సైన్యంతో ఎదిరించి సందర్భంగా సోమవారం మహర్ రెజిమెంట దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడి విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడు జన్నారపు శంకర్ మాట్లాడారు. సర్పంచి నేరెల్ల సత్యనారాయణ, శ్రీనివాస్, రాజ గంగన్న, గొలుసుల నర్సయ్య, డి.నర్సయ్య, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



అక్రమ రవాణాకు అడ్డుకట్టపై 'దృష్టి'

కడెం, న్యూస్‌టుడే: కవ్వాల్ పెద్దపులుల సంరక్షణ కేంద్రం పరిధిలోని తనిఖీ కేంద్రాల(చెక్‌పోస్టు) వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటుచేస్తున్నారు. కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయం మేరకు సీసీ(నిఘా) కెమెరాలను ఏర్పాటుచేస్తున్నారు. టైగర్‌జోన్ పరిధిలోని అడవినుంచి కలప, ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంతోపాటు ఈపరిధిలో ప్రయాణించే వాహనాల లెక్కను పక్కాగా రికార్డు చేయడం, కొంతమేర రుసుము వసూలు చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. సీసీ కెమెరాలు అమర్చడం పూర్తవగా వాటిని త్వరలోనే వాడుకలోకి తేనున్నారు.

చెక్‌పోస్టు వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు


కంప్యూటర్‌లో నిక్షిప్తం అవుతున్న దృశ్యాలు


పాండ్వాపూర్ చెక్‌పోస్టు వద్ద ఏర్పాటుచేసిన నిఘా కెమెరాలు

లోపలికి వెళితే రుసుం కట్టాల్సిందే..

కవ్వాల్ టైగర్‌జోన్ పరిధిలోని అడవిలో ప్రయాణించే ప్రతి వాహనమూ కొంత రుసుము చెల్లించాల్సి ఉంటుంది. తనిఖీకేంద్రంను దాటుకుని లోపలికి, బయటకు వెళ్లే ప్రతి వాహనాన్ని ఇకపై క్షుణ్ణంగా తనిఖీ చేయనున్నారు. అడవిలోంచి బయటకు వెళ్లే వాహనాలను తనిఖీచేయడంతో పాటు లోపలికి వెళ్లే వాహనాలనూ తనిఖీచేసి వాటికి నిర్ణయించిన మేరకు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో ఉట్నూరు మండలం కొత్తగూడెం దగ్గర, కడెం మండలం పాండ్వాపూర్ దగ్గర, జన్నారం మండలంలోను, లక్షెటిపేట దగ్గర అటవీశాఖ తనిఖీ కేంద్రాలున్నాయి. తనిఖీ కేంద్రంనుంచి లోపలకు వెళ్లే వాహనానికి కొంత రుసుము తీసుకుని టికెట్ ఇస్తారు. ఎప్పటిలాగే భారీ వాహనాలకు అనుమతి ఉండదు. వాహనాలనుంచి టికెట్‌ల రూపంలో వసూలు చేసే డబ్బులను టైగర్‌జోన్‌లోనే అభివృద్ధి పనులకు వినియోగించనున్నారు. తనిఖీ కేంద్రాల వద్ద నిఘాను పటిష్టం చేయడంతో అక్రమ కలప రవాణాను అడ్డుకోవడం ముఖ్య ఉద్దేశంగా సీసీ కెమెరాలను ఏర్పాటుచేస్తున్నారు. చెక్‌పోస్టుల వద్ద కొందరు సిబ్బంది అక్రమ రవాణాను ప్రోత్సహిస్తున్నారని వస్తున్న ఆరోపణలకూ వీటితో చెక్‌పడే అవకాశాలున్నాయి. సీసీ కెమెరాల్లో నిక్షిప్తం అయ్యే పుటేజీలను ఎప్పటికపుడు నిర్మల్ డీఎఫ్ఓ పరిశీలించనున్నారు. మండలంలోని పాండ్వాపూర్ తనిఖీ కేంద్రంవద్ద సీసీ కెమెరాల ఏర్పాటు పూర్తయింది. చిన్నపాటి విద్యుత్తు సమస్య ఉంది. దాన్ని సరిచేసి ఒకటిరెండు రోజుల్లోనే దాన్ని ప్రారంభించే ఏర్పాట్లు చేస్తున్నారు.


చెక్‌పోస్టు వద్ద విధుల్లో సిబ్బంది

త్వరలోనే ప్రారంభిస్తాం..

- రమేష్ రాథోడ్ ఎఫ్ఆర్ఓ, కడెం

పాండ్వాపూర్ తనిఖీ కేంద్రం వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు పూర్తయింది. విద్యుత్తు సమస్యను సరిచేసి ఒకటి రెండు రోజుల్లోనే ప్రారంభిస్తాం. లోపలికి వెళ్లే ప్రతి వాహనానికి నిర్ణీత రుసుము వసూలు చేస్తాం. వారికి టికెట్ ఇస్తాం. బయటకు వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తాం. రూపొందించిన నియమాల మేరకే వాహనాల రాపోకలు జరుపాల్సి ఉంటుంది. అక్రమ రవాణా అడ్డుకట్టకు సీసీ కెమెరాలు బాగా ఉపయోగ పడుతాయని భావిస్తున్నాం.


సైన్స్ ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

ఉత్సాహంగా విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్

జన్నారం, న్యూస్‌టుడే: జన్నారంలోని స్లేట్ ఆంగ్లమాధ్యమ పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. పాఠశాలలో ఉన్న సుమారు 1500 మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రదర్శనకు హాజరయ్యారు. వివిధ అంశాల్లో నిర్వహించిన ఎగ్జిబిషన్ పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల కరస్పాండెంట్ ఏనుగు సుభాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొసగుట్టలో డీటీడీవో బస

పెంబి(ఖానాపూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: పెంబి మండలంలోని కొసగుట్ట, పెంబి ఆశ్రమ పాఠశాలలను ఆదివారం రాత్రి డీటీడీవో జనార్దన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాత్రి కొసగుట్ట ఆశ్రమ పాఠశాలలోనే బస చేశారు. డీటీడీవో జనార్దన్ మాట్లాడుతూ ఆదివాసీలు, బంజారాల మధ్య ఆందోళనల నేపథ్యంలో వసతిగృహాల్లో విద్యార్థులు భద్రతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. పెంబి ఆశ్రమ పాఠశాలలో రాత్రి 11 గంటలవరకు ఉండి, అదే రాత్రి కొసగుట్టకు వెళ్లి రాత్రి అక్కడే పడుకొన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఆహారం విషయంలో ఎలాంటి భయం అక్కర్లేదని అన్ని జాగ్రత్తలు తీసుకొంటున్నామని చెప్పారు. పట్టిక ప్రకారం భోజనం వడ్డించాలని సిబ్బందికి సూచించారు. వార్డెన్‌లే మోతీలాల్, టీకాజీ తదితరులు పాల్గొన్నారు.

సమావేశం.. అయ్యిందనిపించారు..!

సగానికిపైగా శాఖల అధికారులు గైర్హాజరు

ఖానాపూర్: మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం అధికారులు అయ్యిందనిపించారు. ఎంపీపీ ఆకుల శోభారాణి అధ్యక్షతన సమావేశాన్ని ప్రారంభించారు. మొత్తం 23 శాఖలకు చెందిన అంశాలపై సమీక్ష నిర్వహించాల్సి ఉండగా అందులో 15 శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. మిగతా శాఖలపైన అధికారులు పట్టించుకొన్నట్లు కన్పించలేదు. విద్యుత్ శాఖ తీరుపైన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టారీతిగా స్థంబాలు వేస్తుండడంతో గ్రామాల్లో ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. దిలావర్‌పూర్ వద్ద సాగునీటి కాల్వలోనే ఎర్తింగ్ తీగ వేయడంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉందని తెలిపినా పట్టించుకోవడం లేదని అన్నారు. ఎల్లాపూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసేలా చూడాలని సత్తన్‌పల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ వైద్యసిబ్బందిని కోరారు. బీర్నందిలోగానీ, ఎల్లాపూర్‌లోగానీ ఏర్పాటు చేసే అవకాశం ఉందని హెచ్ఈవో వేణుగోపాల్ పేర్కొన్నారు. అనంతరం రెవెన్యూ, మహిళా, శిశు సంక్షేమ శాఖలతో పాటు, ఐకేపీల నిర్వహణ తీరుపై సమీక్ష జరిగింది. అనంతరం మిగతా శాఖల సిబ్బంది ఎవరూ లేకపోవడంతో సమావేశం అయ్యిందనిపించారు.


పాల్గొన్న అధికారులు.. ప్రజాప్రతినిధులు..

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఎంపీడీవో సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం అనంతరం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆకుల శోభారాణి కేకు కోసి సంబరాలు నిర్వహించారు. సభ్యులకు మిఠాయిలు పంచి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు అనూష, ఎంపీడీవో విలాస్‌కుమార్‌గౌడ్, ఈవోపీఆర్ఆర్డీ రత్నాకర్‌రావు, సర్పంచి నేరెల్ల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.


హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా అయ్యప్ప దేవాలయం వార్షికోత్సవం

ఉట్నూరు: ఉట్నూరులోని హరిహర సుత అయ్యప్పస్వామి దేవాలయం వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు రజనీశర్మ, దీపక్‌దూబె ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రాథోడ్ భీంరావు, కృష్ణస్వామి, గౌరవ అధ్యక్షుడు ఆడె ధన్‌లాల్‌తో పాటు కార్యవర్గ సభ్యులు మేనేని శ్రీనివాస్‌రావు, నందిరెడ్డి, నాగభూషణం, ఏలేటి తిరుపతిరెడ్డి, చంద్రశేఖర్, రెడ్డిశ్రీధర్, అంజయ్య, నారాయణరెడ్డి, రాజ్‌కుమార్, పవార్ అశోక్, చంద్రశేఖర్, రాజన్న, రమేష్, సంతోష్‌రెడ్డి, యాదగిరిగౌడ్, రాథోడ్ ప్రకాష్, ప్రభాకర్, రవి, దత్త, రమణ, తులసీ, రవీందర్, శ్రీనివాస్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అన్ని సమస్యలు పరిష్కారం: ఏసీపీ

జన్నారం, న్యూస్‌టుడే: విద్యతోనే అన్నీ సమస్యలు పరిష్కారమవుతాయని వరంగల్ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌బాబు అన్నారు. జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని పుట్టిగూడ గిరిజన గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గూడేంలో ఇద్దరే అమ్మాయిలు చదువుకున్నవారు ఉన్నారని అలాకాకుండా ఇక్కడున్న వారంతా చదువుపై దృష్టి సారించాలని అన్నారు. ఉద్యోగావకాశాలు దక్కక పోవడానికి మరో వర్గం వారు కారణం కాదని వారితో పోటీపడి చదువుకుంటే అందరికి సమాన అవకాశాలు ఉంటాయని అన్నారు. అనేక గూడేల్లో గిరిజనులు బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్నారని కానీ అలా చేయడం వల్ల చాల అనర్థాలు ఉంటాయని ఆయన చెప్పారు. తమ హక్కులను సాధించుకోవడానికి హింసామార్గాన్ని అవలంభిస్తే చట్ట ప్రకారం శిక్షలు తప్పవని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో లక్సెట్టిపేట, హుజురాబాద్ సీఐలు ప్రతాప్, రమణమూర్తి, ఎస్సై దత్తాత్రి, పలువురు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏసీపీ వెంకటేశ్వర్‌బాబు

'రైతన్నల అభివృద్ధికి ఉచిత విద్యుత్తు'

ఉట్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే : రైతన్నలతోనే దేశాభివృద్ధి జరుగుతుందని అందుకు గాను తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయం కోసం 24 గంటల పాటు నిరంతరంగా నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించడం హర్షనీయమని ఉట్నూరు జడ్పీటీసీ సభ్యుడు జగ్జీవన్ అన్నారు. సోమవారం ఉట్నూరు మండలంలోని నాగాపూర్‌లో గ్రామసర్పంచి జాదవ్ హరిచంద్, ఎంపీటీసీ సభ్యుడు కందుకూరి రమేష్ రైతులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన 24 గంటలు నిరంతరంగానాణ్యమైన ఉచిత విద్యుత్‌ను ప్రారంభంచించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్ కొరత వల్ల గంటల కొద్ది విద్యుత్ కోతలతో జనజీవనం దుర్భరంగా మారిందన్నారు. రైతులు వేసిన పంటలకు నీరందించేందుకు కనీసం మూడు గంటల పాటు కూడా విద్యుత్ అందక పంటలు ఎండిపోయేవని అన్నారు. రైతులు రాత్రి సమయాన పంటలకు నీరందించేందుకు వెళ్లి ఎంతో మంది కరెంట్ షాకులకు గురై ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. లో వోల్టేజీతో ఎన్నో మోటార్లు కాలిపోయాయని పూర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి కేసీఆర్ నిబద్దతో కార్యదీక్షతో కృషి చేసి అనతి కాలంలోనే రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్‌ను అందించడం ఎంతో ఆనందదాయకమన్నారు. రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదకుంటుందని తెలిపారు. రైతులు వారి పంట పొలాలల్లో మంచి మంచి పంటలు పండించి ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం రైతులకు మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులతో పాటు రైతులు మక్నె మారుతి, ఈశ్వర్ , రాంచందర్, తిరుపతి, తుకారాంతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.


ఉచితవిద్యుత్ మోటారును ప్రారంభించిన సర్పంచి, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు